సండే మేగజైన్ (గత వారం... పై విశ్లేషణ)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 82 పేజీలు : 10+4 వెల : 8.00


మే 1 నుంచి ఆర్టీసీలో బస్ ఆఫీసర్ల నియామకం 3లో

వచ్చే యేడాది గగన్‌యాన్ ప్రయోగం 5లో



శనివారం శ్రీహరికోట నుంచి నిప్పులు వెదజల్లుతూ నింగి వైపు దూసుకెళ్తున్న పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్

## సింగపూర్ ఉపగ్రహాలతో నింగిలోకి పిఎస్‌ఎల్‌వి సి-55

### ఇక షార్ నుంచి వందలాది రాకెట్ ప్రయోగాలు: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు కొత్త చరిత్ర లిఖిస్తున్నారు. అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్‌ఎల్‌వి) సిరీస్‌లో మరో 'ఘన' విజయాన్ని సొంతం చేసుకున్నారు. షార్‌లో తొలిసారి రెండుచోట్ల రాకెట్ అనుసంధాన పనులు పూర్తి చేసుకున్న ఈ రాకెట్ ఈ తొలి ప్రయత్నంలోనే విజయం సాధించింది. శ్రీహరికోటలో నూతనంగా పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి (పిఐఎఫ్) అనే అధునాతన భవన సౌకర్యం ఈ ప్రయోగం ద్వారా ఇస్రోకు అందుబాటులోకి వచ్చింది. సింగపూర్ దేశానికి చెందిన రెండు ఉపగ్రహాలను పిఎస్‌ఎల్‌వి ≫7

# వేడెక్కిన రాజకీయం

### అసెంబ్లీ ఎన్నికల దిశగా పార్టీల వ్యూహాలు

### ఆందోళనలు, దీక్షల్లో విపక్షాలు

### ఆత్మీయ సమావేశాలతో బిఆర్‌ఎస్ బిజీ

### పెరిగిన కేంద్ర నేతల పర్యటనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్22:** రాష్ట్రంలో కాస్త ముందస్తుగానే ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఎండ వేడి కన్నా రాజకీయ వేడి మరింత సెగలు సృష్టిస్తోంది. అసెంబ్లీకి డిసెంబర్ వరకు ఎన్నికలు జరగాల్సి ఉంది. గడువు దగ్గర పడుతున్న తరుణంలో రాజకీయ పార్టీలు తమ కార్యాచరణను ప్రారంభించాయి. అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. వ్యూహాలపై పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటీ నుంచి రెండు సార్లు అధికారంలోకి వచ్చిన టిఆర్‌ఎస్ ఇటీవలే భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెందింది. మూడోసారి గెలుపొంది అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలని ప్రయత్నిస్తోంది. గత తొమ్మిదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలే ప్రధాన అజెండగా బిఆర్‌ఎస్ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తోంది. ఆత్మీయ సమ్మేళనాల పేరిట అధికార పార్టీ నేతలు ఊరువాడా చుడుతున్నారు. ఈ నెల 25న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోనూ బిఆర్‌ఎస్ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇటీవల జరిగిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణతో పాటు త్వరలో జరగనున్న సచివాలయం,అమరుల స్మారకం ప్రారంభోత్సవాల ద్వారా ప్రజల్లోకి మరింత స్పష్టమైన సంకేతాలు పంపేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు.

అటు విపక్షాలు సైతం దూకుడుగానే ప్రజల్లోకివెళ్తున్నాయి, సర్కార్ వైఫల్యాలను ప్రధానంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ మద్దతు పొందే ప్రయత్నం చేస్తున్నాయి. ఆయావర్గాల వారీగా ప్రభుత్వం నెరవేర్చాల్సి న హామీలు,అంశాలను ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తూ వెళ్తున్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ ఉదంతం ఆధారంగా ప్రభుత్వాన్ని ఇరకాటంలోని నెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లాల వారీగా నిరుద్యోగ ర్యాలీ, సభలు నిర్వహించనుంది. ఇప్పటికే పార్టీ ముఖ్యనేతలు పాదయాత్రలు చేస్తుండగా ఇప్పుడు ఆయా జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించ ≫7



శనివారం రంజాన్ సందర్భంగా హైదరాబాద్‌లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపిన దృశ్యం

## ఘనంగా రంజాన్

### ఈద్గాలవద్ద వేలసంఖ్యలో ప్రార్థనలకు హాజరైన ముస్లింలు

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్‌పండగ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నాడు ఘనంగా జరిగింది. నెల రోజులుగా కఠిన ఉపవాస దీక్షలతో గడిపిన ముస్లిం ప్రజానీకం శనివారం ఉదయం ఈద్గాలవద్ద సామూహికంగా జరిపిన ప్రార్థనల తరువాత దీక్షలను విరమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఈద్గాలవద్ద వేల సంఖ్యలో ముస్లింలు ప్రార్థనలకు హాజరయ్యారు. రంజాన్ మాసం చివరి శుక్రవారంనాడు అంటే ఈ నెల 21వ తేదీన జుమ్మతుల్ విదా సందర్భంగా నాడు పాతబస్తీలోని మక్కా మసీదు వద్ద వేల సంఖ్యలో ముస్లింలు ప్రార్థనలకు హాజరవడం విదితమే. ఇక ఈ ఏడాది రంజాన్ మాసంలో రాత్రి వేళల్లోనూ వ్యాపారాలు సాగించేందుకు సర్కారు అనుమతి ఇవ్వడంతో హైదరాబాద్ సహా అన్ని పట్టణాలలో ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరై కొనుగోళ్లు చేశారు. పాతబస్తీలోని చార్మినార్ వద్ద వున్న నైట్ బజార్‌కు ఈసారి విశేషంగా జనం వచ్చారు. ఈ ఏడాది నైట్ బజార్‌ను సందర్శించేందుకు విదేశీయులు కూడా పెద్ద సంఖ్యలో హాజరవడం గమనార్హం. ఇక శనివారం నాడు జరిగిన రంజాన్ ≫2

## నల్లగొండ నుంచే పోటీ చేస్తా 3లో

కోమటిరెడ్డి వెంకటరెడ్డి



## అంగరంగ వైభవంగా గంగా పుష్కరాలు

### భారీ ఏర్పాట్లు చేసిన యోగి సర్కార్

**లక్నో, ఏప్రిల్ 22:** పుష్కరుడు బృహస్పతితో కలిసి ప్రయాణిస్తాడని విశ్వసించే పుష్కరాల్లోప్రధానంగా గంగా పుష్కరాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. పుష్కరుడు బృహస్పతితో కలిసి అశ్వినీ నక్షత్ర మేషరాశిలోకి ప్రవేశించినపుడు గంగా పుష్కరాలు ప్రారంభంఅవుతాయి. ఇందులో భాగంగానే శనివారం నుంచి అంగరంగ వైభవంగా పుష్కరాలను ప్రారంభించారు. ≫2





## ప్రముఖ సాహితీవేత్త రవ్వా శ్రీహరి ఇక లేరు

### అస్వస్థతతో హైదరాబాద్‌లో కన్నుమూత

**హైదరాబాద్ / నల్లగొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** సుప్రసిద్ధ సాహితీవేత్త, హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య రవ్వా శ్రీహరి అస్వస్థతతో శుక్రవారం రాత్రి కన్నుమూసారు. రవ్వా శ్రీహరి మృతి పట్ల పలువురు సాహితీవేత్తలు, రచయితలు సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణం సంస్కృతాంధ్ర భాషలకు తీరనిలోటని పలువురు సాహితీ వేత్తలు పేర్కొన్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. నల్గొండ జిల్లా వెల్వర్తి గ్రామంలో సెప్టెంబర్ 12, 1943లో ≫2

## 24 గంటల్లో 12 వేలు దాటిన కరోనా కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** దేశంలో కరోనా కేసులు మరోసారి 12 వేలకు పైబడి కొత్తగా నమోదయ్యాయి. ముందురోజుతో పోలిస్తే నాలుగుశాతం అధికంగా కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా కొత్తగా 12,193 కేసులు నమోదు అయ్యాయి. దీనితో దేశంలో కరోనా బాదితులు మొత్తంగా చూస్తే 4,42,83,021కి చేరారు. శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలనుంచి శనివారం ఉదయం ఎనిమిది గంటలవరకూ దేశంలో 1,97,477 మందికి కరోనాపరీక్షలునిర్వహిస్తే వారిలో 12,193 మందికి పాజిటివ్ నిర్ధారణ అయింది.రోజువారి పాజిటివిటీరేటు 6.19శాతానికి చేరుకోగా వీక్లీ పాజిటివిటీరేటు 5.29శాతంగా ఉంది. కోలుకున్న వారికంటే కొత్త కేసులు ఎక్కువగా ఉండటంతో క్రియాశీలకేసులు పెరుగుతున్నాయి.

## రాజన్న సిరిసిల్లలో ప్రభుత్వ మెడికల్ కాలేజి

### వచ్చే యేడాదిలో 100 మెడికల్ సీట్లకు అడ్మిషన్లు: మంత్రి హరీష్‌రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మరో ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుమతి లభించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీకి నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్‌ఎంసీ) అనుమతి ఇచ్చిందని వైద్య, ఆరోగ్య మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొంటూ ట్విట్టర్‌లో సంతోషం వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 100 ఎంబీబీఎస్ సీట్లతో ప్రభుత్వ మెడికల్ కాలేజీకి ఎన్‌ఎంసీకి చెందిన మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు (ఎంఏఆర్‌బీ) శుక్రవారం అనుమతి ఇచ్చిందని హరీష్ రావు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుమతి రావడంతో 9 మెడికల్ కాలేజీలను ప్రారంభించాలనుకున్న ప్రభుత్వ ప్రతిపాదనల్లో 7 మెడికల్ కాలేజీలకు అనుమతి లభించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో జిల్లాకొక మెడికల్ కాలేజీఏర్పాటు చేయాలని సిఎం కెసిఆర్ కల నిజం కాబోతుందన డానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఆరోగ్య తెలంగాణ సాధనలో ముందు కెళుతున్నట్టు హరీష్ రావు ట్విట్టర్‌లో ఆనందం వ్యక్తం చేశారు. రాజన్న సిరిస్లి జిల్లాలో అనుమతి పొందిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 2023-24విద్యా సంవత్సరం నుంచి 100 ఎంబీబీఎస్ సీట్లలో ప్రవేశా ≫2

## వివేకా హత్యకేసులో మరో ట్విస్టు

# సిబిఐ ఎదుటకు సునీత భర్త

### వివేకా రెండో భార్య ఆరోపణలు అవాస్తవమని అధికారులకు వివరణ, కొనసాగిన భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌ల విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి హయాంలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో శనివారం నాడు కీలకపరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వివేకానంద రెడ్డి రెండవ భార్య షమీం చేసిన ఆరోపణల మేరకు వివేకా తనయ డాక్టర్ సునితా రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయం ఎదుట హాజరయ్యారు. మరోవైపు ఈ కేసులో నిందితులుగా అరెస్టయిన భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వరుసగా నాలుగవ రోజు చంచల్‌గూడ జైలు నుంచి కోఠిలోని సిబిఐ కార్యాలయానికి తరలించి ఆరు గంటలపాటు విచారించారు. కాగా శనివారం నాడు కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు విచారణ నుంచి విరామం ఇచ్చారు. ఆదివారం కూడా ఆయనను విచారిస్తారో...? లేదో...? తెలియడంలేదు. ఉమ్మడి ఎపి సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వివేకానంద రెడ్డి హత్యకేసు



సునీత భర్త రాజశేఖర్ రెడ్డి

అనూహ్య మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో నాలుగేళ్ల నుంచి ఎవరిపై ఎలాంటి ఫిర్యాదు చేయని వివేకానంద రెడ్డి రెండవ భార్య షమీం వున్నట్లుండి సిబిఐ అధికారులను కలిసి తన భర్త హత్యలో రాజకీయ కోణంవుందని, ముస్లిం మహిళ అయిన తనను వివేకానంద రెడ్డి వివాహం చేసుకోవడం, సునితా రెడ్డితో పాటు ఆమెభర్త రాజశేఖర్ రెడ్డికి ఇష్టం లేదని ఫిర్యాదు చేయడం సంచలనం రేపింది. తనను అనేకమార్లు సునితా రెడ్డి ఆమె భర్త రాజశేఖర్ రెడ్డితో పాటు అతని సోదరుడు శివప్రకాష్ రెడ్డిలు బెదిరించారని ఆమె ఫిర్యాదు చేయడం రాజకీయవర్గాల్లోసైతం కలకలం రేపింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో భాస్కర్ రెడ్డి అరెస్టవడం, అవినాష్ రెడ్డికి ఈ నెల 25వ తేదీ వరకు తెలంగాణ ముందస్తుబెయిలు మంజూరవడం, దీనిపై సునితా రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిలును రద్దు చేయాలని కోరడం తెలిసిందే. సునితా రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించి తన తండ్రి హత్యలో నిందితులుగా వున్న వారందరికి శిక్ష పడాల్సిందేనని కోరినతరువాత షమీం సిబిఐని ఆశ్రయించి సునితా రెడ్డితో పాటు ఆమె భర్త రాజశేఖర్ రెడ్డిని, ఆయన సోదరుడు శివ ప్రకాష్ రెడ్డిపై ఫిర్యాదు చేయడం సంచ ≫2

# 'రాజీ' నా రక్తంలో లేదు..

### కెసిఆర్‌తో లాలూచీయా?

### ఈటల చేసిన 25 కోట్ల ఆరోపణ పూర్తిగా అసత్యం

### తాను ఎవరికీ భయపడనంటూ భావోద్వేగానికి గురైన రేవంత్

### హైదరాబాద్‌లోని భాగ్యలక్ష్మి మందిరంవద్ద ప్రమాణం చేసి మాట్లాడిన పిసిసి చీఫ్



శనివారం హైదరాబాద్‌లోని భాగ్యలక్ష్మి మందిరంవద్ద ప్రమాణం చేస్తున్న పిసిసి చీఫ్ రేవంత్

**హైదరాబాద్ (చార్మినార్), ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కాంగ్రెస్‌కు మునుగోడు ఉప ఎన్నికల్లో 25 కోట్ల రూపాయలు ఇచ్చారంటూ మాజీమంత్రి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలను నిరూపించాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతికి వ్యతిరేకంగా తాను తొమ్మిది సంవత్సరాలు పాటు పోరాటం చేశానని, ముఖ్యమంత్రి కెసిఆర్‌తో తనకు ఎటువంటి లాలూచీ లేదని రేవంత్‌రెడ్డి తెలిపారు.చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మ వారి మందిరంలో శనివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో ≫2



## బిజెపి గెలుపు తథ్యం

### విజయ సంకల్పసభ ఓ సంచలనం కావాలి

### లక్షమందికి తగ్గకుండా జన సమీకరణ : బిజెపి చీఫ్ బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** చేవెళ్లలో జరగబోయే విజయసంకల్పన సభ తెలంగాణలో సంచలనం కావాలని, చేవెళ్ల పార్లమెంటు పరిధిలో నిర్వహిస్తున్న ఈ సభకు లక్ష మందికి తగ్గకుండా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. కార్యకర్తలంతా స్వచ్ఛందంగా ఈ సభకు హాజరై విజయవంతం చేయాలన్నారు. తెలంగాణలో బిజెపి గెలుపు ఖాయమనే సంకేతాలను ఈ సభ ద్వారా పంపాలన్నారు. శనివారం జిల్లా అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర నేతలతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. చేవెళ్లలో జరగబోయే బహిరంగ సభకు కేంద్ర హోంమంత్రి అమిత్‌సా వస్తున్న నేపథ్యంఓ సభ విజయవంతానికి ప్రతి ఒక్క బిజెపి కారకర్త కృషి చేయాలన్నారు.

పార్లమెంటు పరిధిలో జరగబోయే తొలి సభను సక్సెస్ చేయడం ద్వారా తెలంగాణలో బిజెపి గెలుపు ఖాయమనే నమ్మకాన్ని జాతీయ నాయకత్వానికి కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో నియంత, నికృష్ట, అవినీతి పాలన కొనసాగుతుందన్నారు. కెసిఆర్ వల్ల కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా బిజెపిపట్ల నమ్మకంతో ఉన్నారని, ఈ నేపథ్యంలో పార్టీని అణచివేసేందుకు సిఎం కెసిఆర్ రాబోయే రోజుల్లో కార్యకర్తలనుమరింత ఇబ్బందికిగురిచేసే ప్రమాదం ఉందని, అయినా ప్రజలు పార్టీ ఉండగా ఉన్నందుకు కార్యకర్తలు భయపడాల్సి న పనిలేదన్నారు.



రంజాన్ సందర్భంగా శనివారం రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ నివాసానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్

# ఘనంగా రంజాన్

పండగ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరగగా ఇందుకోసం అన్ని ఈద్గాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు చేబట్టారు. పాతబస్తీలోని తాడ్‌బండ్‌లో గల ఈద్గా వద్ద సిటీ కొత్వాల్ ఆనంద్, ఉప కొత్వాల్ విక్రం సింగ్ మాన్, ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు తదితరులు హాజరై ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఏర్పాట్లు చేశారు. దీంతో పాటు సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ వద్ద గల ఈద్గాలోనూ ఇదే తరహాలో ముస్లింలు వేల సంఖ్యలో ప్రార్థనలకు హాజరయ్యారు. దీంతో పాటు మాసాబ్ ట్యాంక్ వద్ద గల హాకీ గ్రౌండ్స్ లో నూ ముస్లింలు ప్రార్థనలు చేశారు. ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేసే సమయంలో ఆయా ప్రాంతాలలో మూడు గంటల పాటు ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలోని ట్రాఫిక్‌ను ఇతర మార్గాలలో మళ్లించారు. కాగా ఈద్గాల వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయా ప్రాంతాలకు చెందిన రాజకీయ నేతలు, పౌర, పోలీసు అధికారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రంజాన్ వేడుకలు 2022కన్నా ముందు రెండేళ్ల పాటు కరోనా ఆంక్షల కారణంగాసాదాసీదాగా జరగడం తెలిసిందే. అయితే గత ఏడాది కరోనా ఆంక్షలు తొలగ దంతో రెండేళ్ల తరువాత ఈ వేడుకలు ఘనంగాజరిగాయి. ఈసారికూడా అంతేఘనంగా జరగడం గమనార్హం.

## ఎపిలో ఆరోగ్యశ్రీ సేవలకు ఆటంకం లేదు..: ట్రస్ట్ అధికారులు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి వస్తున్న సమాచారంలో వాస్తవం లేదని ఆ ట్రస్టు అధికారులు ప్రకటించారు.ఆరోగ్యశ్రీ సేవ లను మే1వ తేదీనుంచి నెట్‌వర్క్ ఆస్పత్రులు నిలిపివేస్తున్నట్లు ప్రసార,ప్రచురణ మాధ్య మాల్లో కీలకంగా వార్తలు వచ్చిన నేపథ్యం లో ఆరోగ్యశ్రీ ట్రస్టు స్పందించింది.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ పరిధిలోని ఆస్పత్రులకు ట్రస్ట్ రూ. 2000కోట్లు బకాయి పడలేదని వివరిం చింది. మే1 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిచి పోయే ప్రస్తక్తే లేదన్నారు.ఎప్పటి మాదిరి గానే ఎటువంటి అవాంతరాలు లేకుండా ఆరోగ్యశ్రీ సేవలు యథాతథంగా కొనసాగు తాయన్నారు.అందువలన పేదలు,అరు హైన వారు ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు పొం దవచ్చునన్నారు. ఆసుపత్రిలోని ఆరోగ్యమి త్రాలను సంప్రదించి యథా విధంగా సేవలు పొందవలసిందిగా ఆరోగ్యశ్రీ ట్రస్టు అధికారులు ప్రకటించారు,ఆరోగ య్రశీ పరిధిలో అన్ని సంక్లిష్టవ్యాధులకు ఉచితంగా సేవలు అందుతాయన్నారు,ఇందుకు సంబంధించి నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తోందని ట్రస్టు ప్రకటించింది.క్యాన్సర్‌తో సహా అన్ని సంక్లిష్ట వ్యాధులకు అవసరాన్ని అనుసరించి అపరిమిత సేవలుంటాయని తెలిపింది.ఆరోగ్యశ్రీ సేవలు విషయంలో ఎవ్వరు ఎటువంటి అపోహాలు పెట్టుకోవాల్సి న పనిలేదన్నారు.ఆరోగ్యశ్రీసేవలను నిలిపివేస్తున్నట్లు నెట్‌వర్క్ ప్రైవేటు ఆస్పత్రుల యాజ మాన్యం ట్రస్టుకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని అధికారులు తెలిపారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 884148
2nd Prize Rs.7000/- 47982
3rd Prize Rs.3500/-
04037 12616 27854 40970 63636
65312 72020 80939 81334 96824
4th Prize Rs.200/-
1159 1943 2367 2532 3261 5128 6077
7521 9225 9307
5th Prize Rs.100/-
0484 0549 0700 0992 1011 2539 2952
2971 3238 7352
6th Prize Rs.50/-
0010 1055 1844 2907 4536 6020 8405
0019 1248 1895 2961 4611 6073 8408
0027 1303 2018 3056 4615 6625 8779
0133 1385 2100 3377 4711 6838 8815
0255 1421 2102 3378 4731 7098 8838
0377 1429 2238 3404 4966 7138 9025
0380 1490 2284 3453 5041 7242 9255
0470 1492 2286 3561 5045 7419 9514
0472 1515 2442 3593 5181 7535 9547
0514 1525 2480 3617 5614 7585 9858
0599 1593 2543 4015 5643 7588
0713 1630 2680 4247 5659 7868
0761 1697 2712 4252 5705 7919
0802 1741 2751 4292 5873 8002
0890 1807 2855 4337 5948 8024

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 435124
2nd Prize Rs.7000/- 75765
3rd Prize Rs.3500/-
12049 51349 58974 59924 61108
74079 81740 91955 94176 98756
4th Prize Rs.200/-
0369 2133 2491 2773 5636 5731 8730
9538 9583 9705
5th Prize Rs.100/-
1708 2521 4297 4594 4846 5200 5596
6977 7694 9347
6th Prize Rs.50/-
0106 1666 3203 4909 6182 8326 9226
0129 1761 3204 5122 6210 8406 9251
0196 1881 3243 5309 6305 8471 9441
0499 1909 3253 5382 6425 8592 9485
0544 2359 3339 5387 6466 8701 9507
0665 2383 3371 5432 6564 8707 9543
0736 2489 3449 5642 6621 8721 9556
0774 2711 3500 5817 7039 8728 9593
0779 2718 3594 5825 7210 8734 9603
1128 2771 3612 5902 7456 8768 9779
1198 2851 3780 5966 7615 8892
1217 2889 3859 5981 7641 8952
1239 2994 3990 6010 7749 8999
1261 3003 4275 6013 7922 9030
1533 3021 4557 6049 7970 9203

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 694985
2nd Prize Rs.7000/- 21909
3rd Prize Rs.3500/-
00516 14505 14606 16260 63044
65656 78498 81974 86686 89071
4th Prize Rs.200/-
0762 1053 2475 4117 4236 4966 5878
6248 9039 9447
5th Prize Rs.100/-
0084 0971 1777 2675 3919 6822 7306
7739 8003 8681
6th Prize Rs.50/-
0172 1955 3168 5019 6410 7523 8867
0204 1992 3217 5097 6429 7728 8975
0223 2024 3309 5125 6593 7900 8990
0269 2151 3383 5213 6642 7936 9087
0400 2188 3443 5235 6685 7997 9094
0533 2189 3559 5749 6746 8154 9096
0728 2431 3718 5874 6880 8165 9160
1071 2479 3852 5962 6953 8182 9691
1212 2544 3899 5971 7105 8221 9848
1281 2762 3917 6004 7115 8239 9850
1445 2965 4327 6033 7116 8247
1459 3006 4413 6281 7190 8294
1690 3052 4424 6288 7292 8333
1733 3157 4680 6346 7334 8494
1935 3163 5016 6407 7402 8862

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 133323
2nd Prize Rs.7000/- 44645
3rd Prize Rs.3500/-
05622 06147 18638 18699 34089
68444 78864 81437 81778 94365
4th Prize Rs.200/-
0010 1183 1399 1860 2015 2079 2191
4400 7846 9112
5th Prize Rs.100/-
1341 1590 2120 2319 3286 3591 6416
7321 7687 9704
6th Prize Rs.50/-
0017 0906 1919 3526 6103 7711 9085
0176 0931 1920 3831 6182 7724 9313
0224 0942 2023 3833 6239 7728 9707
0341 0988 2304 3876 6516 7788 9778
0361 1328 2537 4235 6536 7943 9787
0455 1397 2676 4377 6587 7949 9811
0558 1460 2680 4447 6696 8124 9828
0563 1528 2681 4601 6753 8240 9842
0575 1548 2852 4637 7056 8311 9929
0607 1628 3185 4713 7205 8609 9987
0662 1641 3209 5073 7258 8626
0747 1692 3215 5130 7539 8691
0819 1786 3380 5479 7543 8732
0872 1790 3434 5523 7602 8827
0895 1852 3514 5995 7693 9046

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 826313
2nd Prize Rs.7000/- 73720
3rd Prize Rs.3500/-
20389 21849 42602 43776 50108
68112 68983 79341 84065 99846
4th Prize Rs.200/-
0791 1683 2410 2431 5464 6439 7211
8735 9236 9962
5th Prize Rs.100/-
0181 0195 2692 3241 4385 4411 4693
6653 9245 9571
6th Prize Rs.50/-
0081 1525 3026 4331 6278 7664 9139
0102 1644 3111 4365 6432 7703 9159
0114 1753 3161 4666 6488 7806 9443
0308 1756 3189 4687 6756 7825 9536
0441 1802 3487 4816 6919 7835 9640
0487 1804 3501 4924 6925 7993 9681
0549 1826 3557 4973 7176 8106 9707
0552 2261 3733 5042 7190 8214 9722
0716 2472 3788 5292 7240 8217 9782
0981 2572 3802 5319 7288 8432 9890
1143 2580 3820 5427 7304 8724
1197 2631 4089 5753 7367 8756
1299 2709 4136 5898 7438 8794
1388 2728 4230 5967 7522 8884
1524 2920 4285 6082 7653 9024

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 335675
2nd Prize Rs.7000/- 47839
3rd Prize Rs.3500/-
05407 22607 26062 29144 35936
43931 50741 69034 77280 78972
4th Prize Rs.200/-
0166 0777 0853 1749 2783 4789 5512
5630 6379 7385
5th Prize Rs.100/-
1723 3489 4913 5059 6295 7116 8464
9068 9624 9810
6th Prize Rs.50/-
0056 1132 3202 4959 6139 7818 9166
0097 1139 3205 4970 6303 7868 9279
0133 1271 3316 5071 6381 8094 9542
0187 1312 3322 5111 6383 8129 9627
0264 1364 3492 5261 6979 8132 9700
0350 1954 3510 5389 7006 8162 9704
0518 2134 3592 5415 7016 8207 9746
0523 2307 3626 5462 7184 8424 9786
0544 2439 3682 5498 7193 8522 9924
0581 2475 3735 5506 7236 8603 9960
0610 2674 3736 5562 7326 8663
0864 2738 3935 5713 7488 8724
0876 3027 4220 5797 7515 8823
0917 3079 4510 5818 7531 8912
1098 3103 4956 6121 7674 9098

# ప్రభుత్వ మెడికల్ కాలేజి

లను చేపట్టనున్నారు.

**రాజన్న సిరిసిల్ల జిల్లా మెడికల్ కాలేజీలో ఈ ఏడాది నుంచి అడ్మిషన్లకు అనుమతి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ కాలేజీలో ఈ సంవత్సరం నుంచి అడ్మిషన్లకు అనుమతి లభించింది. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మంత్రి సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యుడు కె తారకరామారావు సిరిసిల్ల జిల్లా ప్రజల తరపున ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్ అధ్వర్యంలో జిల్లాకు ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు మెడికల్ కాలేజ్‌ని కేటాయించడంతోపాటు దానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్న సిఎం కెసిఆర్‌కు జిల్లా ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని కెటిఆర్ ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లాకు ప్రత్యేకంగా ఒక మెడికల్ కాలేజీని దానికోసం ప్రస్తుతం ఉన్న జిల్లా ఆసుపత్రిని 300 పడకల మేర భారీ ఎత్తున విస్తరించేందుకు కెసిఆర్ రాజన్న సిరిసిల్ల ప్రజల పట్ల ప్రత్యేక అభిమానంతో ఆదేశాలు ఇచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. తాజాగా సిరిసిల్ల మెడికల్ కాలేజీలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలను చేపట్టేందుకు నేనల్ మెడికల్ కమిషన్ ఫర్ మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు(ఎంఏఆర్‌బీ) అనుమతులను ఇచ్చింది. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ అధ్వర్యంలో మెడికల్ కాలేజీని ప్రారంభించుకొని.. 100 ఎంబీబీఎస్ సీట్లకు అడ్మిషన్లను స్వీకరించనున్నారు. ఈ మేరకు జాతీయ మెడికల్ కమిషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా మెడికల్ కాలేజీకి అనుమతులు ఇస్తూ ధ్రువీకరణ పత్రానిన జారీ చేసింది.

# షార్‌కు హ్యాట్రిక్

## మూడు నెలల్లో మూడు రకాల రాకెట్ ప్రయోగాలు

## అన్నింటిలోనూ కమర్షియల్ లాభాలు

## ఇక ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్ల ప్రయోగాలతో మరింత బిజీ

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** శ్రీహరికోటకు హ్యాట్రిక్ దక్కింది. ఈ ఏడాది ఇస్రో శాస్త్రవేత్తలకు అంతా కలిసొస్తోంది. విభిన్న ప్రయోగాలు, పరిశోధనలు విజయవంతంగా చేస్తున్నారు. శనివారం మధ్యా హ్నం పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగ విజయంతో మూడు నెలల్లో మూడు విజయాలను శాస్త్రవేత్తలు సొంతం చేసుకున్నారు.అవి కూడా విభిన్న రాకెట్లు ఈ ఏడాది ఫిబ్రవరి 10న ఎస్‌ఎస్‌ఎల్‌వి డి-2 అనే ఛోటా భాయ్‌గా పిలిచే రాకెట్‌ను శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించారు. మూడు ఉపగ్రహాలను ఈ రాకెట్ నింగిలోకి చేర్చింది. ఆ తర్వాత మార్చి 25న బాహుబలిగా పేరుగాంచిన ఎల్‌విఎం3 రాకెట్ 36 వన్‌వెబ్ ఉపగ్రహాల శ్రేణితో కక్ష్యలోకి దూసుకెళ్లింది. శనివారం ఏప్రిల్ 22న భారత శాస్త్రవేత్తలకు ఘనకీర్తిని తీసుకొచ్చిన పిఎస్‌ఎల్‌వి సిరీస్‌లో 57వ రాకెట్ పిఎస్‌ఎల్‌వి సి-55 ప్రయోగం విజయవంతమైంది. రెండు సింగపూర్ ఉపగ్రహాలతో పాటు నాలుగవ దశలో అమర్చిన ఏడు ఉపకరణాలతో ఈ రాకెట్ ఘనంగా గగనం వైపు దూసుకెళ్లింది. ఈ మూడు ప్రయోగాల విజయం తర్వాత ఇంకో సిరీస్‌లోని జిఎస్‌ఎల్‌వి రాకెట్‌ను వచ్చే నెలలోనే ప్రయోగించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో నావిక్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చి మనదేశంలోని ప్రయాణికులకు మార్గదర్శి కానున్నారు. ఇక గ్రహాల పరిశోధనలకు గగన యానానికి కూడా అన్నీ సిద్ధం చేశారు. శ్రీహరికోటకు దక్కుతున్న ఈ వరుస విజయాలతో ఇస్రోకు వాణిజ్య లాభాలే కాకుండా అంతర్జాతీయ కీర్తిప్రతిష్టలు దక్కుతున్నాయి. ఇప్పటికే పలు ప్రైవేటు స్టార్టప్‌లు మన శ్రీహరికోట నుంచి వారి రాకెట్లను ప్రయోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. గతఏడాది ఒక రాకెట్ ఇదే విధంగా ఇక్కడి నుంచి విజయవంతంగా అంతరిక్షానికి దూసుకెళ్లింది.శనివారం శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ అనంతరం శాస్త్రవేత్తలు హుషారుగా కనిపించారు. మిషన్ కంట్రోల్ సెంటర్ క్రిక్కిరిసి పోయింది. సందర్శకులు ఎండను సైతం లెక్కచేయ కుండా రాకెట్‌ప్రయోగాన్ని వీక్షించారు. శ్రీహరి కోటకు మరిన్ని మంచిరోజులు వస్తాయని, భారీ ప్రయోగాలతో పాటు సరికొత్త ప్రాజెక్టులు మంజూర వుతాయని స్థానికులు కూడా నమ్ముతున్నారు.

**పిఎస్‌ఎల్‌విలో నాలుగవ దశ ఏమైంది ?:** శనివారం మధ్యాహ్నం ప్రయోగించిన పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్‌లోని నాలుగోదశఏమైంది అన్నది సాయంత్రం వరకు ప్రశ్నార్థకంగా మారింది. వాస్తవానికి రెండు ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి చేర్చిన అనంతరం రాకెట్‌లోని శీర్షభాగాన ఉన్న నాలుగవ దశ కూడా ముగుస్తుంది.

అయితే ఈసారి ఈ నాలుగో దశలో కీలక ఉపకరణాలను ఉంచి ప్రయోగించారు. అక్కడే ఉన్న రెండు సింగ పూర్ ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరినప్పటికీ ఈ ఏడు ఉపకరణాలు మాత్రం నాలుగవ దశలోనే ఉండిపో యాయి. ఇటువంటి ప్రయోగాలు గత పదేళ్లలో పలుసార్లు జరిగాయి. నాలుగో దశతోనే ఉండి అవి పనిచేస్తాయి. ఈ సారి ఈ దశకు సోలార్ ప్యానళ్లు అమర్చడం వల్ల వాటి ద్వారా సౌరశక్తిని తీసుకొని ఎక్కువరోజులు ఉపకరణాలు పనిచేసే అవకాశం ఉన్నట్లు శాస్త్రవేత్తలు అంటున్నారు.

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:22/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 776836
2nd Prize Rs.7000/- 67541
3rd Prize Rs.3500/-
08379 10407 17424 18700 27918
39309 55234 66692 67048 95446
4th Prize Rs.200/-
0103 0357 1032 2672 3681 4387 4833
5215 7563 7686
5th Prize Rs.100/-
0086 0832 1555 2081 4617 5996 6519
7613 7970 8805
6th Prize Rs.50/-
0165 1921 3063 4881 6425 7264 8935
0209 2019 3199 4999 6606 7281 9063
0320 2095 3282 5063 6682 7503 9322
0363 2114 3395 5064 6715 7697 9487
0472 2294 3654 5202 6722 7886 9695
0538 2326 3750 5269 6738 7933 9714
0546 2413 3926 5270 6753 8034 9763
0571 2473 3934 5276 6817 8240 9808
1173 2493 3977 5581 6822 8259 9884
1380 2556 4050 5599 6837 8467 9936
1383 2703 4202 5679 6840 8494
1511 2809 4259 5735 6917 8537
1580 2879 4579 6133 6979 8562
1634 3013 4696 6140 7045 8637
1763 3046 4732 6289 7181 8823

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 528179
2nd Prize Rs.7000/- 46502
3rd Prize Rs.3500/-
02221 11944 16231 16312 18333
27756 38476 46125 78938 98216
4th Prize Rs.200/-
0784 1876 3187 4650 5210 6320 6597
6874 8155 9119
5th Prize Rs.100/-
1383 1984 4533 4841 5043 6403 7247
8351 8583 8661
6th Prize Rs.50/-
0083 1799 3299 4569 5856 7380 8911
0106 1860 3424 4613 5882 7571 8981
0114 1913 3579 4680 5908 7699 9242
0239 1948 3608 4781 6015 7783 9277
0334 1971 3677 4810 6189 7833 9670
0349 2235 3682 5032 6419 8153 9692
0411 2308 3739 5074 6447 8227 9731
0427 2421 3908 5196 6492 8454 9790
0507 2424 3924 5435 6495 8522 9812
0837 2565 4010 5488 6626 8652 9884
1009 2576 4147 5528 6897 8746
1333 2651 4304 5623 6909 8773
1428 2668 4363 5666 6976 8789
1626 3175 4399 5738 6983 8820
1683 3190 4463 5785 7038 8884

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 356558
2nd Prize Rs.7000/- 11021
3rd Prize Rs.3500/-
08374 17684 42095 53773 57539
58908 60054 66606 82454 82883
4th Prize Rs.200/-
0096 0127 1208 1622 3108 3528 5152
6770 7404 7432
5th Prize Rs.100/-
0797 1598 1891 2636 2786 3872 3975
5121 5228 8690
6th Prize Rs.50/-
0216 1326 3086 4914 6421 7528 9035
0349 1420 3164 4946 6462 7674 9309
0392 1501 3172 5018 6559 7750 9361
0403 1926 3192 5401 6589 7866 9493
0442 2061 3378 5487 6656 7887 9511
0453 2067 3443 5757 6695 8024 9646
0466 2093 3661 5796 6744 8061 9692
0474 2197 3711 5907 6961 8167 9735
0642 2219 3876 5974 7027 8216 9794
0703 2221 3891 6138 7047 8272 9853
0847 2496 4052 6161 7148 8385
0851 2654 4169 6261 7309 8423
1086 2743 4360 6372 7310 8629
1149 2913 4765 6406 7403 8793
1255 2935 4793 6407 7490 9030

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 538825
2nd Prize Rs.7000/- 83871
3rd Prize Rs.3500/-
04522 30453 44309 48798 57083
61748 74838 77756 85421 92007
4th Prize Rs.200/-
1865 2362 3438 5105 5651 5713 6916
7446 7512 9239
5th Prize Rs.100/-
0349 0403 1323 1693 2658 3119 3299
5620 8716 9923
6th Prize Rs.50/-
0006 1474 2765 4166 5311 6559 8391
0100 1525 2785 4218 5318 6655 8568
0243 1657 2803 4262 5396 6865 8918
0248 1740 2828 4330 5405 6946 8976
0317 1764 2912 4389 5504 7343 9074
0449 1936 2917 4394 5597 7492 9102
0457 2024 3008 4480 5673 7501 9131
0577 2135 3074 4521 5712 7785 9182
0578 2275 3153 4644 5714 7960 9342
0943 2289 3284 4705 5778 8139 9833
0948 2382 3294 4729 5868 8155
1107 2454 3500 4768 6169 8217
1149 2615 3512 5031 6335 8252
1267 2724 3671 5129 6466 8341
1328 2753 3898 5212 6484 8347

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 948645
2nd Prize Rs.7000/- 72300
3rd Prize Rs.3500/-
15504 26440 37617 37930 48138
59301 61234 72743 83625 94532
4th Prize Rs.200/-
0118 1847 2359 2608 2893 2960 3972
5785 5893 9805
5th Prize Rs.100/-
0263 0730 2776 3620 4264 5434 6039
6270 7293 9467
6th Prize Rs.50/-
0042 1670 3253 4684 6236 7811 9256
0171 1842 3466 4696 6335 7916 9304
0247 1898 3641 4774 6399 8063 9305
0306 2034 3697 4902 6447 8069 9399
0309 2152 3714 4976 6573 8123 9461
0328 2164 3860 5129 6582 8152 9714
0512 2256 3968 5178 6603 8159 9729
0599 2439 4077 5192 6655 8394 9799
0619 2605 4116 5378 6657 8723 9866
0773 2685 4152 5421 6689 8987 9918
0957 2998 4355 5651 6851 9028
0968 3032 4392 5854 6927 9067
1165 3033 4541 6062 6936 9137
1224 3148 4563 6072 7221 9201
1325 3174 4683 6235 7720 9211

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 725999
2nd Prize Rs.7000/- 93991
3rd Prize Rs.3500/-
14743 25109 25586 36603 47204
58368 69767 71711 82645 82966
4th Prize Rs.200/-
0380 1983 2889 3482 4173 4386 4826
5650 8168 9068
5th Prize Rs.100/-
0427 1433 2535 3717 4624 4673 6595
6983 7429 8013
6th Prize Rs.50/-
0076 1102 3341 5189 6234 7531 9180
0156 1128 3606 5240 6310 7648 9201
0245 1475 3772 5266 6355 7747 9285
0274 1596 3821 5349 6626 7937 9408
0287 1680 3849 5480 6669 7983 9478
0362 1889 4121 5500 6828 8094 9493
0394 2294 4236 5501 6909 8172 9781
0445 2312 4357 5539 7067 8174 9856
0550 2414 4358 5554 7108 8451 9918
0621 2482 4381 5569 7192 8584 9953
0647 2933 4395 5644 7207 8746
0728 3034 4586 5675 7330 8841
0812 3074 4628 5757 7343 8888
0923 3171 5131 6189 7411 9052
1023 3282 5147 6228 7419 9133



నాగాలాండ్ ముఖ్యమంత్రి నిఫ్యూరియో శనివారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్‌తో భేటీ అయిన దృశ్యం

# 'రాజీ' నా రక్తంలో లేదు..

ఆయన ఆలయంలో అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేశారు.అనంతరం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరం వద్ద మీడియాతో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతే మునుగోడు ఉప ఎన్నికల్లో కేసిఆర్ నుంచి ఒక్క రూపాయి తీసుకున్న నాకుటుంబమంతా సర్వనాశన మైపోతుందని ఆయన తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి కేసిఆర్ 25 కోట్లు రూపాయలు ఇచ్చారంటూ మాజీమంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వ్యాఖ్యనించినందుకు నిరననగా ఆయన శనివారం సాయంత్రం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరంలో అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలు డబ్బులతో బరిలోకి దిగాయని,కాంగ్రెస్ పార్టీ మాత్రం నిజాయితిగా పార్టీ కోసం పని చేసిన పాల్వాయి స్రవంతిని పోటీ చేయించిందని ఆయన తెలిపారు. మునుగోడులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి రూపాయి ఖర్చుచేయకుండానే 25 వేల ఓట్లు వచ్చాయని ఆయన తెలియజేశారు. ఎటు వంటి ఆధారాలు లేకుండా ఈటల కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.కంట తడిపెట్టిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి భావోద్వేగానికి గురియ్యారు. నేను ఎవరికి భయపడనని,చౌకబారు రాజకీయాలు మాట్లాడవద్దని ఆయన ఈటల రాజేందర్‌ను హెచ్చరించారు. నీకు ధమ్ముంటే నాపై చేసిన ఆరోపణలు నిరూపించాలని ఆయన ఈటలను డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సర్వం ధార పోసినా నా వెంట్రుక కొనలేరని, లాలూచీ అనే పదం నా రక్తంలో లేదని,.నేను ఎవరికి భయపడనని రేవంత్ రెడ్డి తెలిపారు. కెసిఆర్,కెటిఆర్‌ల అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తే నన్ను చర్లపల్లి జైల్లో పెట్టారని,వ్యక్తి గత రాజకీయాలు కోసం ఈటల దిగ జారి మాట్లాడుతున్నారని, తాను విసిరిన సవాళ్ల మేరకు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరం ప్రమాణం చేశానని,తనపై చేసిన ఆరోపణలను ఈటల రాజేందర్ నిరూపించుకోవాలని ఆయన తెలియజేశారు.ముఖ్యమంత్రి కేసిఆర్‌ను గద్దె దించే వరకు పోరాటం కొనసాగుతుందని రేవంత్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎం.అంజన్ కుమార్ యాదవ్,మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి, బడంగ్‌పేట్ మేయర్ చిరిగింత పారిజాత నర్సింహారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో పాటు పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులు కె. ప్రభాకర్‌రెడ్డి, జి.కన్నయ్యలాల్, వెంకటేష్, శైలేందర్,రాజుయాదవ్,ఎస్‌పి క్రాంతి కుమార్‌తో పాటు పెద్ద ఎత్తున్న కార్యకర్తలు పాల్గొన్నారు.ఈటల రాజేందర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు.

# రవ్వా శ్రీహరి ఇక లేరు

జన్మించిన శ్రీహరి యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి సంస్కృత అధ్యయన కేంద్రంలో విద్య అభ్యసించారు. ఆయన హైదరాబాద్‌లోని సీతారాంబాగ్‌లోకల సంస్కృత కళాశాలలో డిఓఎల్. బిఓఎల్ వ్యారణం చదివారు. శఠకోప రామానుజా చార్యులు, ఖండవల్లి నరసింహశాస్త్రి, అమరవాది కృష్ణమాచార్యుల వద్ద మహాభాష్యాంతం వ్యాకరణం చదువుకున్నారు. బిఓఎల్ వ్యాకరణంలో పాసైన వెంటనే వివేకవర్థిని కళాశాలలో తెలుగు పండితు లుగా చేశాడు. క్రమంగా బిఏ, తెలుగు పండిత శిక్షణ చేశాక, ఎం.ఏ తెలుగు సంస్కృతం చేసి ఆంధ్ర సారస్వత పరిషత్తు విద్యార్థులకు సంస్కృతం చేసి, ఆంధ్ర సారసత్వ పరిషత్తులో లెక్చరర్‌గా 1967లో పనిచేశారు. సారస్వత పరిషత్తు విద్యా ర్థులకు సంస్కృతం, తెలుగూ రెండూ బోధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో 1973లో ఉద్యోగంలో చేరడంతో ఆచార్య బిరుదు రాజు రామరాజు సలహాతో తెలుగులో భాస్కర రామాయణం మీద పరిశోధన చేసి పిహెచ్‌డి పట్టా పొందారు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పదిహేడు సంవత్సరాలు బోధన, పరిశోధనల్ని నిర్వహించి శ్రీహరి ద్రావిడ విశ్వవిద్యాలయానికి 2002లో ఉపాధ్యక్షులుగా నియమితుడయ్యారు. 2011లో తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచురణల విభాగానికి ఎడిటర్ ఇన్ ఇంచార్జిగా పనిచేశాడు. అనారోగ్యంతో శుక్రవారం హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో మృతి చెందారు.

నిఘంటువులు, శ్రీహరి నిఘంటువు, అన్నమయ్య పదకోశం, సంకేతపదకోశం, వ్యాకరణ పదకోశము (బొడ్డుపల్లి పురుషోత్తంతో కలిసి), నల్లగొండ జిల్లా మాండలిక పదకోశం, విమర్శా గ్రంథాలు, ఉభయ భారతి, అన్నమయ్య సూక్తివైభవం, అన్నమయ్య భాషావైభవం, తెలుగులో అలబ్ధవాఙ్మయం, సాహితీ నీరాజనం, తెలుగు కవుల సంస్కృతానుకరణలు, వాడుకలో తెలుగులో అప్రయోగాలు, తెలంగాణా మాండలికాలు కావ్యప్రయోగాలు, నల్లగొండ జిల్లా ప్రజలభాష, వ్యాకరణ గ్రంథాలు, సిద్ధాన్త కౌముది, అష్టాద్యాయీవ్యాఖ్యానం తదితర గ్రంథాలు రచించారు.

### వారం - వర్జ్యం

**23-4-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని
తదియ ఉ.08-04; రోహిణి రా.12-46
వర్జ్యం సా.04-26 ల 06-05
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

# సిబిఐ ఎదుటకు సునీత భర్త

లనం రేపింది. వివేకానంద రెడ్డి హత్య తరువాత అవినాష్ రెడ్డి తనకు అండగా నిలిచాడని ఆమె పేర్కొంది. కాగా షమీం ఆరోపణల నేపథ్యంలో సునితా రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డి శనివారం నాడు కోఠిలోని సిబిఐ కార్యాలయానికి వచ్చారు. అక్కడి అధికారులను ఆయన కలిసి తనపైనా, తన భార్య, సోదరుడిపైనా వచ్చిన ఆరోపణలను ఖండించారు. వివేకానంద రెడ్డి రెండవ భార్య షమీం తమపై చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలని, ఇందులో ఎలాంటి నిజాలు లేవని రాజశేఖర్ రెడ్డి సిబిఐ అధికారులకు వెల్లడించినట్లు సమాచారం. తన మామ వివేకానంద రెడ్డి 2019లో హత్యకు గురైతే ఇంతకాలం మిన్నకున్న షమీం ఇప్పుడు హఠాత్తుగా తమపై ఆరోపణలు, ఫిర్యాదులు చేయడం వెనుక రాజకీయ కారణాలు వున్నాయని ఆయన సిబిఐ అధి కారులకు చెప్పారని సమాచారం. అయితే సిబిఐ అధికారుల ఆదేశాల మేరకు రాజశేఖర్ రెడ్డి సిబిఐ కార్యాలయానికి వచ్చారా...? లేదా ఆయన సొంతంగా తనకు తానుగా హాజరయ్యారా...? అనేది తెలియరాలేదు. రాజశేఖర్ రెడ్డి వాదనలు విన్న సిబిఐ అధికారులు ఆయనతో పాటు సునితా రెడ్డి, శివప్రకాష్ రెడ్డిలను మరోసారి విచారించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ విచారణ ఈ నెల 25వ తేదీ తరువాత సాగే వీలుందని సమాచారం. మరోవైపు వి వేకానంద రెడ్డి హత్య కేసులో హైకోర్టు ఆదేశాల మేరకు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వరుసగా నాలుగవ రోజు కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఉదయం పది గంటల సమయంలో సిబిఐ అధికారులు చంచల్‌గూడ జైలుకు వెళ్లి అక్కడ భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను కస్టడీలోకి తీసుకుని మొదట వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం కోఠిలోని తమ కార్యాలయానికి తరలించి అక్కడ ఆరు గంటల పాటు విచారించి తిరిగి వైద్య పరీక్షలు చేయించి చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వివేకా హత్య కేసు లో కీలకంగా వ్యవహరించిన వారి గురించి, 40 కోట్ల రూపాయల సుఫారి గురించి ప్రశ్నించినట్లు సమాచారం. వీరి విచారణ సోమవారంతో ముగియనుంది. మరోవైపు ఇదే కేసులో సహ నిందితుడుగా వుండి హైకోర్టు నుంచి తాత్కాలిక ముందస్తు బెయిలు పొందిన కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అధి కారులు శనివారం నాడు విచారించలేదు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 25వ తేదీ వరకు అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు విచారించాల్సి వుంది. అయితే మూడు రోజుల పాటు వరుసగా విచారణ తరువాత శనివారం నాడు సిబిఐ అధికారులు ఆయనకు విరామం ఇచ్చారు. ఆదివారం నాడు విచారిస్తారా...? లేదా...? అనేది కూడా ఇంకా తెలియరాలేదు.

# అంగరంగ వైభవంగా గంగా పుష్కరాలు

22వ తేదీనుంచి మే 3వ తేదీవరకూ జరిగే ఈ పుష్కరాలకాలంలో గంగోత్రి, గంగాసాగర్, హరిద్వార్, బద్రీనాథ్, కేదార్‌నాథ్, వారణాసి, రుషీకేశ్, అలహాబాద్ సంగంప్రయాగల్లో భారీ ఎత్తున జరుగుతాయి. యుపిలో ఈ పుష్కర ఉత్సవాలను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం భారీ ఏర్పాట్లుచేసింది. పెద్ద ఎత్తున శాంతిభద్రతల నిర్వహణకోసం భారీ పోలీస్ బలగాలను మొహరించింది. ఇతర అధికారులు సిబ్బంది మొత్తం పుష్కరవిధులకు నియమితులయ్యారు. కాశీలోని గంగా పుష్కరస్నానానికి 64 స్నానఘాట్‌లు ఏర్పాటుచేసారు. అన్నింటిలోనూ మణికర్ణికా ఘాట్ అత్యంతముఖ్యమైదని భావిస్తారు. మేషరాశిలో గురుసంక్రమణ స్థితినుంచే పుష్కరాలకు ప్రాధాన్యత ఏర్పడుతుంది. పుష్కరాలకాలంలో అన్ని నదుల్లో స్నానమాచరిస్తే సకల పాపాలనుంచి విముక్తిపొందుతారని ప్రతీతి. బ్రహ్మాది దేవతలంతా పుష్కరునితో సహా నదీజలాల్లో ప్రవేశిస్తారని చెపుతారు. రోజుకు 25 లక్షలవరకూభక్తులు గంగా స్నానం ఆచరిస్తారు. కనీసం కోటిమంది నిత్యం పూజలోనో, వ్రతంలోనో యజ్ఞంలోనో పితృకార్యంలోనో గంగను తలుచుకుంటూ ఉంటారని పండితులు చెపుతుంటారు. గంగా ఒడ్డున ఎన్నో నాగరికతలు పరిఢవిల్లాయి. గంగానదికి చాలాపేర్లుకూడా ఉన్నాయి. భగీరథ యత్నం వల్ల పుట్టినందున భాగీరథి అంటారు.జహ్ను ఉదరంనుంచి ఉద్భవించిందని జాహ్నవిగా కూడా పిలుస్తారు. కాశీనాథుడు కొలువుదీరిన పవిత్ర వారణాసి క్షేత్రంలో గంగాపుష్కరస్నానానికి 64 స్నానఘాట్‌లు ఉన్నాయి. అన్నింటిలోకి మణికర్ణిక ఘాట్‌ముఖ్యమైనది. బృహస్పతి మీనరాసిలో ప్రవేశించినపుడు అంటే వచ్చేనెల మూడవ తేదీ గంగాపుష్కరాలు ముగుస్తాయి. దక్షిణమధ్యరైల్వే ఈ పుష్కరాలకోసం 18 ప్రత్యేకరైళ్లను నడుపుతోంది.

### వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృషభం:** కుటుంబ సమస్యలుం టాయి. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** పనివత్తిడి ఉంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలుంటాయి. చర్చలు వాయిదా.

**సింహం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**కన్య:** ఉద్యోగంలో ఒడిదుడుకులుం టాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. ఓర్పుతో ఉండండి.

**ధనుస్సు:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**మకరం:** హోల్‌సేల్ వ్యాపారులకు సామాన్యం. ఉద్యోగులకు ప్రశంసలు.

**కుంభం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## నటుడు శరత్‌బాబుకు తీవ్ర అస్వస్థత


శరత్‌బాబు (ఫైల్)

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** సినీనటుడు శరత్‌బాబు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చేరిన శరత్‌బాబుకు వెంటిలేటర్ మీద ఉంచి చికిత్స అందిస్తున్నారు. తెలుగు సినిమా రంగంలో విలక్షణమైన నటుడిగా పేరు తెచ్చుకున్న నటుడు శరత్‌బాబు ఇటీవల తీవ్ర అస్వస్థతతో బెంగళూరులోని ఆసుపత్రిలో చేరారు. కాగా అక్కడ ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో కుటుంబ సభ్యులు శరత్‌బాబును నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. రెండు రోజులుగా ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శరత్‌బాబును మొదట ఐసియులో ఉంచి చికిత్స కొనసాగించిన డాక్టర్లు, ఆయన ఆరోగ్యం కొద్దిగా మెరుగుపడడంతో సాధారణ విభాగానికి మార్చారు. కాగా శనివారం మరోసారి ఆయన ఆరోగ్యం విషమించడంతో ఐసియుకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం శరత్‌బాబును వెంటిలేటర్ మీద ఉంచి చికిత్స కొనసాగిస్తున్నట్లు సమాచారం. మల్టీఆర్గాన్ ఫెయిల్యూర్‌తో ఆసుపత్రిలో చేరిన శరత్‌బాబుకు డాక్టర్ నవీన్‌రెడ్డి పర్యవేక్షణలో చికిత్సను అందిస్తు న్నారు. శరత్‌బాబు వయస్సు రీత్యా చికిత్సకు ఆయన శరీరం సహకరించకపోవడంతో ప్రస్తుతం వెంటిలేటర్ మీద ఉంచి చికిత్స అందజేస్తు న్నట్లు తెలుస్తున్నది. మరోవైపు శరత్‌బాబు పూర్తి ఆరోగ్యంతో కోలుకొని ఆసుపత్రి నుంచి రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్న శరత్‌బాబు తెలుగుతోపాటు తమిళ, కన్నడ సినిమాలు దాదాపు 220 చిత్రాల్లో నటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆముదాలవలసలో జన్మించిన శరత్‌బాబు అసలు పేరు సత్యంబాబు దీక్షిత్. 71ఏళ్ల శరత్‌బాబు కొద్దిరోజుల క్రితమే అస్వస్థతకు గురికావడంతో కుటుంబసభ్యులు బెంగళూరులోని ఆసుపత్రిలో చేర్పించారు. కాగా అక్కడ ఆయన ఆరోగ్యం విషమంగా మారడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఏఐజీ ఆసుపత్రికి తరలించారు.

## 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

# తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం

### యుకెలో మీ ప్రసంగాన్ని వినాలని కోరుకుంటున్నా

### యుకె ఎంపి వీరేంద్రశర్మ సిఎం కెసిఆర్‌కు లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సామాజిక దార్శనికత,దేశ విదేశాల మేధావులు సీనియర్ సీనియర్ రాజకీయ వేత్తల నుంచి ప్రశంసలను అందుకుంటున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. భారతదేశం గర్వించే రీతిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల మహా విగ్రహాన్ని ఇటీవలే ఆవిష్కరించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల సర్వత్రా అభినందనలు వెల్లువెత్తాయి. భారత రాజ్యాంగాన్ని రూపొందించి సర్వమానవ సమానత్వాన్ని ఆకాంక్షించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించే దిశగా, వారి ఆశయాలను నిజం చేస్తూ సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సామాజిక ఆర్థిక ప్రగతి కార్యాచరణ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటున్నది. ఇందులో భాగంగా యు.కె(బ్రిటన్)కు చెందిన పార్లమెంట్ సభ్యుడు(ఎంపీ) ముఖ్యమంత్రి కెసిఆర్ మహోన్నత దార్శనికతను కొనియాడుతూ స్వయంగా లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకున్నది. యుకెలోని సౌతాల్ ఈలింగ్ నుంచి పార్లమెంట్ సభ్యుడుగా ప్రస్తుతం పనిచేస్తున్న బ్రిటీష్ ఇండియన్ సంతతికి చెందిన 76 ఏండ్ల సీనియర్ రాజకీయ నాయకుడు వీరేంద్ర శర్మ... ముఖ్యమంత్రి ఈ మెయిల్ ద్వారా అభినందనలు తెలుపుతూ లేఖ రాశారు.

**లేఖ సారాంశం వారి మాటల్లోనే..**

"డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహా విగ్రహాన్ని నిర్మించి ఆవిష్కరించడం గొప్ప విషయం, ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. డాక్టర్ అంబేద్కర్ పుట్టుక వారు చేసిన కృషి వారి చరిత్రే భారత దేశం గురించి వివరిస్తుంది. అటు యుకెలోనూ ఇటు ఇండియాలోనూ నాటి పరిస్థితుల్లో అంబేద్కర్ ప్రదర్శించిన సహనం, సమానత్వం కోసం వారి పట్టుదల,వారి ఆలోచనలు, కార్యాచరణ,విరామమెరుగని వారి రచనా వ్యాసంగం మహోన్నతమైనవి. నాడు కొనసాగుతున్న కాలం చెల్లిన సాంప్రదాయ మూస ధోరణులను పక్కకు తోసి, ఎటువంటి వివక్షకు తావులేకుండా అన్ని వర్గాలను, సమానత్వంతో కూడిన సమ్మిళితాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ,బహుళత్వం దిశగా సమాజాన్ని నడిపించేందుకు... వారి ఆలోచనలకు రూపమిచ్చి నవీన భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, పితామహుడుగా భారత దేశ పురోగమనానికి కొనసాగింపుగానే వారు రాజ్యాంగాన్ని నిర్మించారు. భవిష్యత్తు తరాల కోసం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దార్శనికతను మనం ఇంకా కూడా పూర్తిగా అర్థం చేసుకోలేకపోతున్నాం. మూఢవిశ్వాసాలకు తావు లేకుండా,భారత ప్రజల అభివృద్ధే ధ్యేయంగా వారు రాజ్యాంగాన్ని రచించారు. యుకె లోని తెలంగాణకు చెందిన సామాజిక సంస్థలతో కలిసి పని చేయడం నాకు గర్వంగా భావిస్తున్నాను.' అని తన లేఖలో తెలిపారు. 'మిమ్మల్ని యుకెలో త్వరలోనే చూడాలను కుంటున్నాము. మీ స్ఫూర్తిదాయక ప్రసంగాన్ని వినాలని కోరుకుంటున్నాము' అని పేర్కొంటూ వీరేంద్రశర్మ తన లేఖలో ముగించారు.

**వీరేంద్ర శర్మ గురించి..**

పంజాబ్‌కు చెందిన 76 యేళ్ల వీరేంద్రశర్మ తన చిన్ననాడే యుకె వలస వెళ్లారు. జీవనభృతి కోసం అక్కడ బస్ కండక్టరుగా ఉద్యోగం కూడా చేశారు. తర్వాత కాలం లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించిన వీరేంద్రశర్మ పలు సామాజిక సేవాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజాదరణ పొందుతూ అలా అంచెలంచలుగా ఎదుగుతూ లేబర్ పార్టీ తరఫున 2007లో ఎంపిగా గెలిచి యుకె సౌతాల్ ఈలింగ్ నుంచి పార్లమెంట్‌సభ్యునిగా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు.

## రైతులను మోసగిస్తోన్న ముఖ్యమంత్రి కెసిఆర్

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న రైతులను సిఎం కెసిఆర్ మోసంచేస్తున్నారని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి ఎకరానికి పది రోజుల్లో పరిహారం ఇస్తామని చెప్పి, ఇప్పటి వరకు రూపాయి విదల్చలేదన్నారు. 2.28లక్షల ఎకరాల్లో నష్టవాటిల్లిందని తొలుత చెప్పి, చివరికు 1.51లక్షల ఎకరాల్లో మాత్రమే తేల్చి రైతుల నోట్లో మట్టికొట్టారన్నారు.
అన్నదాతలను ఆదుకుందామన్న సోయి లేదన్నార. మాది కిసాన్ అని పక్క రాష్ట్రాల్లో దొంగ ప్రచారం చేసుకోవడానికి మాత్రమే చేతనైందన్నారు. యేడాది కింద నష్టపోయిన రైతులకు పరిహారం ఎగ్గొట్టారని, రైతులకు భేషరతుగా క్షమాపణ చెప్పి, నష్టపోయన ప్రతి ఎకరాకు రూ.10వేలు కాకుండా వరికి రూ.25వేలు, మిర్చి, మొక్కజొన్నకు రూ.50వేలు, మామిడికి రూ.75వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## హోంమంత్రి నివాసంలో ఘనంగా రంజాన్ వేడుకలు

### హాజరైన సిఎం కెసిఆర్, సంప్రదాయ పద్ధతిలో ఆతిథ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** ఉపవాస దీక్షలు,దైవ ప్రార్థనలతో ముస్లిం సహోదరులు పవిత్ర మాసంగా జరుపుకునే రంజాన్ నెల చివరి రోజు 'ఈద్ ఉల్ పితర్' పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా వున్న ముస్లింలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ ఆహ్వానం మేరకు వారి నివాసంలో శనివారంనాడు సిఎం కెసిఆర్ ముఖ్య అతిధిగా హాజరై ఈద్ ఉల్ ఫితర్ వేడుకల్లో పాల్గొన్నారు. శనివారం మధ్యాహ్నం తమ నివాసానికి చేరుకున్న సిఎం కెసిఆర్‌కు మహమూద్ అలీ వారి కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హోంమంత్రి కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ ఈద్ ఉల్ పితర్ శుభాకాంక్షలు తెలిపారు. సాంప్రదాయ పద్ధతిలో వారు ఏర్పాటు చేసిన అతిథ్యాన్ని తన వెంట వచ్చిన మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తదితర ప్రజాప్రతినిధుల బృందంతో కలిసి సిఎం కెసిఆర్ స్వీకరించారు. ఈ సందర్భంగా రంజాన్ మాసంలో ఆచరించే పవిత్ర ఉపవాస దీక్షలు,జరిపే దైవ ప్రార్థనలు, ఈ సందర్భంగా పెంపొందే క్షమాగుణం, కరుణ ప్రేమ తదితర ఆధ్యాత్మిక భావనల గురించిన అంశాలపై రంజాన్ పండుగ ప్రాశస్త్యం గురించి సిఎం స్మరించుకున్నారు. ఇవే అంశాలపై తన వెంట వచ్చిన మంత్రులు, ప్రజాప్రతినిధులు ముస్లిం పెద్దలతో సిఎం కాసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన పలువురు మత పెద్దలు,సామాన్యులను పేరు పేరునా పలకరించి,అలాయ్ బలాయ్ తీసుకుని వారికి సిఎం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమకాలం నుంచి నేటి వరకు తనతో కొనసాగుతున్న సీనియర్ కార్యకర్త సత్తార్ గుల్షనీని పేరు పెట్టి పిలిచి దగ్గరకు తీసుకుని సిఎం కెసిఆర్ అప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, కప్పుల ఈశ్వర్, ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి రాథోడ్,పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు కె.కేశవరరావు, జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, మధుసూధనా చారి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్,నగర మేయర్ విజయలక్ష్మి,మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, పలు కార్పొరేషన్ల చైర్మన్లు మసీఉల్లాఖాన్, సలీం, రవీందర్‌సింగ్, మేడే రాజీవ్ సాగర్,సీనియర్ నేతలు మొయిత్ ఖాన్, రాయిడన్ రోచ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోమ్ మంత్రి దంపతులు కుమారుడు అజమ్ అలీ, కూతుర్లు కోడలు తదితర కుటుంబ సభ్యులు తమ అతిథ్యం స్వీకరించినందుకు సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు హోమ్ మంత్రి జ్ఞాపికను బహూకరించారు.


రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం హోంమంత్రి మహమూద్ అలీ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి వచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

## ఇక మే 1 నుండి ఆర్టీసిలో బస్ ఆఫీసర్లు

### మార్గదర్శకాలు విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఆర్టీసిని ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు బస్ ఆఫీసర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. గ్రామాల్లో విలేజ్ బస్ ఆఫీసర్లు, మున్సిపాల్టీల్లో అర్బన్ బస్ ఆఫీసర్లు ఉంటారు. ఈ వ్యవస్థ మే నెల 1వ తేదీ నుండి అందుబాటులోకి తీసుకురానుంది. ప్రయాణీకుల సౌకర్యార్థం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజలకు వివరించేందుకు విలేజ్ బస్ ఆఫీసర్లను నియమించనుంది. గ్రామాల్లో 2 వేలకు పైగా అధికార్లను ఏర్పాట్లు చేస్తారు. దీనికి సంబంధించి మార్గదర్శకాలను శనివారం ఎండి సజ్జనర్ జారీ చేశారు. వీలైనంత త్వరితగతిన బస్ ఆఫీసర్లను నియమించనున్నారు. గ్రామాల్లో నివసించే కండక్టర్లు, డ్రైవర్లు, ఇతర ఉద్యోగులను విలేజ్ బస్ ఆఫీసర్లుగా సంబంధిత డిపో మేనేజర్ నియామకం చేపడతారు. ప్రజలతో సత్ సంబంధాలు కలిగి ఉండి స్వచ్ఛందంగా పనిచేసేందుకు ముందుకు వచ్చే వారికి ప్రాధాన్యత ఇస్తారు. పెద్ద గ్రామానికి ఒకరు బస్ ఆఫీసరుగా ఉంటారు. చిన్నచిన్న గ్రామాలు రెండు లేక మూడింటికి ఒకరిని ఏర్పాటు చేస్తారు. ఈ విధంగా ఒక్కొక్కరికి 5 గ్రామాల కంటే ఎక్కువ కేటాయించే వీలుండదు. హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలోని మున్సిపాల్టిలో వార్డుకో అర్బన్ బస్ ఆఫీసర్ ఉంటారు. 15 రోజులకు ఒకసారి స్థానికులతో సమావేశమవుతారు. బస్సుల రాకపోకలు, సమయాలు, కొత్త రూట్‌లు, కొత్త సర్వీసులు, సమస్యలను తదితర వాటి సమాచారాన్ని సేకరిస్తారు. గ్రామాల్లో వివాహాలు, ఇతర శుభకార్యాలు, జాతర తదితర వివరాలు, వాటికి అద్దె బస్సుల ఏర్పాటు, రద్దీకి తగినట్లుగా సర్వీసులు నడపడంతో పాటు, ప్రైవేటు వాహనాల్లో ప్రయాణాల వల్ల జరిగే నష్టాలను తెలియచేస్తారు. ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, డ్వాక్రా గ్రూప్ తదితరులతో సంప్రదింపులు జరుపుతారు.

## రేవంత్‌రెడ్డిపై మండిపడిన బిజెపి నేతలు

### ఆయన డ్రామాలు ఆడుతున్నారు: డికె అరుణ

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మాజీ మంత్రి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను బిజెపి నాయకులు ఖండించారు.



ఈ మేరేకు రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. మునుగోడు ఎన్నికలలో కాంగ్రెస్ నేతలకు డబ్బులు అందాయని ప్రజలు అనుకుంటున్నారని, ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు వాస్తవం కాదా అంటూ డికె అరుణ ప్రశ్నించారు. కేవలం మీడియా ముందు ఉండేందుకు ఈ డ్రామాలు ఆడుతున్నారన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒక్కటే అని ఎన్నోసార్లు రుజువైందన్నారు. అది ప్రజలకు బహిరంగంగా ఈటల రాజేందర చెప్తే అంత రోషం ఎందుకన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బిజెపి చూస్తూ ఊరుకోదన్నారు. గల్లీలో లేదు, ఢిల్లీలో లేని కాంగ్రెస్ పార్టీ అంటూ డికె అరుణ వ్యాఖ్యానించారు. అదేవిధంగా మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి, కేంద్ర విపత్తుల నివారణ సంస్థ మాజీ సభ్యులు మర్రిశశిదర్‌రెడ్డిలు కూడా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు.

## నల్లగొండ నుంచే పోటీ చేస్తా

### భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** వచ్చే ఎన్నికల్లో ఎక్కడ నుంచి పోటీ చేస్తారో కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించేశారు. నల్లగొండ అంటే ప్రాణం అంటూ వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం కోమటిరెడ్డి భువనగిరి ఎంపీగా ఉన్నాడు. నల్లగొండ నుంచి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్థానంలో పోటీ చేస్తామని కోమటిరెడ్డి చెప్పడంతో ఉత్తమ్ ఎలా స్పందిస్తారో అని కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నారు. ఇప్పటి వరకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఉంటారా? బిజెపిలో చేరుతారా? అనే డైలమా కొనసాగింది. దీనిపైన కోమటిరెడ్డి పార్టీతో పాటుగా తాను పోటీ చేసే నియోజకవర్గం పైన క్లారిటీ ఇచ్చారు. ఏప్రిల్ 28వ తేదీన నల్లగొండలో నిర్వహించే నిరుద్యోగ దీక్ష గురించి తనకు తెలియదన్నారు. సిఎల్పీ నేత మల్ల భట్టి విక్రమార్క పాదయాత్ర సందర్భంగా జూన్ మొదటి వారంలో నల్లగొండలో సభ నిర్వహిస్తామని, ఈ సభకు ప్రియాంక గాంధీ హాజరవుతారని చెప్పారు. నల్లగొండలో ప్రియాంక గాంధీ టూర్‌ను సక్సెస్ చేస్తామని కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోమటిరెడ్డి నాలుగుసార్లు నల్లగొండ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999,2004,2009,2104 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించారు. 2009 వైఎస్సార్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రోశయ్య కేబినెట్‌లో మంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ కోసం రాజీనామా చేశారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నుంచి గెలుపొందారు. ఇప్పుడు తిరిగి వచ్చే ఎన్నికల్లో నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం పోటీ చేస్తారో, 2024లో నల్లగొండ ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తారో స్పష్టత రాలేదు. కాంగ్రెస్ కీలక నేత ప్రియాంక సభ నల్లగొండలో ఏర్పాటు చేయడం ద్వారా ఇక అధికారికంగా ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని కోమటిరెడ్డి భావిస్తున్నారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ పెంచాలని వెంకట్‌రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముస్లింలు,దళితులు,పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కట్టించి ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దీంతో ఇక వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌లోనే కొనసాగటం ఖాయంగా కనిపిస్తోంది.

## 'సాహితి' మోసాలపై సిబిఐతో విచారణ జరిపించాలి

### బాధితుల సంఘం డిమాండ్



**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మధ్యతరగతి ప్రజల సొంతింటి కళను నెరవేరుస్తామంటూ వందల కోట్ల కుంభకోణానికి పాల్పడిన సాహితీ సంస్థ మోసంపై సిబిఐచే విచారణ జరిపించాలని బాధిత సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న్యాయవాది సుంకర నరేష్‌తో కలిసి బాధితులు తమ గోడును మీడియా ముందు వెళ్లబోసుకున్నారు. 30 ఏళ్ల వివిధ ప్రభుత్వ సంస్థల్లో పనిచేసి పదవివిరమణ అనంతరం తాము కలలుగన్న గృహాన్ని నిర్మించుకుందాం అనుకుని మాజీ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు సాహితీ వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేశారన్నారు. భారీ ప్రకటనలు, బ్రోచర్లతో నమ్మబలికి తమను ఘోరంగా మోసగించారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్లకు వెళితే అవమానాలే ఎదురయ్యాయని అన్నారు. సంస్థ ఎండీ లక్ష్మీనారాయణపై గతేడాది ఆగస్టులో సిసిఎస్‌లో ఫిర్యాదు చేయగా ఆయనపై కేసు నమోదు చేశారని తెలిపారు. తమకు న్యాయం చేయాలంటూ ఎంతోమంది రాజకీయ నాయకులను ప్రాధేయపడ్డా పట్టించుకోలేదని వాపోయారు.వందల కోట్ల మోసం జరిగినందుకు కేసును సిబిఐకి అప్పగించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బాధితులమంతా కలిసి ఆమరణ నిరాహారదీక్షకు దిగుతామని హెచ్చరించారు.

## చరిత్ర, సైన్స్ పాఠ్యాంశాల తొలగింపుపై విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల మండిపాటు

### డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడమంటే విద్యలో మూఢత్వం పెంచడమే: ఎస్ఎఫ్ఐ

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)లో చరిత్ర, సైన్స్ పాఠ్యాంశాలను తొలగించడాన్ని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం అంటే విద్యలో మూఢత్వాన్ని పెంపొందిచడమేనని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ పేర్కొంది. చరిత్ర, సైన్స్‌పై కేంద్ర ప్రభుత్వ దాడిని టీఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండించింది. సీబీఎస్ఈ 10వ తరగతి సిలబస్ నుంచి డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం అంటే విద్యలో మూఢనమ్మకాలను పెంచడమేనని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మండిపడ్డారు. విద్యారంగంపై ఆర్ఎస్ఎస్ డైరక్షన్‌లోనే బీజేపీ దాడి చేస్తుందన్నారు. కొద్ది రోజుల క్రితం 12వ తరగతి పాఠాలు తొలగించిన ఎన్‌సీఈఆర్‌టీ దేశంలో సైన్స్ విద్యకు దేశ భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు అన్నారు. దేశంలో విద్యను మూఢత్వంలోకి నెట్టి.. విద్యలో కాషాయీకరణను పెంచే కుట్ర జరుగుతోందన్నారు. జాతీయోద్యమ వీరులు, హిందు ముస్లింల ఐక్యతను, గాంధీ హ్యతలాంటి సబెక్టులు తొలగించడం, డార్విన్ సిద్ధాంతం తొలగించడం వంటి ఘటనల వల్ల ఈ దేశంలోని విద్యార్థులు సైన్స్ పాఠ్యాంశాలను మళ్లీ పాత పద్ధతిలో విశ్వాసాలు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని మూర్తి, నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ నుంచి జీవ పరిణామక్రమం, పునరుత్పత్తి పాఠ్యాంశాలను తొలగించడాన్ని.. చరిత్ర నుంచి మొఘలుల చరిత్ర, గాంధీ హత్య, గుజరాత్ అల్లర్లు తదితర పాఠ్యాంశాలను తొలగించటాన్ని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తీవ్రంగా ఖండించారు. నూతన విద్యా విధానం పేరిట భారతీయ సమాజంపై కేంద్ర ప్రభుత్వ ధ్వంస రచన ప్రారంభమైందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని శాస్త్ర, సాంకేతిక విద్యా సంస్థలకు చెందిన 1800 మంది సైన్స్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు ఎన్‌సీఈఆర్‌టీ చర్యలను తప్పు పడుతూ సంస్థ డైరక్టర్‌కు లేఖలు రాశారని వారు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్‌సీఈఆర్‌టీ తక్షణమే తమ నిర్ణయాలను ఉపసంహారించుకోవాలని జంగయ్య, చావ రవి డిమాండ్ చేశారు.

## తమిళనాడుకు చెందిన నలుగురు దొంగల ముఠా అరెస్టు

- ఐదు లక్షల నగదు, నాలుగు ల్యాప్‌టాప్‌లు, రెండు మొబైల్‌ఫోన్లు స్వాధీనం

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** చెడు వ్యసనాలకు అలవాటు పడిన నలుగురు యువకులు తమిళనాడు నుండి నగరంలో ప్రవేశించి ల్యాప్‌టాప్‌లుదొగతనాలకు పాల్పడుతున్న ముఠాను సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్‌టీమ్ పోలీసులు అరెస్టుచేశారు. వారివద్ద నుండి రు.లు. ఐదు లక్షలనగదుతోపాటు మూడు ల్యాప్‌ట్యాప్‌లు, రెండు సెల్‌ఫోన్లను స్వాదీనం చేసుకున్నారు. బాలానగర్ పోలీసు డిప్యుటీ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు వెల్లురు జిల్లా ఉడియరాజపాలెంకు చెందిన తోటారామ్(27), అంబర్‌తాలుక తోటారామ్ కు చెందిన మరియప్పన్(28), ఉదయరాజపాలెంకు చెందిన సత్తివేలు (23)తో పాటు బీమనాథపురంకు చెందన సత్యరాజ్(20) కలిసి ఒక ముఠాగా ఏర్పడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ట్రైన్‌లో 2019రైలులో హైదరాబాద్ నగరానికి వచ్చి శేరిలింగంపల్లికి వచ్చి ఒక అద్దెగది తీసుకుని పథకం పన్నారు. దీనితో భాగంగా చుట్టుపక్కల హాస్టళ్లలో బాచిలర్లుగా చేరి హస్టళ్లలో ఇతర ఉద్యోగులు, విద్యార్థులు ఉపయోగించే లానయ ప్‌టాప్‌లు దొంగిలించి అనుమానం వచ్చిన వెంటనే మకాం మార్చేవారు. వీరిపై కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డుతోపాటు చుట్టు పక్కల హాస్టళ్లలో గత కొంత కాలంగా ల్యాప్ టాప్‌ల దొంగతనం గురించి పోలీసులకు వరస ఫిర్యాదులు వస్తుండ టంతో దానిపై సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్‌టీమ్ పోలీసులు, కూకట్‌పల్లి సహాయ పోలీసు కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిఘా ముమ్మరంచేసి దొంగత నాలకు పాల్పడుతున్న తమిళనాడు వెల్లురు జిల్లా ముఠాపనిగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని విచారించగా మొత్తం వివరాలు బయట పడ్డాయి. సుమా రు వందకుపైగా కేసులలో ముద్దాయిలుగా వున్న వడివేలుగ్యాగ్‌గా పేరు మోసిన నలుగురి ముఠా చేయని నేరాలులేవంటే ఒకదశలో పోలీసులే ముక్కున వేలేసుకునే పరిస్థితి నెలకొంది. 2019 నుండి 2023 వరకు ఇక్కడా చిక్కకుండా తమపని తనాన్ని చాటుకున్నతీరు తో పాటు వందకు పైగా నేరాలు చేసిన వీరిపనితీరు ఆశ్చర్యానికి గురిచేసింది. దీనితో పోలీసులు నలుగురు నిందితులను అరెస్టుచేసి రూలు. ఐదు లక్షల నగదు, నాలుగు ల్యాప్‌టాప్‌లు, రెండు సెల్ ఫోన్లు స్వాదీనంచేసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. తమిళనాడు లాప్‌టాప్‌ల ముఠాను అరెస్టుచేయడంలో చాచక్యంగా వ్యవహరించిన స్పెషల్ ఆపరేషన్‌టీమ్‌తో పాటు కూకట్‌పల్లి సహాయ పోలీసు కమిషనర్ చంద్రశేఖర్ బృందాన్ని సైబరాబాద్ డిప్యుటీ పోలీసు కమిషనర్ శ్రీనివాసరావు అభినందించారు.



బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీనివాసారావు, కూకట్‌పల్లి ఎసిపి చంద్రశేఖర్‌రావుల ఆధ్వర్యంలో బాలానగర్ డిసిపి కార్యాలయంలో మీడియాకు వివరాలు తెలుపుతున్న దృశ్యం

## అకాల వర్షం, వడగళ్లతో రైతుల కడగండ్లు

### దెబ్బతిన్న పంటలు

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** తెలంగాణలో కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు అన్నదాతలకు కడగండ్లను మిగుల్చుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో శనివారం కురిసన వర్షాలు, వడగండ్ల వానలకు వరి, మిర్చి, మొక్కజొన్న, మామిడి తోటలు తదితర పంటలు దెబ్బతిన్నాయి. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను చూసి రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. చేతికంది వచ్చిన పంటలు వర్షాలకు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని నిజామాబాద్, సిద్దిపేట్, హన్మకొండ, కామారెడ్డి, భూపాలపల్లి, కరీంనగర్, జగిత్యాల తదతర జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది.
ఆయా జిల్లాల్లో కురిసిన వర్షాలకు పంట చేలల్లోకి నీరు చేరడంతో ధాన్యం తడిసి ముద్దయింది. కోసిన వరి ధాన్యం కళ్లాల మీద ఉండగానే తడిసి పోయింది. రోడ్లు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, కళ్లాల మీద ఆరబోసిన ధాన్యం నీటి పాలయ్యింది.
అలాగే ఆరబోసిన మొక్కజొన్న, మిర్చి తదితర పంటలు వర్షార్పణం అయ్యాయి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మరోపక్క ఈదురు గాలులకు మామిడి తోటలు దెబ్బతిన్నాయి. అంతంత మాత్రంగా ఉన్న కాయలు మళ్లీ రాలిపోగా, పలు చోట్ల చెట్లు విరిగి పడ్డాయి.

దేశంలో విచిత్ర వాతావరణం నెలకొంది. ఓవైపు మండిపోతున్న ఎండలు,వేడిగాలులు, మరోవైపు విపరీతమైన మంచు కురుస్తుండడం, ఇంకోవైపు అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులతో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎండలు దారెత్తిస్తున్నాయి. సాధారణం కంటే మించి 45 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు చేరుకున్నాయి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్,ఒడిశా,సిక్కిం,జార్ఖండ్, పంజాబ్, హరియాణా,ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలుక్రమేపీ పెరిగిఎండలు దారెత్తిస్తున్నాయి. ప్రజలు 10గంటలకు బయటకు రావాలంటే భయపడిపోతున్నారు.ఉష్ణోగ్రతల్లో సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయి.వడదెబ్బకు పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు.కానీ ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన మంచుకురుస్తోంది. బద్రీనాథ్ ఆలయ పరిసరాలన్నీ మంచుతో కప్పబడ్డాయి.బద్రీనాథ్ దేవాలయం దగ్గరమంచు దుప్పటిపరుచుకుంది.ఇక్కడ ఉష్ణోగ్రతలు సున్నా డిగ్రీలసెల్సియస్‌కు పడిపోవడం విశేషం.అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పగలువిపరీతమైన ఎండలు కాస్తుండగా, సాయంత్రం అయ్యేసరికి మబ్బులు పట్టి అకాలవర్షాలు కురుస్తున్నాయి.ఇటువంటి భిన్నమైనవాతావరణ పరిస్థితులమధ్య ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.దక్షిణభారతంలోనిఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో భానుడిప్రతాపం కొనసాగుతోంది. దేశరాజధాని ఢిల్లీలోవరుసగా సాధారణంకంటే కనీసం5డిగ్రీలు ఎక్కువగాఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.ఇది ఇలాఉండగా, తూర్పు, వాయువ్య భారతదేశంలో వచ్చే నాలుగురోజుల్లోన వడగాలులు వీచేఅవకాశాలున్నట్లు వాతావరణ విభాగం ప్రకటించింది.భారత్‌లో ఈనెల చివరివారం, మే,జూన్ నెలల్లో ఎండలు తీవ్రస్థాయిలో ఉండనున్నాయి.పోనుపోను వడగాల్పులు ఎక్కువరోజులు విరుచుకుపడతాయని, దానివల్ల నగరాలు ఉష్ణద్వీపాలుగా మారనున్నాయని వాతావరణశాఖ ప్రకటించింది.

# వచ్చే రోజుల్లో తీవ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

పసిఫిక్ మహాసముద్రంలో లానినా ప్రభావం తగ్గి ఎల్‌నినో మొదలుకావడంతో ఈ ఏడాది వేసవి ప్రతాపం మరింత తీవ్రం కానుంది. తూర్పు, మధ్య రాష్ట్రాల్లో అధిక వేడిగాలుల రోజులు ఎక్కువగా ఉంటాయి. ఇందువల్ల అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ స్పష్టం చేసింది. దక్షిణ,వాయువ్య,ఉత్తర, తూర్పు భారత్‌ల్లోనూ సాధారణ స్థాయిని మించి ఉష్ణోగ్రతలు రికార్డుకానున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ఇప్పటికే అగ్నిగుండాల్ని తలపిస్తున్నాయి. గత 122 సంవత్సరాల్లో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన నెలగా ఈ ఏడాది నిలిచింది. 2030నాటికి దేశంలో 16 కోట్ల నుండి 20కోట్ల మంది ప్రజలు ఏటా అధిక వేడిగాలులబారిన పడతారని ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడిస్తోంది.దేశవ్యాప్తంగా 1990నుండి 2023 ఈనెల మొదటివారం నాటికి దాదాపు 30వేల మంది వడగాల్పుల కారణంగా మృత్యువాత పడ్డారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత పెరిగింది. ఇప్పటికే పగటి ఉష్ణోగ్రతలు 40నుండి 45 డిగ్రీల వరకూ రికార్డవుతున్నాయి. దీంతో మధ్యాహ్నం సమయంలో ఇంటి నుండి బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ఈ నేపథ్యంలో మరో వారం రోజుల పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎండ తీవ్రతో పాటు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. పశ్చిమ బెంగాల్ బీహార్ రాష్ట్రాల్లో రానున్న నాలుగు రోజుల పాటు వేడి గాలులు వీయనున్నాయి. హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా పశ్చిమ బెంగాల్, త్రిపుర తదితర ప్రాంతాలలో పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను వారం రోజుల పాటు మూతపడ్డాయి. ఢిల్లీలోనూ హీట్‌వేవ్ పరిస్థితులు కొనసాగుతున్నాయి. వాతావరణ స్టేషన్లలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే కనీసం ఐదారు డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 40.6డిగ్రీలుగా నమోదవుతోంది.పంజాబ్, హర్యానాలో కూడా వేడి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. హర్యానాలో 41.5 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతతో వేడి గాలులు వీస్తున్నాయి. రెండు రాష్ట్రాల ఉమ్మడి రాజధాని చండీఘడ్‌లో వేడితీవ్రత అత్యధికంగా 40 డిగ్రీలు రికార్డవుతోంది. రాజస్థాన్‌లోని చురులో అత్యధికంగా 42.2 డిగ్రీలు, బన్స్వారాలో 42.1 డిగ్రీలు, కరౌలీలో 41.4డిగ్రీలు, అల్వార్‌లో 41.9డిగ్రీలు,కోటాలో 41.3 డిగ్రీలు చొప్పున ఉష్ణోగ్రతలు చోటు చేసుకుంటున్నాయి.మరోపక్క హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోయాయి. మంచు వర్షాలు, శీతల గాలులు వీస్తున్నాయి. చమోలి జిల్లాలోని బద్రీనాథ్‌లో మంచు భారీగా కురుస్తోంది.



దీంతో ఆయా ప్రాంతాలన్నీ గడ్డకట్టిపోతున్నాయి. చమోలి జిల్లాతోపాటు, జోషిమట్‌లోని ఎత్తైన పర్వతశ్రేణులు, బద్రీనాథ్ ఆలయ ప్రాంతాలు మంచు దుప్పటితో కప్పబడ్డాయి. బద్రీనాథ్, కేదార్‌నాథ్ పర్వతశిఖరాల్లోనూ మంచు విపరీతంగా కురుస్తోంది.అయితే దిగువప్రాంతాల్లో అడపాదడపా కురుస్తున్న వర్షాలు రాబోయే చార్‌ధామ్ యాత్ర సన్నాహాలకు అడ్డంకిగా మారాయి. బద్రీనాథ్, కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రాలున్న చమోలి, రుద్ర ప్రయాగ్ జిల్లాల్లో మంచుగాలుల కారణంగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఈ నెల 25న భక్తుల కోసం తెరుచుకోనున్న ట్రెక్ మార్గం కూడా ప్రస్తుతం హిమపాతంతో నిండిపోయింది. ఆయా ప్రాంతాల్లో కొన్ని గంటల్లోనే రెండు అంగుళాల మేర మంచు పేరుకుపోయింది. గంగోత్రి దగ్గర శీతల వాతావరణం నెలకొంది. అటు హిమాచల్‌ప్రదేశ్‌లోని లహోల్ స్పితి జిల్లాలో నాలుగు అంగుళాల మేర మంచు పేరుకుపోయింది. మంచు దుప్పటి కప్పేయడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.ఈపరిస్థితులు మరికొన్ని రోజులు కొనసాగేఅవకాశంఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక తెలుగు రాష్ట్రాల్లో వింత వాతావరణం చోటు చేసుకుంటోంది.ఉదయం నుండి విపరీతంగా ఎండకాస్తే సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయి మబ్బులుపట్టేసి జోరున వర్షం కురుస్తుంది. తెలంగాణలో వాతావరణం ఏ క్షణాన ఎలా మారుతోందనేది ఎవరూ ఊహించలేకపోతున్నారు. మొన్నటి దాకా ఎండలు పెరుగుతూ ఉండగా,రెండు రోజులనుండి వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో ఉన్నట్టుండి వాతావరణం చల్లబడి వర్షం కురుస్తున్నది. నాలుగైదు రోజులుగా ఇదే పరిస్థితి. ఇదే సమయంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కవ నమోదవుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 41 నుండి 45 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ తీవ్రత వల్ల ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం 4గంటల మధ్య బయటకు రావాలంటేనే జనం భయపడుతున్నారు. రంగారెడ్డి,వికారాబాద్, మెదక్, సిద్ధిపేట్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, ఆసిఫాబాద్ తదితర జిల్లాల్లోన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, కొన్ని చోట్ల వడగళ్ల వానలు కురుస్తున్నాయి.హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజిగిరి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. కొన్ని చోట్ల వడగళ్లు పడ్డాయి. ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలో అత్యధికంగా 2 సెంటీమీటర్లు, మంచిర్యాలలో ఒక సెంటీమీటరు, హైదరాబాద్ జిల్లాలోని నాంపల్లిలో గరిష్టంగా 1.8 సెంటీమీటర్లు,బహదూర్‌పురలో 1.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రాత్రి సమయాల్లో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇదే సమయంలో గరిష్టంగా భూపాలపల్లి జిల్లాలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. నిర్మల్, ఖమ్మం, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ములుగు జిల్లా లక్ష్మీదేవిపేట్‌లో 43.9డిగ్రీలు, జగిత్యాలజిల్లా రాఘవ పేట్‌లో 43.8 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా కొమ్మరలో 43.3డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా అర్లిటిలో 43.2 డిగ్రీలు, భోరజ్‌లో 43.1డిగ్రీలు, ఆసిఫాబాద్ జిల్లా కెరమెరిలో 43.1డిగ్రీలు, హైదరాబాద్ జిల్లా జూబ్లీహిల్స్‌లో 39.8 డిగ్రీలు ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి.కాగా తెలంగాణలో మరో మూడు రోజుల పాటు సాధారణం కన్నా 3 నుండి 5డిగ్రీలవరకూ అధికంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశంఉందని మేనెలలో అయితే 44 నుండి 47 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే వీలుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్నిరోజులుగా ఎండలకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.ఉదయం 9 గంటలకే సూర్యుడు భగభగమంటూ మండిపోతున్నాడు. ఎండలు విపరీతం అయ్యి, వేడి గాలులు వీస్తున్నాయి. ఈ మధ్య అత్యధికంగా ప్రకాశం జిల్లా జువ్విగుంటలో 44డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఒక్కప్రకాశం జిల్లానేకాదుకోస్తాంధ్ర వ్యాప్తంగా,రాయలసీమ జిల్లాలతో పాటుగా, తూర్పు తెలంగాణలో వేడి బాగా పెరిగింది. చాలాచోట్ల 43డిగ్రీలకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతోంది. ఇది ఇలాఉండగా, పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం, పాలకొల్లు, మొగల్తూరు తదితర ప్రాంతాల్లో ఉదయం దట్టంగా మంచుఅలుముకుంటోంది. దీంతో ఇది శీతాకాలమా లేక వేసవి కాలమా అన్న డైలమాలో పడ్డారు. మంచు కమ్మేయడంతో నరసాపురం–సఖినేటిపల్లి రేవు మధ్యరాకపోకలు తరచూ నిలిచిపోతున్నాయి. జాతీయ రహదారిపై కూడా ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. పాలకొల్లు, మొగల్తూరు తదితర ప్రాంతాల్లో ఉదయం 5.30 నుండి 8 గంటల వరకూ మంచుతో నిండిపోతుంది. లైట్లువేసుకుని వాహనదారులు ప్రయాణాలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇదే ప్రాంతంలో 10 గంటలు దాటిన తర్వాతనుండి భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు.వేడిగాలులు వీయడంతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. దీనికి తగినట్లుగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దాని దక్షిణకోస్తా ప్రాంతాల్లో వేడిగాలులువీచే అవకాశంఉందని వాతావరణశాఖ తెలిపింది.ముఖ్యంగాశ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా,ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు,పల్నాడు జిల్లాలకు హీట్‌వేవ్ హెచ్చరికలను ఐఎండీ జారీచేసింది.ఇదేసమయంలో రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలు, రాయలసీమ ప్రాంతంలో 38 నుండి 43 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ●

మహారాష్ట్ర

# మరో 'మహా' డ్రామా!

**ఎ.వి.వి ప్రసాద్**

మహారాష్ట్రలో తుఫాను ముందటి ప్రశాంతత నెలకొని ఉన్నదా? తాజా పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఇదే అనుమానం కలుగుతుంది. ఎన్‌సిపిలో కీలకనేత అయిన అజిత్ పవార్ బిజెపిలో చేరబోతున్నారనీ, ఆయన నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడానికి సన్నాహాలు జరుగుతున్నాయనీ ఇటీవల వ్యాపించిన కొన్ని ఊహాగానాలు మహారాష్ట్రలోనేగాక దేశ రాజకీయాలలో సైతం పెనుసంచలనమే సృష్టించినా, హఠాత్తుగా చల్లబడ్డాయి. అయితే అనుకోకుండా సమాచారం బహిర్గతం కావడం, వ్యూహాలు బయటకు పొక్కడంతో తాత్కాలికంగా ఆ ప్రయత్నాలు వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఎన్‌సిపి అధినేత, మరాఠా యోధుడైన శరద్‌పవార్ ఈ వ్యవహారంలో అంత 'సీరియస్'గా కనిపించకపోవడం కూడా అందరిలో అనేక అనుమానాలు రేకెత్తిస్తోంది. అజిత్ బిజెపిలోకి వస్తారనే సమాచారం వ్యాపించిన వెంటనే ముఖ్యమంత్రి షిండే కూడా కొంచెం తడబడినట్లు కనిపించింది. తాను ముఖ్యమంత్రి కావడానికి శివసేనలోనే చీలికతెచ్చిన నేతగా షిండే కొంత అపఖ్యాతి గతంలోనే మూటకట్టుకున్నారు. అయినా కానీ ముఖ్యమంత్రి పదవిదక్కింది, అదేచాలు అనుకొని సంతృప్తిగా ఉన్న సమయంలో అజిత్ రూపంలో ముంచుకొస్తున్న తుఫాను ఆయన్ని మరింతగా కలవరపరచింది. అందుకే ఆ తడబాటు. అజిత్ నిజంగా బిజెపిలో చేరితే ముఖ్యమంత్రి పదవి తన నుంచి జారిపోయి ఆయన ఒడిలోపడుతుంది. అది అందరికి తెలిసిన విషయమే.ఆ కారణంగానే షిండేలో అంత తడబాటు. శివసేన అధినేత ఉద్ధవ్ థాకరేపై తిరుగుబాటు చేసి, ముఖ్యమంత్రి పీఠం అధిష్టించిన ఏక్‌నాథ్ షిండే, మరో 15మంది ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడనున్నదనీ, సుప్రీంకోర్టు తీర్పు రేపో,మాపో రానున్నదనీ తెలిసిన నేపథ్యంలో ప్రభుత్వం పడిపోకుండా ఉండేందుకు బిజెపి ఎన్సీపీకి గాలం వేసిందనీ, పవార్ పార్టీలోని ఒక వర్గం దాని కోసమే ఎదురు చూస్తున్నదనీ ప్రచారమైంది. బిజెపి వేస్తున్న ఎర విషయం శరద్‌పవార్‌కు తెలుసుననీ, అజిత్‌కు ఆయన ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయనీ కొందరు భావిస్తున్నారు. అదే నిజమైతే, శివసేన–బిజెపి ప్రభుత్వం స్థానంలో ఎన్సీపి–బిజెపి ప్రభుత్వంఏర్పడవుతుంది. థాకరేతో కలిసి కూటమిలో ఉండడం కంటె బిజెపితో చేతులు కలిపితే ఉండే ప్రయోజనం ఎక్కువే గనుక అలా జరిగినా ఆశ్చర్యపోనక్కరలేదు. అజిత్ సహా ఎన్సీపిలోని పలువురు సీనియర్ నేతలపై ఈ మధ్య సిబిఐ, ఇడి కన్ను కూడాపడింది. దేశంలో ఇప్పు దున్న పరిస్థితుల్లో ఇడి,సిబిఐ కన్నుపడిందంటే వారికి మూడినట్లే భావించాలి.అందుకే ఆ సమస్య రాకుండా పలువురు ఎన్సీపి నేతలు బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు. కానీ పూర్తిగా బిజెపిలో చేరడం కంటె ఒక చీలిక వర్గంగా ఏర్పడి బిజెపికి మద్దతు ఇస్తే ప్రభుత్వం పడిపోకుండా ఉంటుందనీ, అలా తమకు కూడా ప్రయోజనం కలుగుతుందనీ ఎన్సీపి నేతలు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. బిజెపికి ఎన్సీపి మద్దతు అవసరమూ ఉంది, ఎన్సీపికి బిజెపి సహకారమూ అవసరముంది. ఉభయులు పరస్పరం ఆధారపడ్డారు గనుక ఇక చేతులు కలపడం ఒక్కటే మిగిలి ఉంది. అది ఎప్పుడు ఎలా జరుగుతుందన్నది కొద్దిరోజుల్లోనే తెలవచ్చు. శరద్‌పవార్ కూడా బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారనే వార్తలు కూడా ఈమధ్య వ్యాపించాయి. దానికి కారణం కూడా దర్యాప్తు సంస్థలే. మహారాష్ట్రలో ప్రతిపక్షాన్ని మరింత బలహీనం చేయడానికి కంకణం కట్టుకొన్న బిజెపి సందర్భానుగుణంగా ప్రయోగించే అస్త్రాలు ఏ పార్టీవారికైనా కలవరాన్నే కలిగిస్తాయి. ఇప్పుడు ఆవంతు ఎన్సీపికి రావడంతో ఆ పార్టీ నుంచి ఎవరు ఎప్పుడు జంప్ అయినా ఆశ్చర్య పోనక్కరలేదు. అది శరద్‌పవార్ అయినా, అజిత్ పవార్ అయినా ఒక్కటే. అజిత్‌పవార్ బిజెపితో చేతులు కలిపితే తాము ప్రభుత్వంలో ఉండబోమని శివసేన షిండేవర్గం ప్రతినిధి సంజయ్ సిర్సాత్ ప్రకటన చేశారు గానీ దానిని ఎవరూ అంతగా పట్టించుకొన్నట్లులేదు. ప్రభుత్వంలో గాని, కూటమిలోగాని షిండే వర్గం లేకపోతే నిజానికి బిజెపికి వచ్చిన నష్టం ఏమీ లేదు. ఏదైనా నష్టం ఉంటే అది షిండేవర్గానికే. ప్రభుత్వంలో లేనిపక్షంలో షిండే పరిస్థితి చాలా బలహీనమవుతుంది. వెంటనే దర్యాప్తు సంస్థల దృష్టి కూడా పడుతుంది. దానికంటె పడుతూ లేస్తూనైనా ప్రభుత్వంలో కొనసాగడమే మంచిదనుకుంటారు. అలా అవసరం షిండేకే ఎక్కువ గనుక, ఆయన వర్గం చేసే ప్రకటనలు అంతగా ప్రభావం చూపవనే చెప్పాలి. అదానీ–మోడీ వ్యవహారంలో విపక్షాల వాదనతో శరద్‌పవార్ ఇటీవల విభేదించడం కూడా అనుమానాలకు తావిస్తోంది. అజిత్ వర్గం ఈ నెల8న కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో జరిపిన కీలక భేటీకి శరద్‌పవార్ ఆశీస్సులు ఉన్నాయనీ,ఆయన అనుమతి లేకుండా అజిత్ ఒక్కఅడుగు కూడా ముందుకు వేయరనీ పరిశీలకులు భావిస్తున్నారు. షిండే శివసేన కంటె అజిత్ ఎన్సీపి గ్రూపువల్లే బిజెపికి ఎక్కువ లాభం గనుక పావులు అటువైపే చురుకుగా కదులుతున్నాయని కూడా తెలుస్తోంది. కర్ణాటకలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు బిజెపికి కీలకం గనుక,అవి పూర్తి కాగానే మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు సంభవించవచ్చని అంతా భావిస్తున్నారు. కానీ సుప్రీం కోర్టు తీర్పు ఈ లోగానే వచ్చేట్లయితే ముందుగానే ఆ పరిణామాలు కూడా సంభవించవచ్చు. ఏదిఏమైనా బిజెపి,ఎన్సీపీ పొత్తు ఖాయమనే గట్టిగా వినిపిస్తోంది. ప్రభుత్వం నిలబడాలంటే అంతకంటె మార్గం లేదు. అజిత్ వర్గం బిజెపికి మద్దతు ప్రకటిస్తే మరికొన్ని రాజకీయ పరిణామాలు కూడా సంభవిస్తాయి.లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతుండగా, ఈ మార్పులు ఎలాంటి పరిణామాలకు దారి తీస్తున్నాయో చూడాలి. ●



అజిత్‌పవార్

సూడాన్

# అంతర్గత ఆధిపత్యపోరు!

**గన్ని మోహన్**

ఈశాన్య ఆఫ్రికా దేశంలో ఇపుడు తిరుగుబాటు జ్వాలలు రగిలిపోతున్నాయి. ప్రభుత్వంపై నిరసన జ్వాలలు పెల్లుబికిపోతున్నాయి.ఈనెల 15వ తేదీ నుంచి రగులుతున్న హింసాకాండలో 400మందికిపైగా పౌరులు మృతిచెందారు.ఈ యుద్ధకాండతో భయపడుతున్న ప్రజలు భద్రతకోసం సమీపదేశాలకు తరలిపోతున్నారు. కొందరైతే సురక్షిత స్థావరాలకు పరుగులు తీస్తున్నారు. ఉత్తరాన ఈజిప్టు, ఈశాన్యంవైపు ఎర్రసముద్రం, తూర్పువైపున ఎరిత్రియా, ఇథియోపియాలు సరిహద్దులుగా ఉన్న సూడాన్ దేశంలో దక్షిణాన దక్షిణ సూడాన్‌కూడా ఉంది. సైనిక నాయకత్వంలో ఉన్న ఈ ఈశాన్య ఆఫ్రికా దేశంలో ఆధిపత్యం కోసం పోరాటం జరుగుతోంది.సూడాన్ రాజధాని ఖర్టూమ్‌తో సహా దేశవ్యాప్తంగా ఇపుడు ఈహింసాకాండ చెలరేగిపోయింది. చకీలక ప్రాంతాల్లో పారామిలిటరీఫోర్స్ అయిన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ సభ్యులు, సూడాన్ సైన్యం మధ్య ఈఘర్షణలు తారాస్థాయికి చేరాయి. 2021వ సంవత్సరంలో జరిగిన తిరుగుబాటునుంచి కౌన్సిల్ ఆఫ్ జనరల్స్ పాలనలో ఉన్న సూడాన్‌లో ఇద్దరు మిలిటరీనేతల కేంద్రంగా వివాదం ప్రారంభం అయింది.వీరు సూడాన్‌ప్రస్తుత అధ్యక్షుడు ఆర్మీచీఫ్ జనరల్ అబ్దెల్ పత్తా అల్ బుర్హాన్ అయితే ఉప అధ్యక్షుడు ఆర్‌ఎస్‌ఎఫ్ చీఫ్‌ఝనరల్ మహ్మద్ హమ్దాన్‌డగాలో. వీరిద్దరిమధ్యనే ఇపుడు ఈ ఆధిపత్యపోరు నడుస్తోంది. డగాలోను ఆయన సన్నిహితులు హెమెడ్టీగా కూడా పిలుచుకుంటారు. సూడాన్‌లో ప్రజాప్రభుత్వ ఏర్పాటుప్రతిపాదనలపై ఇద్దరునేతలు విభేదించడమే ఇపుడు ఈ హింసాకాండకు నిదర్శనం. లక్షమందితో బలంగా ఉన్న ఆర్‌ఎస్‌ఎఫ్‌ను సైన్యంలో విలీనం చేయాలనే ప్రతిపాదన తర్వాత సైన్యాధ్యక్షుడిగా ఎవరు ఉండాలనేది కూడా ఇపుడు ఈ హింసాకాండకు మూలమైంది. దేశవ్యాప్తంగా ర్యాపిడ్ సపోర్ట్‌ఫోర్స్‌ను మొహరించడం ఎప్పటికైనా సైన్యానికి ముప్పేనని భావించిన అధ్యక్షుడు ఈ విభాగాన్ని ముందు సైన్యంలో విలీనంచేసే ప్రక్రియకు మద్దతుపలికారు అనుకున్నదే తడవుగా తన విశేష అధికారాలతో ఆర్‌ఎస్‌ఎఫ్ విలీనానికి కసరత్తులు మొదలవడంతోనే ఒక్కసారిగా హింసాకాండ చెలరేగింది. శక్తివంతంగా మారుతున్న ఆర్‌ఎస్‌ఎఫ్ మరింత శక్తివంతం కావడం ప్రస్తుత అధ్యక్షుడికి ఎంతమాత్రం ఇష్టంలేదు. 2013లో ఆవిర్భవించిన ఈవిభాగం డార్ఫర్‌లో తిరుగుబాటుదారులతో క్రూరంగాపోరాడి అప్రతిష్టపాలైన జాంజవీడ్ మిలీషియా మూలాలు ఆర్‌ఎస్‌ఎఫ్‌లో ఉన్నాయని ఇప్పటికీ ప్రస్తుత సైనిక అధికారులు విశ్వసిస్తారు. ఆర్‌ఎస్‌ఎఫ్‌ను శక్తిగా మార్చడంలో జనరల్ డగాలో విశేషకృషిచేసారు. యెమెన్, లిబియా వివాదాల్లోను జోక్యంచేసుకోవడం, సూడాన్‌లోని కొన్ని బంగారుగనులపై ఆధిపత్యం సాధించడంతో ఇపుడు ఆర్‌ఎస్‌ఎఫ్ తిరుగులేని శక్తిగా ఎదిగింది. అయితే సంస్థపై మానవ హక్కుల ఉల్లంఘనకు కూడా పాల్పడుతున్నదన్న ఆరోపణలున్నాయి. 2019లో 120మంది ఆందోళనకారులను సామూహికంగా హత్యచేసిందన్న అభియోగాలు ఈ ఆరెస్సెఫ్ ఎదుర్కొంటోంది. ఈ విభాగం సైన్యంలో విలీనమైతే తప్ప దేశరక్షణ, జాతీయభద్రతకు ముప్పు తప్పదని అక్కడి ప్రభుత్వపాలకులు పేర్కొంటున్నారు. సూడాన్‌కు సుదీర్ఘకాలంపాటు అధ్యక్షుడిగాపనిచేసిన ఒమర్ ఆల్ బషీర్ పదవినుంచి వైదొలిగిన తర్వాత ఈ ఉద్రిక్తతలు మరింతగాపెరిగాయి.బషీర్‌ను పదవి నుంచి దించేసేందుకు ఆనాడు సూడాన్‌లో సైన్యం తిరుగుబాటుచేసింది.ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సూడాన్‌ప్రజలు డిమాండ్‌చేస్తూ వస్తున్నారు. అత్యంత పాశవికంగా ఉద్యమకారులను అణిచివేస్తున్నారు. ఓవైపు సైన్యం,మరోవైపు ఈ ఆరెస్సెఫ్ రెండూ కూడా తమవంతు కృషిచేసాయి. ఇపుడు ఆధిపత్యం కోసం ఈ రెండు విభాగాలమధ్య ఏర్పడిన అగాథంతో వచ్చిన హింసాకాండ ప్రజల మానప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది.తిరుగుబాటుతో 2021 అక్టోబరులో వచ్చిన ప్రభుత్వం తిరుగుబాటుతో కుప్పకూలింది. ఆ తర్వాతనుంచి జనరల్‌బుర్హాన్,జనరల్ డగాలోల మధ్య ఆధిపత్యపోరు తీవ్రతరమైంది. ఇద్దరిమధ్య సయోధ్య కుదర్చాలన్న ప్రయత్నాలకుకూడా గండిపడింది.సయోధ్యకు యత్నించిన దౌత్యవేత్తలే అయోమయంలో పడిపోయారు.పైగా ఇపుడుతాజాఘర్షణల్లో 400 మంది చనిపోగా మరో 3500మందికిపైగా తీవ్ర గాయాల పాలయ్యారు.సూడాన్‌లో జరుగుతున్న యుద్ధంగల్ఫ్ దేశాలతోపాటు ఇతర ఆఫ్రికాదేశాలకుసైతం ముప్పుగా అంతర్జాతీయ రాజకీయ పరిశీలకులుపేర్కొంటున్నారు. ఇపుడు ఆర్‌ఎస్‌ఎఫ్ కీలకమా? లేక సూడాన్ మిలిటరీ ముఖ్యమా అన్నఅంశాన్ని పక్కనపెడితే 4.57 కోట్ల జనాభా ఉన్న ఈదేశం ఇపుడు రాజకీయ అస్థిరతకే కాకుండా ఆర్థికసుస్థిరతను కూడా కోల్పోతోంది. మధ్య ఆఫ్రికా రిబిప్లక్,ఛాద్, ఈజిప్టు, ఎరిత్రియా,ఇథియోపియా, లిబియా దేశాల సరిహద్దు తోఉన్న ఈదేశం ఇపుడుపూర్తిగా అస్థిరతకు లోనుకావడం పొరుగుదేశాలపై ఎక్కువప్రభావం పడుతుందని ఆందోళన చెందుతున్నారు.వీటికితోడు హెమిడ్తిపై అనేకఅవినీతి ఆరోపణలుకూడా ఉన్నాయి. సూడాన్‌లో ఉన్న బంగారపు గనులనుంచి భారీమొత్తంలో అక్రమపద్ధతుల్లో బంగారం ఎగుమతులుచేసుకుని భారీసంపదను కూడబెట్టారన్న ఆరోపణలున్నాయి.అధికారిక డిప్యూటీగా సుదీర్ఘకాలంకొనసాగుతున్న ఈతడుసూడాన్ పాలనామండలి అధ్యక్షుడిగా రావాలన్న ధృఢసంకల్పంకూడా తోడవడంతో ప్రస్తుత అధ్యక్ష, డిప్యూటీల మధ్యపోరునడుస్తోంది.ఈపోరులో దేశప్రజలు సమిధల వుతుండటం ఆందోళనకలిగించే అంశం.ఈపోరుపై ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయసంస్థలు తక్షణ జోక్యంచేసుకోవాలి.పరిస్థితిని పునఃసమీక్షచేసిఇరువర్గాల మధ్యసయోధ్య కుదర్చని పక్షంలో రాజకీయంగాను మరింత సంక్షోభం ఎదుర్కొనడంతోపాటు దేశంలోవిధ్వంసకాండ మరింత పెరిగిపోతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●



సూడాన్

# వర్గ ఉద్యమాలే కులవివక్షకు అడ్డుకట్ట!

**బొల్లిముంత సాంబశివరావు**

కుల సమస్యపై అనేకమంది అనేక రకాలుగా మాట్లాడుతున్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ వైఖరిపై అనేక అవాస్తవమైన విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి సందర్భంలో కులవ్యవస్థ పునాది కమిటీ, కులవ్యవస్థకు అడ్డుకట్ట ఎలా జరుగుతుంది అన్నది అవగాహన చేసుకుందాం. కులవివక్షత, అంటరానితనం,కుల అణచివేత ఇప్పుడే కనుగొన్నట్లు కొందరు భావిస్తున్నారు. కులసమస్య పరిష్కారం కాకుండా దేశంలో సమస్యలు పరిష్కారం కావని, ముందుగా కుల వ్యతిరేకత పోరాటాలు చేయాలని, ఆ తర్వాత మాత్రమే వర్గపోరాటాలు చేయాలని కొందరు మార్క్సిజానికి, అంబేద్కరిజాన్ని జోడిస్తేనే నేటి వ్యవస్థ మార్పు సాధ్యమవుతుందని మరికొందరు, దానికి అనుగుణంగానే లాల్, నీల్ జెండాలు ఐక్యం కావాలని చెబుతున్నారు. అసలు కులాల ఏర్పాటుకు ఆర్థిక అసమానతలు ఎలా దోహదం చేశాయి అన్న విషయాలను గుర్తించడంలో కొన్ని కమ్యూనిస్టు శ్రేణులు, కులపోరాటవాదులు విఫలమవుతున్నారు. అసలు కులాల ఏర్పాటుకు దారితీసిన ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులు ఏమిటన్నది పరిశీలన చేయడం చాలాఅవసరం. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత సమాజంలో కులం ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది. ఆదిమ సమాజం చివరి దశ ముందువర్గాలు, వర్ణాలు, కులాలు లేని పరిస్థితుల్లో వర్ణవిభజన, కుల విభజనకు దారితీసిన పరిస్థితులు ఏమిటి?ఆ కాలంలో ఆర్యులు సింధు నది పరివాహక ప్రాంతమైన పంజాబ్‌లో ప్రవేశించి తూర్పు గంగానది మైదాన ప్రాంతపు వైపు వచ్చారు. మొదట వీరు దేశదిమ్మర్లుగా ఉన్నారు.అప్పటికే ఆ ప్రాంతంలో ద్రవిడ తెగలున్నాయి. భూప్రాంతాల ఆధిపత్యం కొరకు ఆర్యులు,ద్రావిడుల మధ్య యుద్ధాలు జరిగాయి.యుద్ధాలలో గెలిచిన తెగ ఓడిపోయిన తెగప్రజలను మొదట చంపివేశారు.ఆ తర్వాత యుద్ధంలో ఓడిపోయిన ద్రావిడులను బానిసలుగా చేసుకున్న ఆర్యులు వారిని ఊరికి దూరంగా ఉంచారు. వారిని అంటరానివారిగా చూశారు. నిప్పు కనిపెట్టడం, వ్యవసాయం నేర్చుకోవడంతో తమ బానిసలుగా ఉన్నవారి చేత వ్యవసాయం చేయించి ఆర్యులు అదనపు ఉత్పత్తిని పొందారు. ఆవిధంగా శ్రమదోపిడీ ప్రారంభమై బానిస యజమానిగా, బానిస సమాజానికి పునాది ఏర్పడింది.వ్యవసాయం స్థిరమైన వృత్తిగా ఏర్పడటం, ఉత్పత్తిపెరగడంతో తెగలమధ్య యుద్ధాలు తీవ్రమైనాయి.సమాజం యుద్ధం చేసేవాళ్లుగా విభజింపబడింది. గణపతి యుద్ధ నాయకుడు అయ్యాడు.గణవ్యవస్థ విచ్ఛిన్న దశలో తనకు తాను రాజుగా గణపతి ప్రకటించుకున్నాడు. క్రమంగా బానిస సమాజం ఏర్పడింది. బానిస సమాజ ఏర్పాటుకు భూమి కోసం యుద్ధాలు కారణం అయ్యాయి. బానిస సమాజంలో వర్ణవిభజన జరిగింది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులుగా సమాజం విభజించబడింది. హిమాలయ పర్వతప్రాంతంలో అనేక తెగలకు చెందిన పర్వత ప్రాంతవాసులను నిషాదులుగా పిలిచేవారు. వర్ణ వ్యవస్థకు బయట ఉన్నవీరిని, వీరి ప్రాంతాలను కూడా ఆర్యులు ఆక్రమించుకుని తమ సేవకులుగా చేసుకుని పంచములుగాస్థానం కల్పించారు. సమాజంలో తమస్థానాలను సుస్థిరం చేసుకోవడానికి పురోహితవర్గం, యుద్ధవీరుల వర్గం ఐక్యం అయ్యారు. రాజుని దేవుడుగా పురోహితవర్గం అభివర్ణిస్తే, పురోహితున్ని పవిత్రుడిగా రాజు పేర్కొన్నారు. వర్ణ విభజనకు ఆర్థిక అంశాలే పునాదిగా ఉన్నాయి. రాజు భూమికి అధిపతిగా ఉన్నారు. బ్రాహ్మణుడు సమాజం చేత గౌరవం పొంది అన్నిటినీ పొందాడు. వైశ్యుడు వ్యాపారం ద్వారా డబ్బు సంపాదించాడు. సమాజానికి అవసరం అయిన ఉత్పత్తులు సృష్టించే శూద్రులకు మాత్రం వాటిపై హక్కు ఉండదు.ఆర్థికంగా సంపన్నులై,అపార పశుసంపద కలిగిన వారికి మాత్రం వైశ్యులలో స్థానం కల్పించారు. దీన్ని గమనిస్తే ఆర్థిక అవసరాల ప్రాముఖ్యంగా ఏర్పడినదే వర్ణవ్యవస్థ. వర్ణవిభజన వ్యవస్థను పరిరక్షించడానికి కట్టుదిట్టమైన అణచివేత, మతపరమైన విధానాలు ప్రవేశపెట్టారు. వర్ణవిభజనను వ్యతిరేకిస్తే కఠినమైన శిక్షలు తప్పవని, మరో జన్మలో కూడా నీచంగా జన్మిస్తారని నరకం తప్పదని శూద్రవర్గాన్ని భయపెట్టారు. బానిస సమాజంలో ఏర్పడిన వర్ణవిభజన దాని నుంచి వృత్తిపరమైన విభజన జరగగా, ఆ వ్యవస్థ చివరి దశలో శూద్ర వర్ణానికి చెందిన కొన్ని శాఖలు ఫ్యూడల్ సమాజంలో భూమి కాపలాదారులుగా, అజమాయిషీదారులుగా మారారు. ఈ వృత్తిదారుల నుంచే కాపు, కమ్మ, రెడ్డి, రాజు,ఎస్సీ కులాలుగా ఏర్పడ్డాయి.కుల విభజనను ఫ్యూడల్



వర్గం ఆమోదించింది.కమ్మ,రెడ్డి, కాపు, క్షత్రియ కులాలుక్రమంగా భూమిని, ఉత్పత్తి పరికరాలను తమ ఆధీనంలోకి తెచ్చుకుని ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధి చెంది శూద్రవర్గంలో అగ్రకులాలుగా మారారు. నేడు అగ్రవర్ణాల కన్నా ఈ కులాలకు చెందిన వారు ఆర్థికంగా,రాజకీయంగా పట్టుసాధించి రాష్ట్రంలో పాలక వర్గాలుగా మారారు. ఈ అగ్రకులాల్లో కూడా కమ్మ,రెడ్డి, కులాల ఆధిపత్యం ఎక్కువగా ఉంది. ఇందుకు ఆర్థిక సంబంధాలేకారణం. ఈ పరిణామక్రమాన్ని గమనిస్తే వర్ణవిభజన నుంచి ఫ్యూడల్ సమాజంలో కులవ్యవస్థ ఏర్పాటు జరిగిందనే వాస్తవం వెల్లడవుతున్నది. అగ్రవర్ణాలు, శూద్రవర్ణ ప్రజలను ఊరికి దూరంగా పెట్టినట్టే ఎస్సీ కులాలను అగ్రకులాల వారు ఊరికి దూరంగా ఉంచారు. కొంతభూమి, పశువులు, వృత్తిపరికరాలు కలిగిన యాదవ, గౌడ,చాకలి, మంగలి కులాలను గ్రామంలోనే ఉండనిచ్చారు. కుల దొంతరను ఫ్యూడల్ వర్గం ప్రోత్సహిస్తూ తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ ఉన్నది. కులవ్యవస్థకు, కుల అణచివేతకు చారిత్రక కారణాలను విస్మరించి భూస్వామ్య వర్గ, పాలకవర్గాల ప్రయోజనాలకు అనుకూలమైన విధంగా కుల సమస్యపై ప్రచారం చేస్తూ భారత కమ్యూనిస్టు ఉద్యమంపై కొందరు విషపూరిత ప్రచారం చేస్తున్నారు. కుల వ్యతిరేక పోరాట అవగాహనలో అంబేద్కర్ ఆలోచనకు, ఉమ్మడికమ్యూనిస్టు పార్టీ ఆలోచన, మధ్య కుదరని అంశాలు చాలాఉన్నాయి. అంబేద్కర్‌ల కుల వ్యత్యాసాలకు, కులవివక్షకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. దాన్ని అందరూ అంగీకరిస్తారు.ఈ విషయంలో విభేదాలు లేవు. కుల వివక్ష,కుల అణచివేత ఎలా తొలుగుతుంది అన్ని విషయంలో కమ్యూనిస్టులకు అంబేద్కర్‌కు మధ్య విభేదం ఉంది. కులవ్యవస్థ ఫ్యూడల్ సమాజం సృష్టిని, కుల అణచివేతకు అదే కారణమని, ఫూడ్యల్ వ్యవస్థను కూలద్రోయడం ద్వారానే కుల వివక్షపోతుందని అంబేద్కర్ గుర్తించలేదు అందుకే భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయలేదు. కుల వివక్ష వ్యతిరేక పోరాటాలకే ఆయన పరిమితమైనారు. కమ్యూనిస్టు పార్టీ అర్ధఫ్యూడల్ వ్యవస్థే. కులాల ఏర్పాటుకు కారణమని, ఆ వ్యవస్థను కూలద్రోయటం ద్వారానే కుల అణచివేతను, వివక్షను ఆపగలమని చెప్పి,అందుకు భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటాలు చేపట్టింది. తెలంగాణ రైతాంగసాయుధ పోరాటంలో కులాలను విస్మరించి గ్రామీణపేదలు అందరూ ఐక్యమై నైజాం నవాబుకి, జమీందార్లకు వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టి, పది లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసుకుని ఫ్యూడల్ వర్గాలు పట్నాలకు పరుగులు పెట్టేలా చేసి, అన్నివర్గాల పేదలు తలఎత్తుకు తిరిగేలా చేసిన వర్గ పోరాటాల ద్వారానే కులసమస్యకు పరిష్కారంఉందనే వాస్తవం వెల్లడించింది. ఇలాంటిపోరాటాలు జరిగిన ప్రాంతాలో పేదల మధ్య కులఅంతరాలు తగ్గాయి. కొన్ని ప్రాంతాల్లో దళితుల్లో ఏర్పడిన రాజకీయ చైతన్యం వర్గ ఉద్యమాల ద్వారా వచ్చిందే. భారత సామాజిక వ్యవస్థ అర్ధవలస, అర్ధఫ్యూడల్ వ్యవస్థ గ్రామీణప్రాంతంలో నేటికీ ఫ్యూడల్ సంబంధాలు బలంగా ఉన్నాయి.వివక్షకు ఎక్కువగా గురవుతున్నది ఇక్కడే. పాలకవర్గాలు కుల వైరుధ్యాలను పెంచుతూ నేటి వ్యవస్థను కాపాడుతూ వస్తున్నారు. అందువలన అర్ధఫ్యూడల్ వ్యవస్థను కూలదోసి దున్నేవానికే భూమి సాధించుకున్నప్పుడే కుల వివక్షత ఆగుతుంది. అంబేద్కర్‌వాదులుగా ప్రచారం చేసుకునే కొందరు కుల పోరాటాన్ని ముందుకు తెస్తున్నారు. దీని అర్థం అగ్రకులాల, దళిత కులాల మధ్య జరిగే పోరాటంలో ఎవరో ఒకరు విజయం సాధించాలి. ఇది పరస్పర మారణకాండకు దారితీస్తుంది. ఇది కుల సమస్యకు పరిష్కారమే కాదు.అంబేద్కర్ ఇలాంటి కుల పోరాటం చేయాలని చెప్పలేదు.లాల్, నీల్ జెండాలు ఐక్యంకావాలనే నినాదం కొందరు ముందుకు తెచ్చారు. ఇందులో సిపిఐ, సిపియం పార్టీలు గొంతు కలపటమే ఆశ్చర్యంగా ఉంది.కుల సమస్యతోపాటు దేశ సమస్యలు పరిష్కారం కావాలంటే మార్క్సిజానికి,అంబేద్కరిజాన్ని జత చేయాలని,అందుకు లాల్,నీల్ శక్తులు ఐక్యం కావాలంటున్నారు. మార్క్సిజం, అంబేద్కరిజం పరస్పర విరుద్ధమైన సిద్ధాంతాలు. భావపరంగా వీటి మధ్య ఐక్యత సాధ్యంకాదు. వ్యవస్థ వ్యతిరేక పోరాటంలో కలిసివచ్చే శక్తులతో కమ్యూనిస్టుపార్టీ ఐక్య సంఘటన నిర్మిస్తుంది.ఇందులో నీల్‌శక్తులు కూడా భాగస్వామ్యం కావచ్చు. ఐక్యతకు,ఐక్యకార్యాచరణకు మధ్య తేడాఇది. దీనికి సిపిఐ, సిపిఐ(యం) పార్టీ ఏమి చెబుతాయి. లాల్, నీల్ ఐక్యత అంటే మార్క్సిజం సిద్ధాంతం ఒక్కటే.దేశ సమస్యలకు, కుల సమస్యకు పరిష్కారం కాదనిచెప్పటమే కదా! అంటే మార్క్సిజం సిద్ధాంతంపై సిపిఐ, సిపియం పార్టీలకు పూర్తివిశ్వాసం లేకపోవటమే కదా. సరైనదిశలో వర్గపోరాటాలు జరిగినప్పుడు కులసమస్యపై మార్క్సిస్టు వ్యతిరేక ధోరణులు ముందుకు రాలేదు.వర్గపోరాటాల నుండి కమ్యూనిస్టు పార్టీ దూరంకావడం వలనే కుల సమస్యపై కమ్యూనిస్టు వ్యతిరేక ధోరణులు ముందుకు వస్తున్నాయి.ఈ ధోరణులకు అడ్డుకట్ట వేయాలంటే వర్గఉద్యమ నిర్మాణం జరగాలి. ●

# గుజరాత్‌లో ఆప్‌నేత యువరాజ్‌సింగ్ జడేజా అరెస్టు

**అహ్మాదాబాద్, ఏప్రిల్ 22:** గుజరాత్‌పోలీసులు పేపర్‌లీక్ కుంభకోణానికి సంబంధించి ఆప్ నాయకుడు యువరాజ్‌సింగ్ జడేజాను అరెస్టుచేసారు. ఉద్యోగని యామకాల పరీక్షల్లో డమ్మీ అభ్యర్థులను పంపించి పరీక్షలు కొనసాగించేందుకు యత్నించాడన్న ఆరోపణలపై జడేజా కోటిరూపాయలు ముడుపులు స్వీకరించాడన్న ఆరోప ణలపై ఆయన్ను గుజరాత్ పోలీసులు అరెస్టుచేసారు.



జడేజా గతంలో అనేక ప్రశ్నాపత్రాల కుంభకోణాలను బట్ట బయలుచేసారు. రాష్ట్రప్రభుత్వం ఆధ్వ ర్యంలో నిర్వహించే పరీక్షల్లో జరిగే లోపాలు, అవకతవకలు, అవినీతిని బట్టబయలుచేసారు. ఉద్యోగ నియామకాల్లోను, అందుకు సంబంధించి నిర్వహించేపరీక్షల్లో జరిగే మొత్తం అవినీతి తంతును ఆయన ప్రశ్నించినందుకే అరెస్టుచేసారని ఆయన సన్నిహితులు ప్రత్యారోపణలుచేసారు. డమ్మీ అభ్యర్థులను నియమించి పరీక్షలు రాయించే నియామక పరీక్షల్లో అవకతవకలను బయటపెట్టకుండా ఉండేందుకు యువరాజ్‌సింగ్ జడేజా కోటిరూపాయలు ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. భావనగర్‌జిల్లాలో జరిగిన ప్రభుత్వ నియామకాలపరీక్షలు, బోర్డు పరీక్షలకు సంబంధించి ఆప్‌నేత ఈ ముడుపులు స్వీకరించినట్లు పోలీసులు చెపుతున్నారు. జడేజాతోపాటు ఆయన ఇద్దరు బావమరుదులు, మరో ముగ్గురిని కూడా ఈకేసులో నిందితులుగా నమోదుచేసారు. పరీక్షల్లో డమ్మీ అభ్యర్థులను పంపించి రాయించేందుకు వీలుగా పెద్ద ఎత్తున కుంభకోణాలుజరిగాయి. డమ్మీ అభ్యర్థులకుసైతం 25 వేల చొప్పున ఇచ్చినట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు.

# వచ్చే యేడాది గగన్‌యాన్ ప్రయోగం

## - అంతకుముందు మానవ సహిత గగన్‌యాన్
## - రీయూజబుల్ పరిశోధనలతో రాకెట్ నిర్మాణాలు
## మరింత తేలిక : ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్



**శ్రీహరి కోట (తడ), ఏప్రిల్ 22 ప్రభాత వార్త** అంత రిక్ష ప్రయో గాలు ఎక్కువ సంఖ్యలో చేపట్టడానికి రీయూ జబుల్ పరిశోధనలు ఉపయోగకరంగా ఉన్నాయని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం ఆయన పిఎస్ఎల్వి సి-55 రాకెట్ ప్రయోగ విజయం తర్వాత మీడియా సెంటర్‌లో మాట్లాడారు. ఇటీవల బెంగళూరు సమీపంలో హెలికాప్టర్ ప్రయోగం రీయూజబుల్ రాకెట్ల తయారీకి ఊతమిచ్చిందన్నారు. అంతరిక్షం నుంచి క్షేమంగా వ్యోమగాములు దిగి రావడానికి కూడా ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. ఇస్రోతో పాటు ఎన్ఎస్ఐఎల్ పరస్పర అవగాహనతో రీయూజబుల్ రాకెట్ల నిర్మాణం జోరందుకుంటుందని ఛైర్మన్ చెప్పారు. శనివారం నాటి ప్రయోగం పూర్తిస్థాయిలో విజయవంతం కావడం వల్ల సింగపూర్ దేశానికి చెందిన శాటిలైట్లను అంతరిక్షంలో ప్రవేశపెట్టామని చెప్పారు. నాలుగవ దశలో అమర్చిన ఉపకరణాలు కూడా త్వరలోనే భూకేంద్రాలకు సహకరిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్ ప్రయోగాల గురించి ఆయన మాట్లాడుతూ గగన్‌యాన్‌కు సంబంధించి విస్తృతమైన పరిశోధనలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ఏడాది జూన్‌లో శ్రీహరికోట నుంచి గగన్‌యాన్ పరీక్షలకు సంబంధించిన ఒక ప్రయోగం ఉంటుందన్నారు. అనంతరం మనుషులు లేకుండా మానవ రహిత ఉపగ్రహ ప్రయోగం కూడా గగన్‌యాన్‌కు ముందు చేపడతామన్నారు. 2024లో వ్యోమగాములతో పాటు గగన్‌యాన్ ఖచ్చితంగా ప్రయోగిస్తామని, భారత భారీ రాకెట్ ఎల్వీఎం3 ద్వారా ఈ ప్రయోగం ఉంటుందని చెప్పారు. త్వరలోనే సూర్య పరిశోధనలకు ఆదిత్య ఎల్1, చంద్ర పరిశోధనలకు చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగాలతో పాటు జిఎస్ఎల్వి రాకెట్ ద్వారా నావిగేషన్ సేవల కోసం నావిక్ ఉపగ్రహం ప్రయోగిస్తున్నామన్నారు. ఈ ఉపగ్రహ ప్రయోగం తర్వాత సెల్‌ఫోన్లకు మార్గం చూపించే సాంకేతిక పరిజ్ఞానం మరింత అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో పలు పిఎస్ఎల్వీలు, ఎస్ఎస్ఎల్వీలు షార్ నుంచి షార్ నుంచి ప్రయోగిస్తామని చెప్పారు. ఈ ప్రయోగాలతో పాటు తమిళనాడులోని కులశేఖర పట్టణంలో చిన్న రాకెట్ల ప్రయోగాలకు రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని సిద్ధం చేసుకుంటామని సోమనాథ్ తెలిపారు. ఎన్ఎస్ఐఎల్ సిఎండి డి.రాధాకృష్ణన్ మాట్లాడుతూ సింగపూర్ శాటిలైట్ల ప్రయోగం విజయవంతం కావడానికి సహకరించిన ఇస్రోకు కృతజ్ఞతలు తెలిపారు. ఇస్రో ఇస్తున్న సహకారాన్ని ఆయన కొనియాడారు. భవిష్యత్‌లో మరిన్ని కమర్షియల్ ఉపగ్రహ ప్రయోగాలను కూడా చేపడతామని పేర్కొన్నారు. మిషన్ డైరెక్టర్ ఎస్ఆర్ బిజు తన ప్రసంగంలో తమ కలలకు రెక్కలొస్తున్నాయని, అందరూ కలిసి సమష్టిగా పనిచేస్తూ భిన్నత్వంలో ఏకత్వం సిద్ధాంతాన్ని నిరూపిస్తున్నామని చెప్పారు. ఈ రాకెట్ ప్రయోగంలో శ్రీహరికోటలోని శాస్త్రవేత్తలు సహకరించిన విధానానికి ఆయన ఎంతో సంతోషం ప్రకటించారు. ముఖ్యంగా నూతనంగా నిర్మించిన పిఎస్ఎల్వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి భవనంలో చకచకా పనులు పూర్తి చేయడానికి షార్ అధికారి ఆర్.వెంకటరామన్, ఇతర శాస్త్రవేత్తలు సహకరించినట్లు చెప్పారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ వి.నారాయణన్, యుఆర్ఎస్‌సి డైరెక్టర్ ఎం.శంకరన్, ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. శనివారం మిట్టమధ్యాహ్నం పిఎస్ఎల్వి సి-55 రాకెట్ ప్రయోగం జరిగిన నేపథ్యంలో ఎండ వేడికి సందర్శకులు అల్లాడిపోయారు.

షార్‌లోని విజిటర్స్ గ్యాలరీ గతంలోలాగా మరీ క్రిక్కిరిసిపోలేదు. ఎండ దెబ్బకు ఈ సారి సందర్శకుల సంఖ్య తక్కువైనప్పటికీ పలుచోట్ల షామియానాలు వేశారు. గొడుగుల నీడలో రాకెట్ ప్రయోగాన్ని వీక్షించారు. రాకెట్ ప్రయోగాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రీహరికోటలో శనివారం అడుగడుగునా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒకవైపు సందర్శకులకు అవకాశాలు కల్పిస్తూనే మరోవైపు షార్ యాజమాన్యం భద్రతపై కూడా దృష్టి పెట్టింది. గత రెండు ప్రయోగాల తర్వాత ఇస్రో ఛైర్మన్ మీడియా సమావేశంలో మాట్లాడారు.

# పదిలక్షలకుపైగా భారతీయులకు వీసాలు

## అమెరికా విదేశాంగప్రతినిధి డొనాల్డ్ లూ

**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** భారతీయులకు ఈ ఏడాది అమెరికా సుమారు పదిలక్షలకుపైగా వీసాలు మంజూరుచేసేందుకు నిర్ణయించింది. బైడెన్ యంత్రాంగం భారతీయుల్లో మేధావులను, ప్రతిభావంతులకు పెద్దపీట వేస్తోంది. వీటిలో అత్యధికంగా విద్యార్థులకు మంజూరుచేసే వీసాలు కూడా అధికంగా ఉన్నాయి. అమెరికా విదేశాంగశాఖ అసిస్టెంట్ సెక్రటరీ దక్షిణ, మధ్య ఆసియా విభాగాలకు



ప్రతినిధి అయిన డొనాల్డ్ లు కూడా ఇటీవలే ఈ విషయాన్ని స్పష్టంచేసారు. వర్క్ వీసాలకు ఎక్కువప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. హెచ్‌వన్‌బి, ఎల్ వీసాలు ఎక్కువ ఇస్తామని చెప్పారు. ఐటి వృత్తినిపుణులు భారత్‌నుంచి అమెరికాకు కోరుతున్న వీసాల్లో ఇవే అధికంగా ఉన్నాయి. హెచ్‌వన్‌బి వీసాలతో అమెరికా కంపెనీలు విదేశీ ఉద్యోగులను నియమించుకునేందుకు ఆస్కారం కలుగుతోంది. అయితే వీరిని కేవలం ప్రత్యేకవిభాగాల్లో నైపుణ్యం ఉన్నవారికి మాత్రమే వర్తింపచేస్తారు. టెక్నాలజీపరంగా నిపుణులైనవారికి హెచ్‌వన్‌బితో ద్వారాలు తెరుస్తున్నారు. భారత్;చైనా వంటి దేశాలనుంచి వేలాదిమందిని ఎక్కువగా అమెరికా కంపెనీలు ప్రాధాన్యతనిస్తున్నాయి. ఈ ఏడాదికూడా పదిలక్షలకుపైగా వీసాలను ప్రాసెస్‌చేస్తున్నట్లు అమెరికా వలసల విభాగం అధికారులు చెపుతున్నారు. ఎక్కువగా వలసవీసాలు, విద్యార్థి వీసాలే ఉన్నాయని లూ వెల్లడించారు. మొత్తం అన్ని స్టూడెంట్ వీసాలను ఈ వేసవిలోనే క్లియర్‌చేస్తామని ఆయన చెప్పారు. మొదటిసారి వీసా అభ్యర్థులకు సుదీర్ఘకాలం వేచి ఉండాల్సి న పరిస్థితి వస్తోంది. బివన్ (బిజినెస్)బి2 టూరిస్టు కేటగిరీల్లో కూడా వెయిటింగ్‌పీరియడ్ పెరుగుతోంది. అమెరికాకు వస్తున్న విదేశీ విద్యార్థుల్లో సంఖ్యాపరంగా భారత్‌నుంచి ఎక్కువమంది ఉన్నారు. భారత్ రెండోస్థానంలో ఉంది. అలాగే ప్రస్తుతం హెచ్1బి, ఎల్ కేటగిరీ వీసాలనుకూడా క్లియర్‌చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ వీసాలు 60 రోజులకు మించని కాలవ్యవధిలో క్లియర్ అవుతున్నాయి. అలాగే అమెరికాలో కూడా దేశీయ వీసా రెన్యువల్ దరఖాస్తులను సత్వరమే క్లియర్‌చేస్తున్నామని, వీరంతా కూడా స్వయంగా హాజరు కావాల్సి న అవసరాన్ని కూడా తగ్గిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ససుమారు లక్షమందికిపైగా అమెరికన్లు భారత్‌లోనివసిస్తున్నారని, భారత్ అమెరికాలమధ్య దౌత్యబంధం, వాణిజ్య పరస్పర మైత్రీబంధం మరింత పటిష్టంగా ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఈసందర్భంగా లూ మాట్లాడుతూ తనకు భారత్‌లో కూడా ఎంతోమంది స్నేహితులున్నారని, ప్రవాసభారతీయులతో తనకు మంచి సంబంధాలున్నాయన్నారు.



# వెయ్యికి పైగా యుద్ధఖైదీలతో మునిగిన నౌక

## 81 యేళ్లకు ఆచూకీ లభ్యం!

**టోక్యో, ఏప్రిల్ 22:** రెండో ప్రపంచ యుద్ధ సమయంలో వెయ్యికి పైగా యుద్ధ ఖైదీలను తరలిస్తుండగా మునిగిపోయిన ఓ జపాన్ నౌక ఆచూకీ ఎట్టకేలకు లభ్యమైంది. ఫిలిప్పీన్స్‌లోని లుజోన్ ద్వీప తీరంలో దక్షిణ చైనా సముద్రంలో 4 వేలకు పైగా మీటర్ల లోతులో ఎస్ఎస్ మాంటెవీడియో మారు నౌక ఆచూకీ లభించినట్లు ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ వెల్లడించారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఆస్ట్రేలియా సమీపంలోని పపువా న్యూగినియాలో పట్టుబడిన వెయ్యికిపైగా యుద్ధఖైదీలు, పౌరులతో కూడిన ఓ జపాన్ నౌక 1942 జూన్ 22న అప్పటి జపాన్‌అక్రమిత హైనాన్ ద్వీపానికి బయల్దేరింది. అయితే మిత్రరాజ్యాలకు చెందిన పౌరులను తీసుకెళ్తోందన్న విషయం తెలియని ఓ అమెరికా జలాంతర్గామి జులై 1న దాడి చేయడంతో ఈ నౌకమునిగిపోయింది. ఈ ఘటనలో 979 మంది ఆస్ట్రేలియాతో సహా 14 దేశాలకు మొత్తం 1080 మంది జలసమాధి అయ్యారు. ఆస్ట్రేలియా సముద్ర చరిత్రలో అత్యంత విషాదకరమైన ఘటన ఇది. ఈ క్రమంలోనే మునిగిపోయిన ఈ నౌక ఆచూకీని కనుగొనాలనే డిమాండ్ మొదలైంది. ఆస్ట్రేలియా రక్షణశాఖ, పురావస్తు విభాగం, సైలెంట్ వరల్డ్ ఫౌండేషన్‌లు కలిసి నెదర్లాండ్‌కు చెందిన సముద్ర సర్వే సంస్థ ఫుగ్రో సాయంతో ప్రత్యేక మిషన్‌ను నిర్వహించాయి. అత్యాధునిక పరికరాలు వినియోగించాయి. ఎట్టకేలకు ప్రమాదం జరిగిన 81 యేళ్ల తరువాత దక్షిణ చైనా సముద్ర గర్భంలో నౌక ఆచూకీ లభ్యమైంది. దేశ సేవ చేసిన వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామన్న తమ నిబద్ధతను ఇది చాటుతుందని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ పేర్కొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 12,183, మృతులు 32

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,81,877

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 12,183కేసులు నమోదయ్యాయి. మృతి 32 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,81,877కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,72,256మంది కోలుకోగా 66,170మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుత న్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,258కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,60,499కి చేరగా, 80,06,032మంది వరకు కోలుకున్నారు. 1,48,497మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,80,553కి చేరింది. అందులో 67,90,669మంది కోలుకున్నారు. 71,741 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,84,088కి చేరింది.అందులో 40,41,677 మంది కోలుకున్నారు.

# మోడీ పర్యటన వేళ

## ఆత్మాహుతి దాడి బెదిరింపులు

## కేరళలో హైఅలర్ట్

**తిరువనంతపురం, ఏప్రిల్ 22:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ కేరళ పర్యటనకు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేఇపంది. ప్రధాని పర్యటన సమయంలో ఆత్మాహుతి దాడులు జరుపుతామంటూ ఓ బెదిరింపు లేఖ రావడంతో



కేరళ పోలీసులు అప్రమత్త మయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయానికి గతవారం ఈ బెదిరింపు లేఖ రాగా ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడం గమనార్హం. మోడీ కోచి పర్యటనలో ఆత్మాహుతి దాడులు చేస్తామంటూ ఆ లేఖలో బెదిరించారు. దీంతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్ ఆ లేఖను అదనపు డైరెక్టర్ జనరల్ టికె వినోద్‌కుమార్‌కు అందించారు. దీంతో ఇంటెలిజెన్స్ విభాగం దర్యాప్తు చేపట్టింది. అయితే ప్రధాని మోడీ పర్యటన సమయంలో భద్రతా ప్రొటోకాల్స్‌పై ఎడిజిపి జారీ చేసిన ఉత్తర్వులు మీడియాకు లీక్ అవడంతో ఈ లేఖ విషయం బయటకొచ్చింది. ఈ బెదిరింపు లేఖపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రాష్ట్రంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు ఎడిజిపి జారీ చేసిన ఉత్తర్వులు మీడియాకు లీక్ అవడం కూడా వివాదాస్పదమైంది. దీనిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మురళీధరన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లేఖ నేపథ్యంలో ప్రధాని కేరళ పర్యటనపై అనిశ్చితి నెలకొంది. అయితే షెడ్యూల్ ప్రకారమే అన్ని కార్యక్రమాలు ఉంటాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రన్ వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం ప్రధాని మోడీ ఏప్రిల్ 24 కేరళకు రానున్నారు. కోచిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం తిరువనంతపురం చేరుకుంటారు. అక్కడ రాష్ట్ర తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను మోడీ జెండా ఊపి ప్రారంభించనున్నారు.


# బెంగాల్‌లో మళ్లీ ప్రజ్వరిల్లిన హింస

## యువతి హత్యాచారంపై ఆగ్రహించిన గ్రామస్తులు

**కోల్‌కత్తా, ఏప్రిల్ 22:** పశ్చిమబెంగాల్‌లో మళ్లీ హింసప్రజ్వరిల్లింది. కాలియాగంజ్‌ప్రాంతంలో ఒక యువతిని అత్యాచారంచేసి హత్యచేయడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. యువతి మృతదేహాన్ని గ్రామస్తులు శుక్రవారం గుర్తించి పోలీసులకు ఫిర్యాదులుచేయడంతోపాటు భారీ ఆందోళనకు దిగారు. అల్లరి మూకలను చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయుగోళాలను విసిరారు. మరింతగాపోలీసు బలగాలను ఆప్రాంతంలో మొహరించారు. రాష్ట్ర బిజెపి చీఫ్ బాలూర్‌ఘాట్ ఎంపి సుకాంత మజుందార్ ఆప్రాంతాన్ని సందర్శించారు. బాధితురాలికుటుంబాన్ని కదూఆ పరామర్శించారు. ఈసంఘటనలో పోలీసులు దర్యాప్తుచేయడంలో తమ అసమర్థత బయట పెట్టుకున్నారన్నారు. టిఎంసిని విమర్శించేందుకు బిజెపి ఇదొక అస్త్రంగా వినియోగిస్తోంది. పోలీసులు తమను బాధితురాలి కుటుంబాన్ని కలిసేందుకు సైతం అనుమతించడంలేదని ఆయన ఆరోపించారు. పోలీసులు ఈ సంఘటనను అణిచివేసి దారిమళ్లించే యత్నాలుచేస్తున్నారని, బాధితురాలి మృతదేహాన్ని అత్యంత హేయ కరమైన పరిస్థితుల్లో ఉంచారని ఆయన ఆరోపించారు.



పోలీసులు ప్రకటన విడుదలచేస్తూ తాము మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నామని, సాక్ష్యాలు తారుమారుకాకుండా ఉండేందుకే ఈ చర్యలుచేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి జాప్యంలేకుండా పోస్టుమార్టం నిర్వహించేందుకు నిర్ణయించామని చెప్పారు. ఉత్తర దినాజ్‌పూర్‌జిల్లాలో కాలియాగంజ్‌పట్టణంలోని చెరువుకట్టవద్దయువతి మృతదేహం లభించడంతో పోలీసులకు ఫిర్యాదులుచేసారు. అప్పటికి కొన్నాళ్లుగా యువతి మిస్సింగ్‌కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. వెనువెంటనే పోలీసులు స్పాట్‌కు చేరుకుని శవాన్ని పోస్టుమార్టంకు తరలించారు. పోస్టుమార్టం సత్వరమే పూర్తిచేసేందుకుగాను మృతదేహాన్ని పరిరక్షించామని, సాక్ష్యాలు మిస్‌కాకుండా అన్ని జాగ్రత్తలుతీసుకున్నట్లు దినాజ్‌పూర్‌ఎస్‌పి సానా అక్తర్ వెల్లడించారు. అదేవిధంగా జాతీయ బాలల హక్కులపరిరక్షణ సంస్థకూడా ఇందుకు సంబంధించి రాష్ట్రపోలీసులకు సర్క్యులర్‌జారీచేసింది. సంస్థ చీఫ్‌ప్రియాంక్ కనుంగో కార్యాలయంనుంచి ప్రకటన వెలువడింది. ఎన్‌సిపిసిఆర్‌చీఫ్ ఆప్రాంతానికి తమ బృందంతో స్వయంగా చేరుకుంటారని అక్కడ తమ బృందం స్వయంగా దర్యాప్తుచేస్తుందని తెలిపారు,. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తర దినాజ్‌పూర్‌కలెక్టర్లు తమ సర్క్యులర్‌పై స్పందించడంలేదని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదంటే నిందితులను కఠినంగా శిక్షించాల్సి ఉందేనన్నారు.




# చార్‌ధామ్ యాత్ర ప్రారంభం!

**డెహ్రాడూన్, ఏప్రిల్ 22:** దేవ్‌భూమిగా పరిగణిస్తున్న ఉత్తరాఖండ్‌లోని ఛార్‌ధామ్ యాత్రకు భక్తులు తాకిడి ప్రారంభం అయింది. 22వ తేదీనుంచి చార్‌ధామ్ యాత్ర సందర్శనకు ప్రభుత్వం అనుమతించడంతో పవిత్ర స్థలాలైన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బదరీనాథ్ పవిత్ర మందిరాలను సందర్శించేందుకు దేశవ్యాప్తంగా భక్తులు తరలివస్తున్నారు. ప్రతి ఏటా ఏప్రిల్‌నుంచి నవంబరువరకూ తెరిచి ఉంచే ఈ ఆలయాలు తర్వాత శీతాకాలం నుంచి మూసివేస్తారు. యమునోత్రినుంచి ప్రారంభం అవుతున్న ఈ యాత్ర గంగోత్రి ఆ తర్వాత కేదార్‌నాథ్, చివరకు బద్రీనాథ్‌తోముగుస్తుంది. రోడ్డు, హెలికాప్టర్ సర్వీసుల్లోకూడా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లుచేసింది. కొందరు యాత్రీకులయితే కేదార్‌నాథ్, బద్రీనాథ్‌కు దోధామ్ యాత్రను కూడా నిర్వహిస్తారు. యమునోత్రి దేవాలయం గంగానిధి ఒడ్డున ఉత్తరకాశి జిల్లాలో ఉంటుంది. గంగోత్రి రుద్రప్రయాగజిల్లాలో ఉంటుంది. కేదార్‌నాథ్, బదరీనాథ్ యాత్రల్లో బదరీనాథ్ విష్ణుమూర్తి ప్రతిరూపంగా పరిగణిస్తుంటారు. అయితే 22వ తేదీ గంగోత్రి, యమునోత్రి ఆలయాలు తెరుస్తుంటే కేదార్‌నాథ్, 25వ తేదీ, బద్రీనాథ్ అలయం27వ తేదీనుంచితెరుస్తారు. అయితే మౌలికవసతుల కల్పనకు మంచు అడ్డంకిగా మారింది. బద్రీనాథ్‌కేదార్‌నాథ్‌పర్వతప్రాంతాల్లో విపరీతంగా మంచుకురిసింది. లోయప్రాంతాలను వర్షం ముంచెత్తింది. ఈ ఆలయాలు కొలువుతీరిన ఛమోలీ, రుద్రప్రయాగ్‌జిల్లాల్లో మంచు, వర్షం, అతిశీతల గాలులు ఉష్ణోగ్రతలను తగ్గించేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మంచుకారణంగానే భక్తులకు యాత్ర మార్గంలో ఇక్కట్లు మరింతపెరగనున్నట్లు అంచనా. అందుకే అత్యధికులు కేదార్‌నాథ్‌బద్రీనాథ్‌లతోనే సరిపెట్టుకుంటుంటే మరికొందరు హెలిసర్వీసులతో సత్వరమే సందర్శించి తిరుగుముఖం పట్టేందుకు ప్రయత్నాలుచేసుకుంటున్నారు.

# అధికారిక బంగ్లాను ఖాళీ చేసిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన అధికారిక బంగ్లాను ఖాళీ చేశారు. లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికైన నాటి నుంచి గత రెండు దశాబ్దాలుగా 12 తుగ్లక్ లేన్ బంగ్లాలో ఉంటున్న రాహుల్ ఇటీవల తనకు సంబంధించిన కొన్ని వస్తువులను తల్లి సోనియా గాంధీ అధి కారిక నివాసమైన 10 జనప థ్‌కు తర లించారు. ఈ క్రమం లోనే సోదరి ప్రి



యాంకా గాంధీతో కలిసి రాహుల్ తన నివాసానికి వెళ్లారు. మిగతా వస్తువులను తీసుకుని బంగ్లా తాళాలను లోక్‌సభ సెక్రటేరియట్‌కు అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇకపై రాహుల్ తన తల్లితో కలిసి జనపథ్‌లో ఉండనున్నారు. రాహుల్ అధికారిక బంగ్లాను ఖాళీ చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ దేశమే రాహుల్ గాంధీకి ఇల్లు. ఆయన ప్రజల గుండెల్లో ఉన్నారు. ఆయనకు ప్రజలతో ఉన్న అనుబంధం విడదీయరానిది. కొందరు ఆయనలో కుమారుడిని చూసుకుంటారు. మరికొందరు అన్నలా భావిస్తారు. రాహుల్ ప్రతి ఇంటి మనిషి ప్రతి ఒక్కరూ ఆయన కుటుంబసభ్యులే. అందుకే ఇప్పుడు యావత్ దేశం రాహుల్ జీ, నా ఇల్లే మీ ఇల్లు అని అంటోంది అని కాంగ్రెస్ తమ అధికారికి ట్విటర్ ఖాతాలో రాసుకొచ్చింది. పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్ష పడటంతో రాహుల్ లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. నిబంధనల ప్రకారం అనర్హత వేటు పడిన సభ్యులు అధికారికి నివాసాన్ని నెలరోజుల్లోగా ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే 12 తుగ్లక్‌లేన్‌లోని అధికార బంగ్లాను ఏప్రిల్ 22 లోగా ఖాళీ చేయాలంటూ రాహుల్‌కు లోక్‌సభ హౌసింగ్ కమిటీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఆయన తన నివాసాన్ని వీడారు. మరోవైపు జైలు శిక్ష తీర్పుపై రాహుల్‌కు సూరత్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దిగువ కోర్టు విధించిన శిక్షపై స్టే ఇవ్వాలంటూ ఆయన వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. దీంతో ఆయన గుజరాత్ హైకోర్టు లేదా సుప్రీంకోర్టుకు వెళ్లే యోజనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# సీఎం సీటుకోసం 2024 వరకు ఎందుకు వేచి చూడాలి?

## ఎన్సీపి నేత అజిత్ పవార్

**ముంబయి, ఏప్రిల్ 22:** ముఖ్యమంత్రి పదవి కోసం ఎన్సీపి 2024 వరకు ఎందుకు వేచి చూడాలని, ఇప్పుడు కూడా ఈ పదవిని పొందడానికి సిద్ధంగా ఉన్నామని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత అజిత్ పవార్ షాకింగ్ కామెంట్లు చేశారు. అజిత్ తన మద్దతుదారులతో బిజెపిలో చేరతారననే ఊహాగానాలు నేపథ్యంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. బిజెపితో కలవడంపై అజిత్ పవార్‌తో పాటు ఎన్సీపి చీఫ్ శరద్‌పవార్ కూడా కొట్టిపారేశారు. అయినప్పటికీ ప్రచార మాత్రం ఆగడం లేదు. ఇలాంటి సమయంలో అజిత్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీనికి తోడు పార్టీ సమావేశానికి గైర్హాజరయ్యారు. ముఖ్యమంత్రి పదవిపై మీడియాప్రతినిధి ప్రశ్నించగా అజిత్ స్పందించారు. మీరుసిఎం కావాలనుకుంటున్నారా? అని ప్రశ్నించగా వందశాతం అనుకుంటున్నానని సమాధానం చెప్పారు. 2004లో ఎన్సీపి, కాంగ్రెస్ కలిశాయని, తమ పార్టీ 71, కాంగ్రెస్ 69 సీట్లు గెలుచుకున్నాయని అప్పుడు ప్రతి ఒక్కరు కూడా తమదే ముఖ్యమంత్రి పదవి అనుకున్నారని గుర్తు చేశారు. కానీ పదవులపై ఢిల్లీలో నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ సిఎం పదవి తీసుకుని తమకు ఉప ముఖ్యమంత్రి ఇచ్చిందని చెప్పారు. ఆ తర్వాత ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలవడంతో ఆ పార్టీ నేతనే ముఖ్యమంత్రి అయ్యాచని చెప్పారు. ఇదే సమయంలో వచ్చే ఎన్నికల్లో సిఎం పదవి కోసం పోటీ పడతారా అని ప్రశ్నించగా 2024 వరకు వేచి చూడటం ఎందుకని, ఇప్పుడు కూడాఆ పదవి పొందడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కాగా అజిత్‌పవార్‌సిఎం కోరికపై ఉద్ధవ్ థాకరే వర్గంశివసేన నేత సంజయ్‌రౌత్‌స్పందించారు. అజిత్‌చాలా యేల్లుగా మహారాష్ట్ర రాజకీయాల్లో ఉన్నారని, సిఎం పదవికి ఆయన అర్హుడని సిఎం కావడానికి ఎవరు ఆసక్తి చూపించరు? పవార్ సిఎం కావడానికి సమర్థుడు. చాలాయేళ్లుగా రాజకీయాల్లో ఉన్నాడు. మంత్రిగా పనిచేశాడు. అధికసార్లు డిప్యూటీసిఎంగా ఉన్నచరిత్ర ఉంది. ఎవరైనా సిఎం కావానుకోవడం సహజం.అని వ్యాఖ్యానించడం. అతను తనకోరికను మొదటిసారిమాత్రమే వ్యక్తం చేయడంలేదని, అతనికి నా శుభాకాంక్షలు అన్నారు.

# మూడు ప్రాంతాల్లో మోడీ సుడిగాలి పర్యటన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వచ్చే సోమ మంగళవారాల్లో వరుస పర్యటనలతో బిజీగా గడుపుతారు. 36 గంటల్లో 5300 కిలోమీటర్లమేర ప్రయాణించనున్నారు. రెండు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలితప్రాంతంలోని ఏడు నగరాల్లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభించినున్నట్లుప్రధాని పర్యటన షెడ్యూలును అధికారులు శనివారంప్రకటించారు. సోమవారం ఉదయం మోడీ ఢిల్లీనుంచి మధ్యప్రదేశ్‌కువెళతారు. అక్కడినుంచి కేరళ చేరతారు. తర్వాత డామన్ డయ్యూ దాద్రా నాగర్ హవేలీలో పర్యటించి తిరిగి మంగళవారం ఢిల్లీచేరుకుంటారని అధికారులు వెల్లడించారు. ప్రధాని తొలుత ఢిల్లీనుంచి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖజురహోకు చేరాతారు. అక్కడినుంచి రేవాకువెళ్లి జాతీయ పంచాయితీరాజ్ దినోత్స వ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత తిరిగి ఖజురహో వెళతారు. అక్కడినుంచి 1700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోచి వెళ్లి యువమ్ సదస్సులోప్రధాని పాల్గొంటారు. మంగళవారం ఉదయం కోచినుంచి ఆయన 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరువనంతపురం చేరుకోనున్నారు. అక్కడ ఆయన కేరళలో తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు జెండా ఊపనున్నారు.పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. కేరళ పర్యటన ముగించుకుని ప్రధాని 1570 కిలోమీటర్లదూరంలో ఉన్న సల్వీస్సా చేరుకుంటారు. అది డామన్ డయ్యూ ద్వీపం ప్రాంతంలో ఉంటుంది. అక్కడ నమో మెడికల్‌కళాశాల సందర్శనతోపాటు పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. అక్కడినుంచి డామన్ చేరుకుని దేవ్కాసీప్రంట్‌ను ప్రారంభించనున్నారు. పర్యటన ముగించుకుని సూరత్‌మీదుగా తిరిగి ఢిల్లీ చేరుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న మహమ్మారికేసులు

## 68.64 కోట్లకు పెరిగిన బాధితులు - 68.59 లక్షలమంది మృతులు

**జెనీవా, ఏప్రిల్ 22:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కరోనా ఉపవేరియంట్లు, ఉపకారకాలతో ప్రేరేపితమైన కేసులు మరింతగా నమోదవుతున్నాయి. వీటికితోడు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి మొత్తం 68.64 కోట్లమందికి వైరస్‌సోకి 68.59 లక్షలమంది చనిపోయారు. మరో 39,522 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.89 కోట్లకుపైగా పెరిగితే వారిలో 2.05 లకోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతంఅవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.86 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 20.49 లక్షలమంది చనిపోయారు. మరో 6435 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.28 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.26 లక్షలమంది చనిపోయారు. మరో 6639 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.27 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.62 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,654 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.85కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,157 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.15 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,58,705 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,75,373 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.

# విద్వేష రాజకీయాలతో విభజనకు కుట్రలు - బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

**కోల్‌కతా, ఏప్రిల్ 22:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం సంచలన ఆరోపణలు చేశారు. కొందరు నాయకులు ద్వేషపూరిత రాజకీయాలు చేస్తూ దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశం కోసం అవసరమైతే ప్రాణాలు అర్పిస్తాను. కానీ దేశ విభజనను మాత్రం అనుమతించను. రాష్ట్రంలో జాతీయ పౌర పట్టికను అనుమతించను. రాజకీయ ప్రత్యర్థులు, టిఎంసిపై విరుచుకుపడుతున్న కేంద్ర దర్యాప్తు సంస్థలతో గెలిచే వరకు పోరాడతాను. అంతేకానీ ఎవరికీ తల వంచను. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. కాబట్టి మనమంతా ఐక్యంగా ఉండి విభజన శక్తులకు వ్యతిరేకంగా పోరాడదాం. ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం అని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి జాతీయ హోదా రద్దు చేస్తూ ఏప్రిల్ 10న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

ఈ పరిణామం తర్వాత మమతా బెనర్జీ అమిత్‌షాకు ఫోన్ చేసి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారంటూ బిజెపి నేత సువేందు అధికారి ఆరోపించారు. దీనిపై దీదీ స్పందిసూనత అమిత్‌షాకు తాను ఫోన్ చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని ఇటీవల పేర్కొన్నారు. తమ పార్టీ జాతీయ హోదాకోల్పోయినప్పటికీ పేరు మాత్రం ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్‌గానే ఉంటుందని స్పష్టం చేశారు.

# అధికారులందరూ సమన్వయంతో పనిచేసి
# కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

## తరుగు పేరిట రైతులను మోసగిస్తే రైస్‌మిల్లర్ల లైసెన్సులు రద్దు చేస్తాం
### మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి


జంగమాయపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**పెద్దమందడి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా వరికొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. తరుగు పేరుతో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టాలని చూస్తే వారి లైసెన్సులు రద్దు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని మనిగిళ్ల, పెద్దమందడి, అల్వాల, చిన్నమందడి, పామిరెడ్డిపల్లి, బలిజపల్లి, జంగమాయపల్లి గ్రామాల్లో మంత్రి నిరంజన్ రెడ్డి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరి కొనుగోళ్ల ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎక్కడ కూడా ఇబ్బంది పడవద్దన్న ఉద్దేశంతో 7100 వరికొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రైతులు సాగు, పంట విక్రయాల్లో ఇబ్బంది పడకుండా రైతును రాజుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ యాసంగిలో రాష్ట్రంలో 56.44లక్షల ఎకరాల్లో వరిసాగు చేయడం జరిగిందని వనపర్తి జిల్లా విషయానికి వస్తే 1.50లక్షల ఎకరాల్లో ఇక్కడి రైతులు వరి సాగు చేశారని, 4.20లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఈ ఏడాది దిగుబడి రానుందని ఆయన తెలిపారు. కోతలను బట్టి వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, యాసంగిలో తేమ శాతంతో పెద్దగా ఇబ్బందులు ఉండబోవని, కోతలు పూర్తి అయిన వెంటనే రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ఆయన రైతులకు సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు జరగాలని, ఆరుగాలం కష్టపడ్డ రైతు పంట చేతికి వచ్చాక అమ్ముకునేందుకు ఎలాంటి ఇబ్బందులు పడవద్దన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని మంత్రి తెలిపారు. దేశంలో 100% వరి ధాన్యం సేకరిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ధాన్యం తరలింపుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా దాదాపు రెండు గ్రామాల మధ్యలో పెద్ద గ్రామం అయితే ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు సాగునీటి రాకతో గ్రామంలో వ్యవసాయ స్వరూపం మారిందని, రైతులు ప్రతి ఎకరాను సాగుకు యోగ్యంగా మలుచుకొని వ్యవసాయం చేస్తున్నారని, మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జేసీ వేణు గోపాల్, డీఎం కొండల్‌రావు, డీఎస్ సుదర్శన్, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ రఘుపతిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజ్యలక్ష్మ్ రెడ్డి, మాజీ ఎంపీపీ మణ్యం రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, వైస్‌చైర్మన్ కుమారయాదవ్, సర్పంచులు వెంకట స్వామి, కుప్పిరెడ్డి సువర్ణ జగన్మోహన్‌రెడ్డి, సూర్యచంద్రారెడ్డి, సిద్దయ్య, సతీష్, మాజీ జడ్పీటీసీ వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివశంకర్, జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం డైరెక్టర్ నాగేంద్రం యాదవ్ ఉన్నారు.

## సచివాలయం భద్రత టిఎస్ఎస్‌పికి అప్పగింత

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రాష్ట్ర నూతన సచివాలయం భద్రతను రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పటాలం (టిఎస్ఎస్‌పి)కు అప్పగించారు. ఈ మేర కు డిజిపి అంజనీ కుమార్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు సచివాలయం భద్రతను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పిఎఫ్) పర్యవేక్షించడం తెలిసిందే. అయితే ఈ నెల 30వ తేదీన నూతన సచివాలయం ప్రారంభం కానున్న నేపథ్యంలో భద్రతను టిఎస్ఎస్‌పికి అప్పగించారు. టిఎస్ఎస్‌పికి చెం దిన 650 మంది సిబ్బంది ఇకముందు 24 గంటలు నూతన సచివాలయం వద్ద వంతులవారీగా పహారా కాయనున్నారు. ఆరు అంతస్తులు, మెట్ల మా ర్గాలు, లిఫ్ట్‌ల వద్ద కూడా టిఎస్ఎస్‌పి సిబ్బంది పహారాగా వుంటారు. నూతన సచివాలయం వద్ద భద్రత కోసం 300 సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా ఒక కమాండ్ కంట్రోల్ రూం సైతం ఏర్పాటు చేశారు. కాగా సచివాలయం భద్రతా ఏర్పాట్లను టిఎస్ఎస్‌పికి చీఫ్ స్వాతి లక్రా స్వయంగా పర్యవేక్షించారు. సచివాలయం వద్ద భద్రతను పర్యవేక్షించేందుకు కమాండెంట్ స్థాయి అధికారి అధిపతిగా వుంటారు.


మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న కూకట్‌పల్లి ఎసిపి చంద్రశేఖర్

## ముగ్గురు క్రికెట్ బెట్టింగురాయుళ్ల అరెస్టు
### బైకు, ఏడు సెల్‌ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లుసహా 20 లక్షల నగదు స్వాధీనం

**హైదరాబాద్ (నిజాంపేట్), ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన బాచుపల్లి పోలీస్‌స స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శనివారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సీఐ పవన్‌కుమా ర్, ఎస్ఐ మహేష్‌గౌడ్‌లతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూకట్‌పల్లి ఏసీపీ చంద్ర శేఖర్ నిందితుల వివరాలను వెల్లడించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ప్రగతినగర్‌లోని కేఎస్ఆర్ క్లాసిక్ అపార్ట్‌మెంట్‌లో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్నారనే పక్కా సమాచా రంతో బాలానగర్ ఎస్ఓటీ, బాచుపల్లి పోలీసులు సంయుక్తంగా సోదాలు నిర్వహించారు. సోదాల సమ యంలో ముగ్గురు వ్యక్తులు బెట్టింగులకు పాల్పడుతున్నట్లు గుర్తించి వారి వద్ద నుంచి రూ.20.03లక్షల నగదు, 7మొబైల్ ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లు, 1 బైకు స్వాధీనం చేసుకున్నారు. బాచుపల్లికి చెందిన గణేష్ కుమార్(35), ప్రగతినగర్‌కు చెందిన శ్రీనివాస్‌రావు(33), ప్రగతి నగర్‌కు చెందిన రాంబాబు(33)లను నిందితులుగా గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకొని వారి బ్యాంకు ఖాతాలో ఉన్న మరో రూ.2లక్షల నగదును కూడా పోలీ సులు సీజ్ చేశారు. క్రికెట్ బెట్టింగ్ ప్రధాన బుకీలైన గణేష్, పాండు, రాజేష్‌లు ముగ్గురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## బిజెపి నేతల్లో కాంగ్రెస్ బలపడుతుందనే భయం
### టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ బలపడుతుందనే భయం బిజెపి నేతలో స్పష్టంగా కనిపిస్తుందని టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విపక్షాలు ఏకమై పోరాడాల్సిన పరిస్థితి నుంచి వచ్చిన్నం అయ్యే పరిస్థితికి తీసుకుని వచ్చారన్నారు. ఈటల రాజేందర్ అవగాహన లేమితో, ఫ్రస్టేషన్‌తో చేసిన వ్యాఖ్యలు అనుకోవాలని అర్థం కావం లేదన్నారు. చేరికలు లేకనే ఈటల ఫ్రస్టేషన్ అవుతున్నాన్నారు. డాంబికాలు చెప్పుకున్న ఈటల బిజెపిలో చేరారని, రూ.18వేల కోట్లు పెట్టి రాజగోపాల్‌రెడ్డిని కోన్నాన్నారు. ఈటల రాజేందర్ ఆరోపణలు నిజమైతే రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరించాలన్నారు. దమ్ముంటే ఈటల భాగ్యలక్ష్మి ఆలయం వచ్చిన ప్రమాణం చేయాలన్నారు. బుల్డోజర్ పెట్టినా బిజెపి లేవదన్నారు. మోడి, అమిత్ షా దగ్గర మార్కులు కొట్టేందుకు ఈటల ఆరోపణలు అన్నారు. చర్చ కోసం ఈటల తాపత్రయ పడుతున్నాన్నారు. ఓట్లు చీల్చేందుకు కెసిఆర్, బిజెపిలకు హైప్ ఇస్తున్నారని అన్నారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బిఆర్ఎస్‌పై పోరాటంచేయాలన్నారు. సహార కుంభకోణంలో కెసిఆర్‌పై ఎందుకు కేసు కొట్టేసారన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథపై జరిగిన అవినీతిపై బిజెపి స్టాండ్ స్పష్టంచేయాలన్నారు. ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని బిజెపి ఎందుకు తీసుకుందన్నారు. కర్ణాటకలో జెడిఎస్, ఎంఐఎం కలయిక వెనుక బిజెపి, బిఆర్ఎస్ ఉంద న్నారు. ఈటల చీపెస్ట్ పొలిటిషన్ అన్నారు. వ్యాపారాలను కాపాడుకునేందుకు ఈటల బిజెపిలోకి పోయాడని, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్‌లో ఉంటాడని, రాజగోపాలరెడ్డి కోమటిరెడ్డిని అప్రతిష్టపాలు చేస్తున్నాన్నారు.

## కాంగ్రెస్‌పై ఆరోపణలు నిరూపించాలి
### మునుగోడు ఉపఎన్నికల్లో పార్టీకి రూ.25 కోట్లు ఇచ్చారన్నది అవాస్తవం
### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీకి రూ.25కోట్లు ఇచ్చిందని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించడం వాస్తవానికి విరుద్ధంగా ఉందని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన గాంధీభవన్‌లో మాట్లాడారు. కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణకు అడ్డుకట్ట వేయడానికి బిజెపి నాయకత్వం రచించిన వ్యూహంలో భాగమే అన్నారు. బిజెపి నాయకత్వం తమ జాతీయనాయకుల ద్వారా ఎంత ప్రయత్నించినా క్షేత్రస్థాయిలో పట్టు సాధించలేక పోవడంతో దిగజారుడుతనంతో గ్లోబెల్ ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారన్నారు. మాటిమాటికి చేరికలపై దృష్టిసారించమని బిజెపి అధినాయకత్వం, రాష్ట్ర నాయకులను కోరడంతో రాష్ట్రంలో బిజెపి పరిస్థితికి, దివాళ కోరుతనానికి అద్దం పడుతుందన్నారు. కాంగ్రెస్‌పై ఆరోపణలు చేసిన ఈటల రాజేందర్ కాకి మటలు చెప్పోద్దన్నారు. తన దగ్గర ఆధారాలుంటే బయటపెట్టాలన్నారు. కాంగ్రెస్‌కు బిఆర్ఎస్ రూ.25కోట్లు ఎవరి ద్వారా ఎవరికిచ్చారో, ఎక్కడిచ్చారో బయటపెట్టాలన్నారు. బిజెపి గ్లోబెల్ ప్రచారానికి పెద్ద దిట్ట అన్నారు. ఇన్ని రోజులు ఈటల రాజేందర్ ఒక నిబద్ధత గల విశ్వసనీయ వ్యక్తిగా, అంతో ఇంతో నిజాయితీపరుడిగా ప్రజలు భావించేవారన్నారు. ఈ ఆరోపణలు ఆయన వ్యక్తిత్వంపై ఒక చెరగని మచ్చ ఏర్పడిందన్నారు.

## కంటి వెలుగులో 1.17 కోట్ల మందికి పరీక్షలు

- 18.19 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ
- 8,351 గ్రామ పంచాయతీలు, వార్డులు పూర్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. అంధత్వరహిత తెలంగాణ లక్ష్యంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1,17,75,604 మందికి కంటి పరీక్షలు పూర్తి చేశారు. దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి 18,19,113 మందికి ఉచితంగా కళ్లద్దాలు, మెడిసిన్స్ అందజేశారు. కంటిపరీక్షలు పూర్తి చేసుకున్న వారిలో పురుషులు 55,29,373 మంది ఉండగా.. స్త్రీలు 62,34,558 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు 4896 మంది ఉన్నారు. పరీక్షలు నిర్వహించిన వారిలో 18,19,113 మంది రీడింగ్ గ్లాసులను పంపిణీ చేయగా.. 14,05,709 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ ఇవ్వాలని గుర్తించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 85,50,429 మందికి ఎలాంటి కంటి సమస్యలు లేవని నిర్ధారణ అయింది. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధ పడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మారిన జీవన విధానం, వివిధ రకాల పని ఒత్తిళ్ల వల్ల కంటి సమస్యలుపై ప్రజలు దృష్టి పెట్టాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నందున ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు సంకల్పించి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 18 నుంచి జూన్ 15 వరకు 100 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ కంటి వెలుగు పథకాన్ని తెచ్చింది. ఈ పథకాన్ని జనవరి 19 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో కార్యక్రమం విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పలు శాఖల అధికారులతో కలిసి శిబిరాల నిర్వహణకు ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికలతో నిరంతర పర్యవేక్షణ, రోజువారీ సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్ సమావేశాలతో ఎప్పటికప్పుడు లోటుపాట్లను సవరించుకుంటూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు.



## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 49

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 49 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,261పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.

రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4987 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,54,330మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,821 మంది కోలుకోగా (99.47శాతం) శనివారం 31 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 329కు చేరింది. శనివారం జిహెచ్ఎంసి పరిధిలో 20 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## దేవాలయ భూములను కొల్లగొట్టిన ఈటల కాంగ్రెస్‌పై విమర్శలు చేయడమా?
### టిపిసిసి అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** దేవాలయ భూములను కొల్లగొట్టిన ఈటల కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని టిపిసిసి అధికార ప్రతినిది సుధీకర్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపిలో ఎవరు చేరినా వారి మీద కేసులు ఉంటాయన్నారు. బిజెపిలో కెసిఆర్ కోవర్టులు ఉన్నారని ఈటల అన్నారు. ఈటల రాజేందర్‌పై అనేక ఆరోపణలు వచ్చాయన్నారు. హుజు రాబాద్ ఉప ఎన్నికలలో వందల కోట్లు ఖర్చు పెట్టి ఈటల రాజేందర్ గెలిచారన్నారు.

లెఫ్టిస్ట్ అయినా ఈటల రాజేందర్ రైటిస్ట్‌గా మారార న్నారు. ఈటల రాజేందర్ మరో కెసిఆర్‌లాగా మారారన్నారు. రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తే బిజెపిలో పదవి వస్తుందని ఈటల భావిస్తున్నారన్నారు. ఈటలపై ఉన్న కేసులపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈటల రాజేందర్ తన విలువలను కాపాడుకోవాలన్నారు.

## 30న కానిస్టేబుల్ పోస్టులకు రాత పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో జరుగుతున్న భర్తీలు తుది అంకానికి చేరాయి. ఇప్పటి వరకు ఎస్ఐ సహా ఇతర పోస్టుల కు సంబంధించిన రాత పరీక్షలు నిర్వహించిన పోలీసు నియామక మండలి ఈ నెల 30వ తేదీన కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తుది రాత పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందులో సివిల్ తత్సమాన పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, ఐటి, కమ్యూనికేషన్స్ విభాగాల అభ్యర్థులకు మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి సాయంత్రం ఐదు న్నర గంటల వరకు రాత పరీక్షలు నిర్వహించనున్నారు. కాగా ఈ రాత పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన కేంద్రాలలో జరగనున్నాయి. ఇందుకు స ంబంధించి పోలీసు శాఖ ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. కాగా ఈ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులు పోలీసు వెబ్‌సైట్ నుంచి ఈ నెల 24వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి 28వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు తమ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పోలీసు నియామక మండలి తెలిపింది.

## బిజెపికి మునుగోడు ప్రజలు బుద్ధి చెప్పినా మారలేదు: పాల్వాయి స్రవంతి

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో నేనే పోటీ చేస్తే నాకు అనేక అవరోధాలు కల్పించారని, మునుగోడు ఉప ఎన్నికలలను కాంగ్రెస్ నేతను కొనుక్కుని బిజెపి తీసుకుని వచ్చిందని కాంగ్రెస్ సీనియర్ నేత పాల్వాయి స్రవంతి అన్నారు. బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై ఖండిస్తున్నామన్నారు. ఎన్నికలు అయి ఆరు నెలలు అయిందన్నారు. ఈటల రాజేందర్ కాంగ్రెస్‌పై చేసిన ఆరోపణలు వ్యక్తిగతమా? బిజెపి పార్టీ చేసిన ఆరోపణలా అంటూ ప్రశ్నించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు బిజెపి చేతిలో ఉన్నాయని, కాంగ్రెస్‌కు రూ.25కోట్లు ఇస్తే కెసిఆర్ ఇస్తే ఏం చేస్తున్నారన్నారు. బిజెపిలో చేరికలు లేక ఈటల ఆవేదనతో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటమని ఖామయన్నారు. మునుగోడ ఉప ఎన్నికల్లో నేను పోటీ చేస్తే నాకు అనేక అవరోధాలు కల్పించారన్నారు. మునుగోడు ఉప ఎన్నికలను కాంగ్రెస్ నేతను కొనుక్కొని బిజెపి తీసుకునివచ్చిందన్నారు. ఈటల రాజేందర్ తన రాజకీయ అనుభవనాన్ని ఇలాంటి విమర్శలకు ఉపయోగిస్తున్నారన్నారు. టిపిసిసి అధికార ప్రతినిధి కల్వసుజాత మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్‌కు ఈటల స్పందించాలన్నారు. బిజెపి నేతల సోషల్ మీడియాకు పరిమితం అయ్యాయన్నారు.

## విద్యుత్‌షాక్‌తో కానిస్టేబుల్ మృతి


తాటి మహేందర్ (ఫైల్)

**వాజేడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌తో కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా వాజేడు మండలం పరిధిలోని శనివారం జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వాజేడు మండలం శ్రీరాంనగర్ గ్రామానికి చెందిన తాటి మహేందర్ (29) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లా సోంపూర్‌లో ఐటీబీపీ 53 బెటాలియన్‌లో కాని స్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల సెలవుల పెట్టుకొని ఇంటికి వచ్చాడు. తన ఇంట్లో కూలర్ రిపేర్ చేస్తుండగా కరెంటు షాక్ కొట్టడంతో స్పృహ కోల్పోయిన తాటి మహేందర్‌ను గమనించిన కుటుంబసభ్యులు వాజేడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యులు పరీక్షించి మహేందర్‌కు మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. తాటి మహేందర్‌కు భార్య ప్రసన్న, మూడు నెలల బాబు, తండ్రి నారాయణ, తల్లి జయలక్ష్మి ఉన్నారు. తాటి మహేందర్ మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీటి పర్యం అయ్యారు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వాజేడు ఎస్సై రేక అశోక్ తెలిపారు.

## ఐకెపి విఓఎల సమస్యలను తక్షణమే పరష్కరించాలి
### వారి సమ్మెను విరమింపచేయాలి
### సిఎం కెసిఆర్‌కు తమ్మినేని లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐకేపీ వీవోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు శనివారం లేఖ రాశారు.

రాష్ట్ర వ్యాప్తంగా 17,608 మంది ఐకేపీ వీవోఏలు గత 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని.. వారికి ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు, ప్రమోషన్లతో పాటు, సాధారణ మరియు ఆరోగ్య భీమా సౌకర్యం లేవని సీఎంకు రాసిన లేఖలో తమ్మినేని పేర్కొన్నారు. వీటి సాధనకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ వీవోఏలు చాలా కాలంగా పలు నిరసన కార్యక్రమాలు చేసినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో గత 6 రోజులుగా మండల కేంద్రాల్లో నిరవధిక సమ్మెకు పూనుకున్నారని లేఖలో గుర్తు చేశారు. రాష్ట్రంలో మహిళల అభ్యున్నతి కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేస్తూ, మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. సభ్యులకు లోన్లు ఇప్పించి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారని డ్వాక్రా సంఘాల లావాదేవిలన్నీ రికార్డు చేస్తూ.. ఎస్‌హెచ్ఐ లైవ్ మీటింగ్ పెట్టి ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తున్నారని తమ్మినేని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. సంఘాల పనులే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అమలయ్యేలా వారే కృషి చేస్తారని తెలిపారు.

అయినప్పటికీ వారికి పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) నుంచి కేవలం రూ. 3900 మాత్రమే గౌరవవేతనం ఇస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటోందన్నారు. గ్రామసంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వీవోఏల వ్యక్తిగత ఖాతాల్లో కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని, వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, గుర్తింపు కార్డులు ఇవ్వడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఎంకు రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు. రూ. 10 లక్షల సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, జాబ్ చార్టర్‌తో సంబంధం లేని ఆన్‌లైన్ పనులను వీరితో చేయించొద్దని, వీరిపైన మహిళా సంఘాల ఒత్తిడి లేకుండా ఎస్‌హెచ్ జీలకు వీఎల్ఆర్, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించేలా చర్యలు తీసుకోవాలని.. వారి సమస్యలను పరిష్కరించి ఐకేపీ వీవోఏలకు న్యాయం చేయాలని తమ్మినేని సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖలో కోరారు.

## లెఫ్ట్ భావజాలం ఉన్న ఈటల బిజెపిలో ఎలా చేరారు?
### మాజీ ఎమ్మెల్యే ఈరపత్రి అనిల్

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** లెఫ్ట్ భావాజాలం గల ఈటల బిజెపిలో ఎలా చేరారు అంటూ మాజీ ఎమ్మెల్యే ఈరపత్రి అనీల్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఢిల్లీలో కలిసేందుకు హైదరాబాద్ నుంచి ఎవరి విమానంలో ఈటల వెళ్లారో తెలియదా అంటూ ప్రశ్నించారు. కెసిఆర్ బప్పందంలో భాగంగనే ఈటల బిజెపిలో చేరారన్నారు. కెసిఆర్, ఈటల మధ్య మంచి అవగాహన ఉందన్నారు. కాంగ్రెస్ బలం తగ్గించేందుకు కెసిఆర్, ఈటల మధ్య అవగాహన ఉందన్నారు. కాంగ్రెస్ బలం తగ్గించేందుకు కెసిఆర్, ఈటల వ్యూహం పన్నారన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో అవగాహన ఒప్పందంలో భాగంగానే ఈటలపై కెసిఆర్ బలహీన వ్యక్తిని పోటీలో పెట్టారన్నారు. హుజురాబాద్, మునుగోడు ఎన్నికల్లో బిజెపికి ఎన్ని కోట్లు వచ్చాయో ఈటల లెక్క చేస్తారా అన్నారు. కెసిఆర్ అవినీతిపై బిజెపికి ఎందుకు విచారణకు ఆదేశించడం లేదన్నారు. ఈటల భాగ్యలక్ష్మి ఆలయానికి రాకుంటే తప్పు ఒప్పుకుని గాంధీభవన్ ముందుకు ముక్కు నేలకు రాయాలన్నారు. కోవర్ట్ వ్యక్తిత్వం ఉన్న కౌశిక్‌రెడ్డి చేసే ఆరోపణలకు విలువ ఉండదన్నారు.

## వ్యక్తిగత కక్షతోనే రాహుల్‌గాంధీని వేధిస్తున్నారు
### రాహుల్ కుటుంబ త్యాగాలు మరచిపోవద్దు: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధా అధికార నివాసాన్ని ఆగ మేఘాల మీద ఖాళీ చేయించి నడిరోడ్డున పడవేయడం దారుణమని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. ఈ వ్యవహారం వెనుక రాజకీయ కక్షను మించి రాజకీయేతర కక్ష దాగుందని స్పష్టమవుతోందని మండిపడ్డారు. రాహుల్‌గాంధీపై కింది కోర్టు ఇచ్చిన తీర్పుపై హడావుడిగా లోక్‌సభ స్పీకర్ .. ఆయన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయడం.. ఆ వెంటనే ఎంపీగా దక్కిన నివాసాన్ని ఖాళీ చేయమని హుకుం చేయడం అంత వ్యక్తిగత కక్షలాగా అనిపిస్తోందన్నారు. ఈ వ్యవహారంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అదానీల చేతికి మట్టి అంటకుండా కేవలం సాంకేతిక అంశాలను పైకి చూపించి రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని రద్దుచేసి అధికా రిక నివా సం నుంచి ఖాళీ చేయించారని నా రాయణ విమర్శిం చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశ సమగ్రత కోసం సమైక్యత కోసం పోరాటం చేశారని.. జైలుకుసైతం వెళ్లారని గుర్తు చేశారు. రాహుల్‌గాంధీ తాత, ముత్తాతలు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని.. జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. ఆయన ముత్తాత మోతీలాల్ నెహ్రూ అలహాబాద్‌లో, ఢిల్లీలో ఖరీదైన భవనాలను దేశం కోసం ఇచ్చేశారని తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ సైతం అనేక త్యాగాలు చేశారని.. రాహుల్ నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ దేశ సమగ్రత, సమైక్యత కోసం ప్రాణాలర్పించారని నారాయణ గుర్తు చేశారు.

అటువంటి కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీపై వ్యక్తిగత కక్షతో సాంకేతిక అంశాలను చూపించి వేధిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీకి భవిష్యత్‌లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని నారాయణ హెచ్చరించారు.

# తరగతులను ప్రారంభించిన కార్పొరేట్ కాలేజీలు

### కొందరికి ఇంటర్ సెకండియర్ క్లాసులు.. మరికొందరికి నీట్, జెఇఇ క్లాసులు
### మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను పూర్తి చేసిన కాలేజీలు
### అయినా పట్టించుకోని ఇంటర్ బోర్డు
### విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల ఆగ్రహం

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి 15 నుంచి 23 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయి. అనంతరం ఏప్రిల్ 1 నుంచి మే 31 వరకు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులను ఇంటర్ బోర్డు ప్రకటించింది. వేసవి సెలవుల్లో క్లాసులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఇంటర్ బోర్డు కార్యదర్శి హెచ్చరించారు. కానీ నిబంధనలు, మార్గదర్శకాలు, ఉత్తర్వులు మాకు వర్తించవు అన్నట్టుగా రాష్ట్రంలోని కార్పొరేట్ కాలేజీలు వ్యవహారిస్తున్నాయి. ఏప్రిల్ 1 నుంచి వేసవి సెలవులు అని ప్రకటించినప్పటికీ అప్పుడే ఇంటర్మీడియట్ విద్యార్థులకు క్లాసులను తీసుకుంటున్నారు. అయితే కొన్ని కార్పొరేట్ కాలేజీల్లో ప్రస్తుతం సెకండియర్‌లోకి అడుగుపెట్టిన విద్యార్థులకు క్లాసులు తీసుకుంటున్నారు. అయితే ఎవరైనా అడిగితే నీట్, జేఈఈ క్లాసులు అని చెప్పమని విద్యార్థులకు చెబుతున్నారు. విద్యార్థులకు వేసవి సెలవులు ఇవ్వకుండా విద్యార్థులకు అప్పుడే క్లాసులు బోధిస్తున్నారని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇంటర్ బోర్డు మార్గదర్శకాలు బేఖాతరు చేయడం కార్పొరేట్ కాలేజీలకు ఇదేమి కొత్తకాదు. ప్రతి ఏడాది ఇది కొనసాగేతంతేనని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్ కాలేజీల్లో ఎక్కువ శాతం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరిజిల్లాల్లోనే ఎక్కువగా ఉన్నాయి. వాటిలో ఇప్పటికే 50 శాతంకు పైగా కాలేజీలు ఇంటర్ ద్వితీయ సంవత్సరం క్లాసులను బోధిస్తున్నాయి.

**మొదటి సంవత్సరంలో పూర్తయిన అడ్మిషన్లు**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 3 నుంచి 13 వరకు 10వ తరగతి పరీక్షలు జరిగాయి. అనంతరం విద్యార్థులకు సెలవులు ఇచ్చారు. అయితే 10వ తరగతి విద్యార్థులకు వేసవి సెలవులు లేకుండా అప్పుడే ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకున్నారు. కొన్ని కాలేజీలు అయితే ఏకంగా ఓరియంటేషన్ క్లాసులు అంటూ అప్పుడే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా కాలేజీలకు రప్పించుకుంటున్నాయి. కార్పొరేట్ కాలేజీలకు సంబంధించి క్లాసులు నిర్వహిస్తున్న సంగతి జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారులకు, ఇంటర్ బోర్డుకు తెలిసినప్పటికీ ఆయా కాలేజీలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇంటర్ బోర్డు అధికారులు కాలేజీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తే.. వారికి ఎవరు ఫిర్యాదు చేయలేదని ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని చెబుతున్నారని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. కార్పొరేట్ కాలేజీలు ఏకంగా సెకండియర్‌కు సంబంధించిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూ తల్లిదండ్రులకు మెసేజ్‌లను పంపిస్తున్నారు. వేసవి సెలవులు కదా అని ఎవరైనా తల్లిదండ్రులు అడిగితే .. అప్పుడే ఇంటర్ క్లాసులను ప్రారంభించామని.. ఫీజులు చెల్లించాలని కాలేజీల నుంచి ఫోన్‌లు చేసి మాట్లాడుతున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. విద్యార్థులు ఒత్తిడి తట్టుకోవడానికి వేసవి సెలవులు ఉపయోగపడతాయని మానసికవేత్తలు చెబుతున్నారు. కానీ కార్పొరేట్ కాలేజీలు మాత్రం అవేమి పట్టించుకోకుండా తాము అనుకున్నదే చేస్తామన్నట్టుగా వ్యవహారిస్తూ.. కాలేజీలను ప్రారంభించి క్లాసులను బోధిస్తున్నాయి. ఇకనైనా కార్పొరేట్ కాలేజీల ఆగడాలను అరికట్టి విద్యార్థులు ప్రశాంతంగా వేసవి సెలవులు గడిపేలాగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తుల తిరస్కరణకు కుట్ర

### పిసిసి చీఫ్ డికె శివకుమార్



**బెంగళూరు, ఏప్రిల్ 22:** కర్ణాటకలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్లు వేసిన అభ్యర్థుల దరఖాస్తుల్లో ఉన్న లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి కార్యాలయం వివిధ జిల్లాల నుంచి రిటర్నింగ్ అధికారులను పిలవటాన్ని కాంగ్రెస్ తీవ్రంగా తప్పుపట్టింది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్ ఈ అంశంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తులను తిరస్కరించేందుకు పెద్ద కుట్ర జరుగుతోంది. సొంతజిల్లా నియోజకవర్గం నుంచి వచ్చిన బిజెపి అభ్యర్థుల దరఖాస్తుల్లో కొన్ని లోపాలు ఉన్నాయని వాటిని సరిచేయాలని అధికారులను పిలిచి మార్పులు చేయాలని సిఎం కార్యాలయం ఆదేశించింది. గతంలోనూ పలుమార్లు నా దరఖాస్తును కూడా తిరస్కరించేందుకు కుట్రలు జరిగాయి. దాని గురించి ప్రత్యేకంగా వివరించాల్సిన అవసరం లేదు. నాకే ఇలా జరిగినప్పుడు ఇతర అభ్యర్థుల పరిస్థితి ఏంటో ఊహించుకోవచ్చు. రిటర్నింగ్ అధికారాన్ని విపరీతంగా దుర్వినియోగం చేస్తున్నారు. ఇసి దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో విచారణ జరపాలి అని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ ఇప్పిస్తా అభ్యర్థుల నుంచి కాంగ్రెస్ లంచం వసూలు చేస్తోందని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె చేసిన ఆరోపణలకు ఈ సందర్భంగా ఆయన సమాధానమిచ్చారు. తమ పార్టీ 40 శాతం కమిషన్ వసూలు చేయడం లేదని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. పార్టీ భవన నిర్మాణం కోసం మాత్రమే విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. జనరల్ అభ్యర్థులనుంచి రూ.2 లక్షలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుంచి రూ.లక్షను సేకరిస్తున్నట్లు వెల్లడించారు.

## మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయొద్దు

### కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు లేఖ రాసిన మంత్రి హరీశ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** దేశ రక్షణ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న మెదక్ సహా ఇతర ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటు పరం చేయొద్దని రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ భద్రత, 74వేల మంది ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని కోరారు. ఈ మేరకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు లేఖ హరీశ్‌రావు రాశారు. డిఫెన్స్ రంగంలో ఉన్న ఏడు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా ఆయా సంస్థల మధ్య పోటీ నెలకొంటుందని... దీంతో నూతన ఆయుధాల అభివృద్ధి నిలిచిపోయి మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తిని దెబ్బ తీస్తుందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి, సిబ్బందికి గత ఆర్థిక సంవత్సరంలో కావాల్సినంత పని ఉండేదని... దాదాపు రూ.930 కోట్ల విలువైన ఆర్డర్లను సమయానికి పూర్తి చేశారని లేఖలో పేర్కొన్నారు. సంస్థ సిబ్బంది ఎలాంటి సవాళ్లనైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నారన్న ఆయన... ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంస్థకు పెద్దగా పని అప్పగించలేదని అన్నారు. దీనిని సాకుగా చూపి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని 'సిక్ ఇండస్ట్రీ'గా ప్రకటిస్తారని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.

## వ్యక్తిగతంగా నాది ఎవరినీ కించపరిచే విధానం కాదు

### రేవంత్‌రెడ్డి సవాల్‌పై ఈటల స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** వ్యక్తిగతంగా ఏ ఒక్కరినీ కించపరిచే విధానం తనది కాదని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. తాను కాంగ్రెస్‌పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రేవంత్‌రెడ్డి సవాల్‌పై స్పందించిన ఈటల.... తగిన సమయంలో అందరికీ సమాధానమిస్తానని వెల్లడించారు. తాను ఏం చేసినా ప్రజాహితం కోసమే నని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయాలు ఎలా ఉన్నాయో... కెసిఆర్ పాలన ఎలా ఉందో తెలియజేయాలనే అలా మాట్లాడానని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఏం విధంగా కూనీ అవుతుందో ప్రజలందరికీ తెలిసేలా తగిన సమయం వచ్చినప్పుడు స్పందిస్తానని ఈటల అన్నారు. అన్ని విషయాల పట్ల సంపూర్ణంగా స్పందిస్తానని చెప్పారు. ధర్మం, న్యాయం, ప్రజల కోసమే తాను మాట్లాడానని... అంతే తప్ప ఏ ఒక్కరి కోసం మాట్లాడలేదని ఈటల స్పష్టం చేశారు.

## పిఎస్ఎల్‌వి సి-55

≫ సి-55 రాకెట్ గురితప్పకుండా అంతరిక్షంలో ప్రవేశపెట్టింది. శనివారం మిట్టమధ్యాహ్నం ఎండ నిప్పులు చెరుగుతున్న వేళ సరిగ్గా 2.20 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్) మొదటి ప్రయోగ వేదిక నుంచి నిప్పులు చెరుగుతూ ఈ రాకెట్ గగనతలానికి దూసుకెళ్లింది. శాస్త్రవేత్తలు ముందుగా నిర్దేశించినట్లుగానే కరెక్ట్‌గా 19 నిమిషాల 51 సెకన్లకు సింగపూర్ దేశానికి చెందిన టెలియోస్-2 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. నాలుగు దశల ఈ రాకెట్ వడివడిగా గగనయానం చేసి తొలి ఉపగ్రహాన్ని విడిచిపెట్టడంతో అది కూడా 99.99 శాతం నిర్దేశిత కక్ష్యకు చేరడంతో శాస్త్రవేత్తలు ఒక్కసారిగా చప్పట్లు కొట్టారు. శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు పలువురు మాజీ ఛైర్మన్లు, దేశంలోని వివిధ కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు, ఎన్ఎస్ఐఎల్ అధికారులు, సింగపూర్ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని వీక్షించారు. తొలి ఉపగ్రహం టెలియోస్-2 రాకెట్ నుంచి అంతరిక్షంలో విడిపోయిన దృశ్యాలు డిజిటల్ తెరలపై స్పష్టంగా కనిపించాయి. అనంతరం సరిగ్గా ఒక్క నిమిషంలోనే లూమ్‌లైట్-4 అనే ఉపగ్రహం కూడా అంతరిక్ష కక్ష్యలోకి విజయవంతంగా చేరింది. దీనితో మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో ఛైర్మన్‌కు కరచాలనాలు, కౌగిలింతలు ఉక్కిరి బిక్కిరి చేశాయి. పిఎస్ఎల్‌వి రాకెట్లు విజయవంతం కొత్త కాకపోయినప్పటికీ ఈసారి ఒక ప్రత్యేకతగా ఈ రాకెట్‌లోని దశలను అనుసంధానం చేసి గురితప్పకుండా రాకెట్ ప్రయాణించడం శాస్త్రవేత్తలను ఉత్సాహపరిచింది. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో 57వ ప్రయోగం కాగా, తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లడానికి రూపొందించే ఈ తరహా రాకెట్లలో స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా నిర్మించడం ఇది 16వ సారి. 44.4 మీటర్ల ఎత్తు, ప్రయోగ సమయాన 228 టన్నులకు పైగా బరువు ఉన్న ఈ ఉపగ్రహంలో నాలుగవ దశ అత్యంత కీలకంగా మారింది. ఈ దశలో భారత శాస్త్రవేత్తలు ప్రయోగాత్మకంగా ఏడు పేలోడ్లను అమర్చారు. ఇవి అంతరిక్షం నుంచి కొన్ని కీలక పరిశోధనలకు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు ఇప్పటికే ప్రకటించారు. నాలుగో దశలో పైభాగాన సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి ఆ దశ లోపలున్న పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్-2ను ప్రయోగించారు. ఇలా చేయడం ఇస్రోకు ఇది మూడవసారి. గతంలో ఎక్విప్‌మెంట్ డేగా తీసే విధానం, అనంతరం పిఓఇఎంగా మారింది. ఈ ఏడు ఉపకరణాలు అంతరిక్షంలో పనిచేస్తున్నట్లు నాలుగవ దశలోనే ఇది ఇమిడి ఉన్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. వీటి పనితీరు గురించి మీడియా వారు ప్రశ్నించగా, ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రత్యేకంగా స్పందించారు. అవి రోజుల పాటు గాని, నెలలపాటు గాని తమకు సేవలు అందించగలవని ఆయన చెప్పారు. ఒకవేళ ఆరునెలలు అవి పనిచేస్తే తాము మరింత సంతోషిస్తామని, మరిన్ని సేవలు అందుకుంటామని కూడా ఆయన అన్నారు. మొత్తంమీద ఈ ప్రయోగంలో రెండు కమర్షియల్ శాటిలైట్లతో పాటు ఏడు ఉపకరణాలు ప్రయోగించినట్లయింది. సింగపూర్ శాటిలైట్ టెలియోస్-2 బరువు 741 కిలోలు కాగా, లూమ్‌లైట్-4 ఉపగ్రహం బరువు 16 కిలోలుగా ఉంది. భూమికి 586 కిలోమీటర్ల ఎత్తులో రాకెట్ వీటిని విడిచిపెట్టింది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇది 5వ రాకెట్ ప్రయోగం కాగా, పిఎస్ఎల్‌వి రాకెట్ల ద్వారా పూర్తి కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగించడం కూడా ఇది 5వసారి. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగ అనంతరం మాట్లాడుతూ తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పిఎస్ఎల్‌వి రాకెట్ల నిర్మాణం అందుబాటులోకి వచ్చిన కారణం గా ఇకపై వందలాది రాకెట్లను మన శ్రీహరికోట నుంచి ప్రయోగించుకునే అవకాశం లభించిందని ఇనుమడించిన ఉత్సాహంతో చెప్పారు. అందులో ఎక్కువగా కమర్షియల్ ఉపగ్రహాల ప్రయోగాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

# ముంబయిని ఉతికి ఆరేసిన పంజాబ్ కింగ్స్

### 13 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

**ముంబయి, ఏప్రిల్ 22 :** ఐపిఎల్ 2023 సీజన్‌లోభాగంగా 31వ మ్యాచ్‌గా జరిగిన పంజాబ్‌కింగ్స్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ మ్యాచ్‌లో పంజాబ్‌జట్టు 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్‌గెలిచి బ్యాటింగ్‌చేపట్టిన పంజాబ్‌కింగ్స్ తొలుత ఎనిమిది వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరుసాధించింది. తర్వాత లక్ష్యఛేదనలో ముంబయి ఇండియన్స్ కొంతవరకూ తడబడింది. ఆరువికెట్లు నష్టపోయి 201 పరుగులకే మొత్తం ఓవర్లు పూర్తికావడంతో 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. శనివారం డబుల్ హీడర్ మ్యాచ్‌లుజరిగాయి. మ్యాచ్‌లో ముందు పంజాబ్‌కింగ్స్ బ్యాటర్లు రెచ్చిపోయారు. ముంబై బౌలర్లను ఉతికి ఆరేయడంతో పంజాబ్‌కింగ్స్ భారీ స్కోరును నమోదుచేసింది. శామ్‌కరన్ 29 బంతుల్లో 55పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, నాలుగు సిక్సర్లు చేసి అర్ధసెంచరీతో మెరిసాడు. హర్‌ప్రీత్‌సింగ్ భాటియా 28 బంతుల్లో 41పరుగులుచేసి నాలుగుఫోర్లు, రెండు సిక్సర్లు తన ఖాతాలో వేసుకున్నాడు. చివరిలో జితేశ్‌శర్మ ఏడు బంతుల్లో 25పరుగులుచేసాడు. ఆయన నాలుగు సిక్సులు కూడా బాదాడు. కామెరూన్‌గ్రీన్, పియూష్‌చావ్లాలు చెరో రెండు వికెట్లు సాధించారు. పంజాబ్‌కింగ్స్ జట్లు ఆరంభంలోనే వికెట్లను కోల్పోయింది. మ్యాథ్యూషార్ట్ 11పరుగులవద్ద, ప్రభ్‌సిమ్రాన్‌సింగ్ 26 పరుగులు, అథర్వ 29, లియామ్‌లివింగ్‌స్టోన్‌లు 10 పరుగులతో వెంటవెంటనే ఔట్ అయ్యారు.



అక్కడినుంచి తాత్కాలిక కెప్టెన్ శామ్‌కరణ్, హర్‌ప్రీత్‌సింగ్ జట్టునుముందుకు నడిపారు. ఇద్దరూ ధాటిగా ఆడుతూ స్కోరుబోర్డును పరుగులుపెట్టించారు. ఈ క్రమంలో ఐదో వికెట్‌కు 92 పరుగులుజోడించారు. 15 ఓవర్లుముగిసేసరికి పంజాబ్‌కింగ్స్ ఐదు వికెట్లకు 118 పరుగులుచేసింది. 16వ ఓవర్‌వేసేందుకు అర్జున్ రాగా హర్‌ప్రీత్‌సింగ్, శామ్‌కరణ్‌లు రెచ్చిపోయారు. శామ్‌కరణ్ ఆరు, నాలుగు చొప్పున బాదితే హర్‌ప్రీత్‌సింగ్ మూడుఫోర్లు ఒక సిక్సర్‌బాదాడు. దాంతో అర్జున్ 16వ ఓవర్‌లో ఏకంగా 31పరుగులు ఇచ్చుకున్నాడు. ఈ క్రమంలో ఐపిఎల్‌లో ఒక ఓవర్‌లో అత్యధికపరుగులు ఇచ్చుకున్న యశ్‌దయాల్ సరసన నిలిచాడు. ఇక చివరిలో జితేశ్‌శర్మ ఏడు బంతుల్లో 25పరుగులుచేసాడు. వీటిలో నాలుగు సిక్సులునానయి. చివరి ఐదు ఓవర్లలో పంజాబ్‌కింగ్స్ ఏకంగా 96 పరుగులుసాధించింది. దాంతో 214 పరుగుల మార్కును అందుకుంది. 215 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 201 పరుగులుమాత్రమే చేసింది. కామెరూన్‌గ్రీన్ 43 బంతుల్లో 67 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు మూడు సిక్స్‌లతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. సూర్యకుమార్‌యాదవ్ 26 బంతుల్లో 57 పరుగులుచేసాడు. ఏడేఉఫోర్లు, మూడు సిక్సర్లు రెచ్చిపోయాడు. రోహిత్‌శర్మ 44 పరుగులతోరాణించినా చివరిలో తడబడిన ముంబయి ఇండియన్స్ మ్యాచ్‌ను చేజార్చుకోకతప్పలేదు.

## వేడెక్కిన రాజకీయం

≫ నున్నారు. నిరుద్యోగ సభల నిర్వ హణ విషయంలో కాంగ్రెస్‌లో సమన్వయ లోపం మరోసారి ఏర్పడటంతో వెంటనే పరిషరించుకుంది. నల్లగొండ సభ విషయంలో ముఖ్యనేతల మధ్య వివాదం తలెత్తడంతో... అధిష్ఠానం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. చివరికి శుక్రవారమే జరగాల్సిన ఈ సభ 28వ తేదీకి వాయిదా పడింది. 24న ఖమ్మం,26న ఆదిలాబాద్,28న నల్లగొండ,30న పాలమూరు,మే1న రంగారెడ్డి జిల్లాల్లో నిరుద్యోగ సభలు జరుగుతాయి. 24న ఖమ్మంలో జరిగే నిరుద్యోగ సభకు తాను హాజరు కాలేనని మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి రాష్ట్ర నేతలకు తేల్చి చెప్పారు. అయితే సభ విజయవంతం అయ్యే విధంగా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మే నెల 4 లేదా 5 తేదీల్లో హైదరాబాద్‌కు ప్రియాంక గాంధీ రానున్నారు. ఆమె సమక్షంలో కాంగ్రెస్‌లోకి పలువురు నేతలు చేరనున్నారు.

ఇదిలా ఉండగా, బిజెపికి ఒక్కసారి అధికారం ఇవ్వాలంటూ జనంలోకి ఆ పార్టీ నేతలు వెళ్తున్నారు. వరంగల్‌లో నిరుద్యోగ మార్చ్ నిర్వహించిన బిజెపి తదుపరి 25న పాలమూరులో మార్చ్ నిర్వహించనుంది. రాష్ట్రంలో తమ పార్టీ బలోపేతం కోసం బిజెపి తీవ్రంగా శ్రమిస్తోంది. ప్రజా సంగ్రామ యాత్ర పేరిట ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజల్లోకి వెళ్తుంటే... మిగతా ఎమ్మెల్యేలు ప్రెస్ మీట్లు పెడుతూ ఎప్పటికప్పుడు కెసిఆర్ సర్కార్ వైఫల్యాలపై విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలోపేతం, తాజా రాజకీయ పరిస్థితులు,ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి చేరికలపై చర్చించేందుకు బిజెపి పార్లమెంటరీ ప్రవాస్ యోజన సమావేశాలు నిర్వహిస్తున్నారు. కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 23వ తేదీన చేవెళ్లకు రానున్నారు. ఆ రోజు లక్ష మందితో చేవెళ్లలో బిజెపి బహిరంగ సభ నిర్వహిస్తోంది. చేవెళ్ల బహిరంగ సభకు విజయ సంకల్ప సభగా నామకరణం చేశారు. చేవెళ్ల సభను విజయవంతం చేసి తీరుతామని ఇప్పటికే ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. వామపక్ష సిపిఎం,సిపిఐలు కూడా వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నాయి. బిజెపి అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కమ్యూనిస్టులు ఎండగడుతూ ముందుకు సాగుతున్నారు. మునుగోడులో బిఆర్ఎస్‌తో కలిసి పనిచేసిన వామపక్షాలు... అసెంబ్లీ ఎన్నికల్లోనూ అదే విధంగా ముందుకు సాగుతున్నాయి. ప్రొఫెసర్ కోదండరామ్ నేతృత్వంలోని తెలంగాణ జనసమితి సర్కార్ విధానాలపై పోరాడుతోంది.

**గెలుపు గుర్రాల కోసం పార్టీల వేట...**

రాష్ట్రంలోని ప్రతిపక్షాలు సొంత పార్టీలో గెలుపు గుర్రాలు లేక అధికార పార్టీ నేతలపై కన్నేశారా? అనే ప్రశ్న తాజాగా తలెత్తుతోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అలా ప్రస్ఫుటం అవుతున్నాయి కూడా. అధికార పార్టీని ఆగం చేయాలి,అందులో టికెట్ ఆశించేవారిని బయటికి లాగాలి, అసమ్మతి,అంతర్గత గొడవలతో రచ్చకెక్కేలా రగడ చేయాలి. సమయం చూసి టికెట్ ఆశ చూపించాలని ప్రతిపక్ష పార్టీలు తెగ ప్రయత్నిస్తున్నాయన్న చర్చ జోరుగా సాగుతోంది.

### గోవిందుని దర్శన టిక్కెట్ల మార్ఫింగ్‌పై

# విజిలెన్స్ ప్రత్యేక దృష్టి!

### ఎమ్మెల్సీ గుట్టురట్టుతో మరికొందరిపై అభియోగాలు?
### ● సంచలనం రేకెత్తిస్తున్న ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అక్రమాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేం కటేశ్వరస్వామి దర్శనంలో విఐపి బ్రేక్ దర్శనా లకు ప్రత్యేకతఉంది. ఈ విఐపి బ్రేక్‌లో భక్తులు ప్రోటో కాల్ బ్రేక్ దర్శనాలకు ఆనందనిలయంలో ఆలయంలోపల కులశేఖరపడి వరకు (స్వామివారి మూలవిరాట్టుకు కొంతదగ్గరగా)వెళ్ళి ప్రశాంతంగా దివ్య మంగళరూపాన్ని దర్శించుకునే భాగ్యం కలుగుతుంది. ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ రాములవారి మేడవరకు అనుమతినిస్తుంటారు. ఈ బ్రేక్ దర్శనాలకు తిరుమలలో అంత ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ దర్శనాలకోసం తమకు తెలిసిన మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎమ్మె ల్యేలు చివరకు టిటిడిబోర్డు సభ్యులు కూడా భక్తులకు విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు ఇస్తుంటారు. ఈ లేఖలను వారికి సంబంధించిన వ్యక్తిగత అసిస్టెంట్, పిఆర్‌ఒ ఇలా వ్యక్తులు నిర్వహిస్తుంటారు. ఇలా ఎవరికైనా సిఫార్సు చేసిన ప్రజాప్రతినిధులు లేఖలపై తప్పిదాలు జరిగితే ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుంది. అంతేగాక చిన్నపొరబాట్లకు, తప్పిదాలకు ఆయన నియమించుకున్న వ్యక్తిగత సిబ్బంది కారణమవుతారు. తాజాగా ఏలూరుకు చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్‌షబ్జీ స్వయంగా దర్శనాలకు హాజరువుతున్నట్లు ఆయన పేరున సిఫార్సు లేఖను పిఎ వేణుగోపాల్ తిరుమలలో అదనపు ఇఒ కార్యాలయంలో సమర్పించారు. ఈ లేఖపై 10విఐపి బ్రేక్‌దర్శన టిక్కెట్లు మంజూరుచేశారు.



దరఖాస్తులో పేర్కొన్న హైదరాబాద్ భక్తులుగాక మరికొందరిని బెంగుళూరు వాసులు ఇతర భక్తులను ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలకు తీసుకురావడం, ఆలయంలోపల విజిలెన్స్ వింగ్ టిక్కెట్ల తనిఖీ సమయంలో ఆధార్‌కార్డుల మార్ఫింగ్ జరిగి ఇతరులను దర్శనానికి తీసుకెళ్ళడం నేరంగా మారింది. దీనిపై ఏకంగా విజిలెన్స్ వింగ్ అధికారులు ఎమ్మెల్సీని అదుపులోకి తీసుకుని ఆరా తీశారు. విచారణలో పిఎ, డ్రైవర్ తప్పిదాలకు పాల్పడినట్లు గుర్తించారు. దీంతో ముగ్గురిపై పలు సెక్షన్‌ల క్రింద కేసు నమోదైంది. అయితే ఎమ్మెల్సీనే స్వయంగా శుక్రవారం ప్రోటోకాల్ బ్రేక్ సమయంలో భక్తులను దర్శనాలకు తీసుకురావడం, మార్ఫింగ్ చేసి ఇతరులకు అవకాశం కల్పించడంతో పట్టుబడ్డాడు. ఇదే కోవలో మరో 16మంది వరకుప్రజాప్రతినిధులు ఇదే తరహాలో తరచూ వ్యక్తిగతంగా తిరుమలకు వస్తుండటం, వారివెంట భారీసంఖ్యలోనే భక్తులను తీసుకువచ్చి దర్శనాలు చేయిస్తుండటంపై కూడా టిటిడి అధికారులు నిఘా ఉంచారు. ఆ 16మంది ఎవరనేది ఇప్పుడు టిటిడిలోనేగాక ప్రజాప్రతినిధుల్లో, బోర్డు మెంబర్లలో కూడా కలవరం పుట్టిస్తోంది. ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించి, తమ కుటుంబసభ్యులతోగానీ, తమ బంధువులతోగానీ తిరుమలకు వచ్చి స్వామివారి ప్రాధాన్యత దర్శనాలు చేసుకోవాల్సిన కొందరు ప్రజాప్రతినిధులు ఇలా అక్రమమార్గాల్లో వసూళ్ళకు దందాలు చేస్తున్నారనేది టిటిడి నిఘా వర్గాల సమాచారం. ఇదే నేపథ్యంలో సామాన్యభక్తులకు మరింత సత్వరం దర్శనం చేయించేందుకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

సిఫార్సు లేఖలను కుదించి దర్శనాలు మంజూరుచేస్తున్నారు. దర్శనాల దళారులను ఏరివేసి భక్తులు మోసపోకుండా చర్యలు తీసుకున్నారు. అయితే కొందరు ఇలా అక్రమమార్గంలో దందాకు తెరలేపడంతో ఇఒ కూడా సీరియస్‌గా తీసుకున్నారు. కొందరు సిఫార్సు లేఖలపై పొందిన దర్శనాల టిక్కెట్లు మార్ఫింగ్ చేసి భక్తులకు విక్రయిస్తున్న దళారుల కోసం టిటిడి విజిలెన్స్ వింగ్ వేటమొదలుపెట్టింది. దళారులను పట్టుకోవడానికి విజిలెన్స్ అధికారులు, సిబ్బంది ఏకంగా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో తిష్టవేసి తనిఖీలు చేస్తుండటం సంచలనంగా మారింది.

## గచ్చిబౌలి టిమ్స్ అభివృద్ధి ఏమైంది?

### ఆర్భాటపు ప్రారంభం తప్ప ఆచరణలో కానరాని అభివృద్ధి
### బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రుల శంకుస్థాపనలు ఆర్భాటంగా చేసారని, గచ్చిబౌలిలోని తొలి టిమ్స్ ఆసుపత్రి నేడ వైద్య సవేలు సరిగా లేక నిర్జీవంగా మారిందని బిజెపి నేత సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ ఎల్‌బినగర్, ఎర్రగడ్డ, అల్వాల్‌లలో మూడు లిమ్స్ ఆసుపత్రుల నిర్మాణానికి 2022 ఏప్రిల్ 27న దాదాపు యేదాది క్రితం ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపన చేశారని అన్నారు. దురదృష్టవశాతు దేశంలో కోవిడ్-19 మహమ్మారి మొదటి సేవ్ సమయంలో, చాలా ఆడంబరంగా 2020లో స్థాపించబడిన గచ్చిబౌలిలో మొదటి టిమ్స్ నిర్వహణను కెసిఆర్ మరిచిపోయారన్నారు. దాదాపు 495 వైద్యుల పోస్టులు మంజూరయ్యా యయని, 1500 పడకలు అందుబాటులోకి తెచ్చామన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో నర్సులను నియమించారని, కోవిడ్ తగ్గిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ, అభివృద్ధి మరిచిపోయారని, కాంట్రాక్టులపై నియమిం చిన నర్సులను తొలగించారని వైద్యుల నియామకం చేపట్టలేదని ఆరోపించారన్నారు.

## 26న ఇందిరాపార్కు వద్ద టి సేవ్ నిరుద్యోగ దీక్ష

### వైఎస్సార్‌టిపి పిఎసి సభ్యుడు పిట్ల రాంరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఈనెల 26వ తేదిన ఇందిరాపార్కు వద్ద టి సేవ్ నిరుద్యోగ దీక్ష చేపట్టనున్నట్లు వైఎస్సార్‌టిపి పిఎసి సభ్యులు పిట్ల రాంరెడ్డి మండిపడ్డారు. శనివారం టి సేవ్ నిరుద్యోగ దీక్ష ఏర్పాట్లపై వైఎస్సార్‌టిపి పిఎసి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పిఎసి సభ్యులు గట్టు రాంచందర్‌రావు, పిట్ట రాంరెడ్డి, నీలం రమేష్, కవిత, ఏపూరి సోమన్నలు పాల్గొన్నారు. అనంతరం పిట్ట రాంరెడ్డి మాట్లాడుతూ అఃలపక్షం ఆధ్వర్యంఓ నిరుద్యోగుల పక్షాన దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం దీక్షకు ఏర్పాట్లు చేస్తామన్నారు.

## అమిత్‌షా పర్యటనలో స్వల్ప మార్పులు

### ఆర్ఆర్ఆర్ బృందంతో భేటీ రద్దు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా హైదరాబాద్ పర్యటనలో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. ఢిల్లీలో అత్యవసర భేటీ దృష్ట్యా ఆర్ఆర్ఆర్ సినిమా బృందంతో ఆదివారం అమిత్ షా భేటీ రద్దయింది. ఆర్ఆర్ఆర్ సినిమా బృందంతో భేటీ లేదని బిజెపి వర్గాలు స్పష్టం చేశాయి. అరగంట పాటు నోవాటెల్‌లో బిజెపి ముఖ్య నేతలతో అమిత్ షా సమావేశం కానున్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక విమానంలో అమిత్ షా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బయల్దేరి రోడ్డు మార్గం ద్వారా చేవెళ్లకు వెళ్లనున్నారు. 6 గంటలకు హైదరాబాద్ శివారులోని చేవెళ్ల చేరుకొని పార్లమెంటరీ ప్రవాస్ యోజన సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే విజయ సంకల్ప సభలో ప్రసంగిస్తారు. సుమారు గంట పాటు ఈ సభలో అమిత్‌షా పాల్గొని... అనంతరం అక్కడి నుంచి రాత్రి 7-50 గంటకు శంషాబాద్ నుంచి కర్ణాటకు వెళ్లనున్నట్లు బిజెపి వర్గాలు వెల్లడించాయి.

## దుబాయ్‌లో జరిగే అంతర్జాతీయ ప్రదర్శనలో పాల్గొనండి

### మంత్రి కెటిఆర్‌కు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు మరో అంతర్జాతీయ కార్యక్రమానికి ఆహ్వానం అందింది. కృతిమ మేధపై దుబాయ్‌లో జరగనున్న ప్రపంచ స్థాయి ప్రదర్శనకు మంత్రి కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. జూన్ 7,8 తేదీల్లో దుబాయ్‌లోని జుమేరా ఎమిరేట్స్ టవర్స్‌లో వరల్డ్ ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) షో-మెనా 41వ గ్లోబల్ ఎడిషన్' జరగనుంది. ఈ షోకు ముఖ్య అతిథిగా రావాలని నిర్వహణా సంస్థ ట్రెస్కాన్ కెటిఆర్‌ను ఆహ్వానించింది. ప్రభుత్వ ప్రతినిధులతో పాటు ఆరోగ్య, రిటైల్,తయారీ, బ్యాంకింగ్,ఫైనాన్స్,స్థిరాస్థి,రవాణా వంటి అనేక రంగాలకు చెందిన కంపెనీల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొంటారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ఇప్పటికే విజయవంతమైన అనుభవాలు,వాటి ఫలితాలను సమావేశంలో ప్రదర్శిస్తారు.

## సిబిఐకి బదలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేయాలి

### హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన టిఎస్‌పిఎస్సీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** టిఎస్‌పిఎస్‌సి ప్రశ్న పత్రాల లీకేజీ కేసును సిబిఐకి బదిలీ చేయాలని కోరుతూ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్,తదితరులు దాఖలు చేసిన పిటీషన్‌ను కొట్టివేయాలని హైకోర్టును రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కోరింది. దర్యాప్తును సిబిఐకి అప్పగించాలన్న పిటిషన్‌పై టిఎస్‌పిఎస్సీ తరఫున లీగల్ నోడల్ అధికారి సుమతి కౌంటర్ దాఖలు చేశారు. కాన్ఫిడెన్షియల్ గదిలోని సమాచారం బయటకు వెళ్లిందన్న అనుమానంతో బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినట్లు టిఎస్‌పిఎస్సీ తెలిపింది. ఆ తర్వాత కేసు సిట్‌కు బదిలీ అయిందని... ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని హైకోర్టుకు కమిషన్ వివరించింది. ముందస్తు చర్యగా మూడు పరీక్షలు వాయిదా వేయడంతో పాటు... నాలుగు పరీక్షలను రద్దు చేసినట్లు పేర్కొంది. ఆరోపణల్లో నిజం లేదని... పిటీషన్‌ను కొట్టివేయాలని కోరారు.

## 'కస్టడీ' నుంచి సెకండ్ సింగిల్

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీకాంబినేషన్‌లోరూపొందుతున్న తెలుగు, తమిళ చిత్రం కస్టడీ. మే 12న థియేటర్లలోవిడుదల కానుంది.. ఈసినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. పోలీసుల గొప్పతనాన్ని తెలిపే ఫస్ట్ సింగిల్ సూపర్‌హిట్ అయ్యింది..తాజాగా ఈచిత్రంసెకండ సింగిల్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. టైమ్ లెస్ లవ్ అనే పాటను ఈ నెల 23న విడుదల



చేయనున్నారు.. ఇళయరాజా, ఆయన కుమారుడు యువన్ శంకర్ రాజా ట్రాక్ స్కోర్ అందించారు. పోస్టర్ సూచించినట్టుగా ఇది రెట్రో స్టయిల్ నంబర్‌గా ఆకట్టుకుంది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కుతోంది.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. ఈచిత్రానికి ఎస్ఆర్ కతీర్ సినిమాటో గ్రఫీ అందిస్తున్నారు.

**అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి క్రేజీ స్టైలిష్ స్పై యాక్షన్‌ఎంటర్‌టైనర్ ఏజెంట్.. ఈనెల 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకరప్రతిష్టాత్మకగా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఏజెంట్ ప్రమోషనల్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో భారీ అంచనాలను పెంచింది.. ఏప్రిల్ 28న ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలోహీరో అఖిల్ అక్కినేని చిత్ర విశేషాలను తెలిపారు.**



## 'ఏజెంట్'తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి

**ఏజెంట్ జర్నీ ఎలా మొదలైంది?**

నాకు లార్జన్ దేన్ లైఫ్, యాక్షన్ సినిమాలు అంటే ఇష్టం. మోస్ట్‌ఎలిజిబుల్ బ్యాచిలర్ చేస్తున్నపుడు ఎక్కడోవిన్న వెలితి.. ఆ సినిమా చాలా మంచి విజయం అందుకుంది.. నాకు యాక్సెప్టెన్స్ చాలా వరకు పెరిగింది. అయితే పర్సనల్‌ఘా నాకు ఇష్టమైన జోనర్ యాఓన్ లాక్ డౌన్ సమయంలో ఏంచేద్దామనే ఆలోచనలోఉననపుడు దర్శకుడు సురేందర్‌రెడ్డిగారినికలవటం జరిగింది.. అప్పటికే కథ ఇంకా తెలీదు.. కానీ ఏదైనా కొత్తగా ఫ్రెష్‌గా చేయాలని మాత్రం నిశ్చయించుకున్నాను.. ఒక కొత్తతరహా యాక్షన్ సినిమా చేసి ఫ్రెష్ కంటెంట్‌ని ఇవ్వాలనే ప్రయత్నంతో స్పై జోనర్‌ను ఎంపిక చేసుకుని ఏజెంట్ జర్నీమొదలైంది.

**మీ కుటుంబానికి ప్రేమకథలు బాగా నప్పుతాయి.. కానీ మీరు మాత్రం మాస్ యాక్షన్‌సినిమాలను ఇష్టపడటానికి కారణం?**

కారణం అంటే ఏం చెప్తాం... పలానా కలర్ ఎందుకు ఇష్టం అంటే ప్రత్యేకించి కారణాలు చెప్పలేం కదా.. చిన్నప్పటి నుంచియాక్షన్ సినిమాలే ఇష్టం.. రాజమౌళి గారిసినిమాలు అంటే పిచ్చి

**బాలనటుడిగా సిసింద్రీ అనే యాక్షన్ సినిమాచేశారు కదా?**

అపుడు నాకు 16 నెలలు.. అసలుఏం గుర్తులేదు(నవ్వుతూ).. ఇపుడు కూడ కొందరు సిసింద్రీ అని పిలుస్తారు.

**మీ నాన్నలా మంచి పేరు తెచ్చుకోవాలని అనుకుంటున్నారా?**


ఇప్పటికే నా ఆలోచన దృక్పథం ఏమిటంటే. అఖిల్ సినిమాకు థియేటర్‌కి వస్తే ప్రేక్షకులకు ఎక్ట్రీమ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి.. చాలా హార్డ్‌వర్క్‌చేసి , సినిమాకు ఏడాది రెండేళ్ల పట్టినా.. ప్రేక్షకులకు థియేటర్‌లోగొప్ప అనుభూతి ఇచ్చే చిత్రాలు చేయాలని ఉంది..

**ఇది వరకు కొన్ని యాక్షన్ సినిమాలు వచ్చాయి.. వాటికి ఏజెంట్ కొత్తగా ఉంటుందా?**

ఏజెంట్ చాలా ప్రత్యేకమైన చిత్రం.. మమ్ముట్టి గారు లాంటి స్టార్‌ను ఎందుకు తీసుకున్నామో విడుదల తర్వాత మీకే తెలుస్తుంది.. ఇది కేవలం ఒక్క హీరో వైపు నుంచే నడిచే సినిమా కాదు. మూడు పాత్రలు మధ్య ఇంటెన్స్ డ్రామా జరిగే సినిమా ఇది.. మమ్ముట్టిగారి పాత్రతో నేనుప్రేమలోపడిపోయాను.. అంత అద్భుతంగా వచ్చింది కథ ఓ కొత్త ప్రపంచంలో జరుగుతుంది.. కంప్లీట్‌గా న్యూ సెటప్ . కచ్చితంగా ఏజెంట్‌కు ఓ కొత్త అనుభూతి ఇస్తుంది..

**అనిల్ సుంకర నిర్మాణంలో చేయటం ఎలా అన్పించింది?**

అనిల్‌గారు చాలా ప్యాషనేట్ , డేరింగ్ ప్రొడ్యూసర్.. చాలా సపోర్ట్ ..అలాంటి నిర్మాతలు చాలా అదరుగా ఉంటారు. తప్పకుండా ఆయనతో మరో సినిమా చేస్తాను.



## అక్షయ తృతీయ సందర్భంగా పవర్‌ఫుల్ పోస్టర్

అక్షయ తృతీయ సందర్భంగా అందరికీ శ్రేయస్సులు కలగాలని కోరుకుంటూ ఆదిపురుష్ మూవీ నుంచి జై శ్రీరామ్ నామం ప్రతిధ్వనించేలా ఒక లిరికల్ ఆడియో క్లిప్‌ను మేకర్స్ విడుదలచేశారు. సంగీత ద్వయం అజయ్ అతుల్ స్వర పరిచిన ఈ గీతాన్ని హిందీ, తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల చేశారు. భక్తి పాటలు కంపోజ్ చేఉయటంలో ది బెస్ట్ అన్పిం చుకున్న ఈ మ్యూజిక్ ద్వయం మరోసారి అద్భుతమైన ట్యూన్‌తో ఆకట్టుకున్నారు. ఈపాట సినిమాకే కాకుండా ఏళ్ల తరబడి విన్పించేలా, జై శ్రీరామ్ అనే నినాదం మార్మో గేలా ఉండబోతోంది.. ఈ ట్రాక్‌కు అనుగుణంగా రాఘవ్‌గా ప్రభాస్ అద్భుత పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో శ్రీరాములు శౌర్యం, శక్తి బలం కన్పిస్తోంది.. ఓం రౌత్ దర్శకత్వం వహిం చారు. ఈచిత్రం ఈఏడాది జూఇన్ 16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

## 'మాయా మశ్చీంద్ర' టీజర్‌ను లాంచ్ చేసిన సూపర్‌స్టార్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు క్రేజీ ప్రాజెక్టు మాయా మశ్చీంద్రలో త్రిపాత్రాభినయంలో కన్పించనున్నారు. యాక్టర్, ఫిల్మ్‌మేకర్ హర్షవర్ధన దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్నిశ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కుర్‌రామ్మోహనరావు నిర్మించారు. తాజాగా ఈచిత్రం టీజర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు లాంచ్ చేశారు. టీజర్‌లో సుధీర్‌బాబు మూడు పాత్రలు, వాటి క్యారెక్టరైజేషన్‌ను పరిచయంచేసేలా ఉంది.. దుర్గ జీవితంలో గర్ల్‌ఫ్రెండ్ కావాలని తపిస్తుంటాడు.. డీజే ఏవో కారణాల వల్ల అమ్మాయిలను వద్దనుకుంటాడు. పరశురామ్ ఈ ఇద్దరినీ చంపాలనుకునే



డెడ్లీ ఓల్డ్ డాన్, టీజర్ అసాధారణంగా అదే సమయంలో వినోదాత్మకంగా ఉంది.. మిర్నాళిని రవి, ఈషారెబ్బా గ్లామరస్‌గా కన్పించారు.. హర్షవర్ధన్ యూనిక్ కథతో పాత్రలను ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశారు. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈ ద్విభాషా చిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్ , సృష్టి సమర్పిస్తున్నారు.

## 'రామబాణం' థర్డ్‌సింగిల్

గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కలయికలో వస్తున్నహ్యాట్రిక్ మూవీ రామబాణం... పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీవిశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఈచిత్రంలో గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది. తాజాగా మేకర్స్ ఈద్ శుభాకాంక్షలు తెలుపుతూ థర్డ్ సింగిల్ డేట్‌ను అనౌన్స్‌చేశారు. ఏప్రిల్ 24న నువ్వే నువ్వే పాటను విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ మేరకు అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదలచేశారు. జగపతి బాబు, ఖుష్బూ ముఖ్యతారాగణంగా నటిస్తు న్నారు. మే 5న ఈచిత్రం భారీస్థాయిలో విడుదల కానుంది



## ఐశ్వర్య రాజేష్ 'ఫర్హానా' టీజర్



డ్రీమ్ వారియర్‌పిక్చర్స్ మరో యూనిక్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. టాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్యరాజేష్ ప్రధాన పాత్రలో డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ నిర్మించిన చిత్రం ఫర్హానా.. తమిళంలో సూపర్‌హిట్ చిత్రాలను అందించిన నెల్సన్ వెంకటేశన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ హీరోయిన్ రష్మిక మందన్న ఈచిత్రం టీజర్‌ను విడుదలచేశారు. ఈచిత్రంలో ఐశ్వర్యరాజేష్ కాల్ సెంటర్‌ఉద్యోగిగా నటిస్తోంది.. విమన్ సెంట్రిక్ సినిమాలో ఫర్హానా సరికొత్తగా కన్పిస్తోంది.. ఈచిత్రంలో సాధారణ మహిళల అనుభవాలు, వారి దృష్టి కోణం ప్రజెంట్ చేసేలా ఉంటుంది.. ఈ కథ ఐశ్వర్యపాత్ర చుట్టూ తిరుగుతుందని మేకర్స్ తెలిపారు.ఆమె ఆ పాత్రను అద్భుతంగా చేశారన్నారు. మే 12న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఫర్హానా విడుదల కానుంది.

## 'భీమదేవరపల్లి బ్రాంచి' ఎల్లమ్మ పాట



ఎబి సినిమాస్ , నిహాల్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మించిన చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి.. ఈచిత్రంలో బలగం ఫేమ్ సుధాకర్‌రెడ్డి, అంజి వల్లగమాన్ ప్రధానపాత్రల్లో నటించారు. రమేష్‌చెప్పాల దర్శకత్వం వహించారు. డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ప్రఖ్యాత రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ,సీనియర్ నేత అద్దంకి దయాకర్ నటించటం విశేషం.. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది.. ఇటీవల ప్రముఖులకు ప్రివ్యూషోను ప్రదర్శించారు.. నిర్మాత మాట్లాడుతూ, మంచి కథను కామెడీ వేలో చెప్పటం వల్ల ప్రేక్షకులకు రీచ్ అవుతుందని అన్నారు.

## 'విరూపాక్ష'కు మెగాస్టార్ అభినందన



సుప్రీమ్ హీరోసాయిధరమ్‌తేజ్ నటించిన తాజా చిత్రం విరూపాక్ష.. ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ బజ్‌తో సక్సెస్‌ఫుల్‌గా రన అవుతోంది.. బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ప్రేక్షకుల అభినందనలతోపాటు విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్న ఈచిత్రంలో హీరోయిన్‌గా సంయుక్త మీనన్ నటించింది. కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహించారు.. యువనిర్మాత బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి ,సుకుమార్ రైటింగ్స్ సంస్థల సంయుక్త నిర్మాణంలో సక్సెస్‌ఫుల్ నిర్మాత బివిఎస్ ఎన్‌ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈచిత్రం విజయాన్ని పురస్కరించుకుని మెగాస్టార్ చిరంజీవి, హీరో సాయిదరమ్‌తేజ్‌కు, చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు. విరూపాక్ష చిత్రానికి వస్తున్న అద్భుతమై స్పందన చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. సాయిధరమ్‌తేజ్‌మళ్లీ ఓ బ్లాక్‌బస్టర్ విజయంతోప్రేక్షకుల ముందుకు రావటం హ్యాపీగా ఉందన్నారు.. టోటల్ యూనిట్‌కు హృదయపూర్వక అభినందనలు అంటూ మెగాస్టార్ తన ఆనందాన్ని ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు.

## 'నాంది' కంటే 10రెట్లు ఇంటెన్స్ ఉంటుంది: అల్లరి నరేష్

నాంది చిత్రంతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరి నరేష్ , విజయ్ కనకమేడల మరోయూనిక్ , ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో వస్తున్నారు. షైన్‌స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. ఇప్పటికేప్రమోషనల్ కంటెంట్ ఉగ్రంపై అంచనాలను పెంచింది.. మే 5న ఈచిత్రం విడుదల కానుంది.. కాగా ట్రైలర్‌ను ఖమ్మంలో ఘనంగా విడుదల చేశారు.. ముఖ్యఅతిథిగా తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ట్రైలర్‌ను విడుదల చేశారు. అల్లరి నరేష్ మాట్లాడుతూ, ఈచిత్రం తన కెరీర్‌లో 60వ చిత్రమన్నారు.. ఈచిత్రం టీం మొత్తం



హార్డ్‌వర్క్‌చేసిందన్నారు.. నిర్మాతలు పెద్ద బ్యానర్‌లో సినిమా చేయటం చాలా ఆనందంగా ఉందనానరు. మే 5న ఈచిత్రం మీముందుకు రాబోతోందని అన్నారు.. ఉగ్రంలో మిస్సింగ్ కేసుల గురించిచెప్పటం జరిగిందన్నారు. చాలా రీసెర్చ్ చేసిన కథ అన్నారు. నాంది కంటే పది రెట్లు ఇంటెన్స ఉంటుందన్నారు. కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, దర్శకుడు విజయ్ కనకమేడల, నిర్మాత హరీష్ పెద్ది, అబ్బూరి రవి, తూమ్ వెంకట్ తదితరులు మాట్లాడారు.

## 'సెల్ఫిష్' నుంచి చైత్రగా ఇవానా పరిచయం

తొలిచిత్రం రౌడీ బాయ్స్‌తో ఆకట్టుకున్నయంగ్ హీరో అశిష్‌రెడ్డి, నూతన దర్శకుడు కాశీ విశాల్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్‌ల శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్ సెల్ఫిష్..తో వస్తున్నారు. ఇందులో ఆశిష్ మాస్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు. గతంలో విడుదల చేసిన పోస్టర్లలో రెక్లెస్ యాటిట్యూడ్ చూపించారు.. ఇపుడు ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న ఇవానాను చైత్ర పాటలో పరిచయం చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ ఇవానా ఏదో ఆందోళనలో ఉన్నట్టుగా కన్పించగా, ఆశిష్ ఆమెను తదేకంగా చూస్తున్నట్టు కన్పించారు.. ఐడీ కార్డ్ సూచించినట్టుగా ఇవానా ఇందులో ఫైనాన్షియల్ ఎనలిస్ట్‌గా కన్పిస్తోంది.. ఈ కథ హైదరాబాద్‌లోని పాతబస్తీలో జరుగుతుంది.. ఆశిష్ సెల్ఫిష్ ఓల్డ్ సిటీ వ్యక్తిగా కన్పిస్తారు.. అతను జీవితంలో తీపిని మాత్రమే కోరుకునే వ్యక్తిగా ఉంటాడు. ఈచిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.



## హారర్ కామెడీ కాన్సెప్ట్‌తో ఓ మంచి ఘోస్ట్

తెలుగు తెరపై మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎన్నో సినిమాలకు పనిచేసి,మరెన్నో విలువైన పాట లను అందించిన అనూప్ రూబెన్స్ సమర్పణలో మార్క్‌సెట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై డాక్టర్ అభినికా ఐనబా తుని నిర్మాతగా శంకర్ మార్తాండ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం ఓ.ఎం.జి ( ఓ మంచి ఘోస్ట్) హారర్ కామెడీ జోనర్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు..



ఈమేరకు ఫస్ట్‌లుక్ అండ్ గ్లింప్స్‌ను ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ చేతులమీదుగా ప్రారంభించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. తన చేతుల మీదుగా పోస్టర్‌ను రివీల్ చేయటం సంతోషంగా ఉందన్నారు.. సినిమా పోస్టరే చాలా ఆసక్తికరంగా ఉందని చెప్పారు.. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, దర్శకుడు శంకర్ మార్తాండ , మాట్లాడుతూ, ఇది కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

## ఈనెలాఖరున రాబోతున్న 'విద్యార్థి'

చేతన్ చీను, బన్నీ వోక్స్ జంటగా నటించిన చిత్రం 'విద్యార్థి'.. మధు మదాసు దర్శకత్వంలో మహాస్ క్రియేషన్స్ పతాకంపై ఆళ్ల వెంకట్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం కాన్సెప్ట్ పోస్టర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. నిర్మాత



డిఎస్ రావు ఆధ్వర్యంలో ఈనెల 29న ఈచిత్రం విడుదలచేస్తున్నారు.. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోడిఎస్ రావు మాట్లాడారు.. ఈచిత్రంఆద్యంతం ఉత్కంఠగా ఉందన్నారు.. దర్శకుడికి ఇదితొలిచిత్రమైనా చాలా లావిష్‌గా తీశారన్నారు.చేతన్ మంచి స్టార్ అవుతాడని అన్నారు. ఈసినిమాపై నమ్మకంతో విడుదల చేయటానికి ముందుకొచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు మధు మాదాసు, హీరో చేతన్ చీను తదితరులు మాట్లాడారు. త్వరలో ప్రీరిలీజ్ వేడుక జరిపి ఈచిత్రాన్నిఈనెల 29న విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు.

# వేసవిలో మామిడి..



## మ్యాంగో లస్సీ



## మ్యాంగో ఐస్‌క్రీమ్

మామిడి పండు చూడగానే నోరూరు తుంది. అయితే మండు వేసవిలో మామిడి పండుతో చల్లని చల్లని లస్సీ చేసుకొని తాగితే ఎంతో ఉపశమనంగా అనిపిస్తుంది.

**కావలసినవి :** తాజా మామిడి గుజ్జు- ఒక కప్పు, యోగర్ట్- ఒక కప్పు, చల్లని పాలు లేదా నీళ్లు- సగం కప్పు, చక్కెర- రెండు టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి - పావు టీస్పూన్, అలంకరణ కోసం కొద్దిగా పిస్తా.

**తయారీ:** మిక్సీలో మామిడి పండు గుజ్జు వేసి మెత్తని పేస్టులా చేసుకొని ఒక పెద్ద గిన్నెలోని తీసుకోవాలి. ఇప్పుడు అదే గిన్నెలో యోగర్ట్ తరువాత చల్లని పాలు లేదా నీళ్ల పోయాలి. చక్కెర, యాలకుల పొడి కూడా వేసి బాగా కలపాలి. మ్యాంగో లస్సీని గ్లాసులో పోసి పిస్తాతో అలంకరించి సర్వ్ చేయాలి.

**కావలసినవి :** పాలు- ఒకకప్పు, క్రీమ్- మూడు కప్పులు, మామిడిపండు గుజ్జు - ఒక కప్పు, మామిడిపండు ముక్కలు - ఒక కప్పు, కస్టర్డ్ పౌడర్ - ఒక టేబుల్‌స్పూన్, వెనీలా - ఒక టేబుల్ స్పూన్, పంచదార-ఒక కప్పు.

**తయారీ :** ఒక పాత్రలో పావు కప్పు పాలు తీసుకొని, అందులో కస్టర్డ్ వేసి కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. మిగిలిన పాలను మరొక పాత్రలో తీసుకొని పంచదార వేసి వేడి చేయాలి. పంచదార కరిగి, పాలు మరుగుతున్న సమయంలో కస్టర్డ్ మిశ్రమం వేసి కలుపు కోవాలి. కాసేపు మరిగిన తరువాత స్టవ్‌పై నుంచి దింపుకొని చల్లారనివ్వాలి. తరువాత మ్యాంగో ప్యూరీ, మామిడిపండు ముక్కలు క్రీమ్, వెనీలా వేసి కలుపుకోవాలి. మూత గట్టిగా ఉండే పాత్రలోకి మిశ్రమాన్ని మార్చుకుని ఫ్రిజ్‌లో పెట్టాలి. కాసేపయ్యాక ఫ్రిజ్‌లో నుంచి తీసి బాగా కలియబెట్ట మళ్లీ ఫ్రిజ్‌లో పెట్టి మ్యాంగో ఐస్‌క్రీమ్ సర్వ్ చేయాలి. ❑

## ఆమ్ పన్నా



పచ్చి మామిడి కాయలతో చేసే ఈ డ్రింక్‌ను ఒకసారి రుచిచూస్తే మళ్లీ మళ్లీ తాగుతారు. ఆమ్ పన్నాను ఎలా తయారు చేయాలంటే..

**కావలసినవి :** పచ్చి మామిడికాయలు-రెండు, పంచ దార-కొద్దిగా, ఉప్పు-ఒక టీస్పూన్, బ్లాక్ రాక్ స్టాల్, జీలకర్ర పొడి- రెండు టీస్పూన్లు, పుదీనా ఆకులు- కొన్ని, ఐస్‌క్యూబ్స్ - తగినన్ని.

**తయారీ విధానం :** మామిడికాయల లోపలి భాగం మెత్తగా అయ్యేవరకు ఉడికించాలి. చల్లారిన తరువాత మామిడికాయల తొక్కతీసి, లోపలి భాగాన్ని గుజ్జుగా చేయాలి. ఇప్పుడు మిక్సీలో మామిడికాయ గుజ్జు వేసి, పంచదార, ఉప్పు, బ్లాక్ రాక్‌సాల్ట్, జీలకర్రపొడి వేసి బ్లెండ్ చేసుకోవాలి. పుదీనా ఆకులతో గార్నిష్ చేసుకుని ఐస్‌క్యూబ్స్ వేసి చల్లగా ఉండగానే తాగాలి.

# తనను తాను త్యాగం చేసుకొని..

**ఇంట్లో ఒక ఐఎఎస్ అధికారం ఉంటేనే గొప్ప అలాంటిది ఆ ఇంట్లో ఇద్దరున్నారు. ఇద్దరూ అమ్మాయిలు. వాళ్లని కలెక్టరమ్మలని చేయడం కోసం వాళ్లమ్మ చేసిన త్యాగం కూడా చిన్నదేం కాదు. ఆమె కూడా యూపిఎస్సీ విజేతనే. ఇంతకీ ఆ తల్లీ కూతుళ్లు ఎవరు? ఆమె చేసిన త్యాగం ఏంటి? టీనా దాబీ, రియాదాబీ.. వాళ్లమ్మ హిమానీకాంబ్లే.. ఇప్పుడు ఎంతోమందికి స్ఫూర్తిగా మారారు.**

రాజస్థాన్‌లోని జైసల్మేర్‌కి కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తోంది టీనాదాబీ. అదే రాష్ట్రంలోని.. అల్వార్‌కి కలెక్టర్ రియాదాబీ. టీనా 2016 టాపర్‌గా నిలిచి అందరి దృష్టినీ ఆకర్షించింది. అప్పటికి రియా హైస్కూల్ విద్యార్థిని. అక్క సాధించిన విజయం. అమెలోనూ ఐఎఎస్ సాధించాలన్న స్ఫూర్తిని రగిల్చింది. అలా రియా కూడా 2020లో సివిల్స్ సాధించింది. ఈ అక్కాచెల్లెళ్లిద్దరికీ యువతలో ఎంత ఫాలోయింగ్ ఉందంటే.. ఇన్‌స్టాగ్రామ్, ట్వీట్టర్లలో లక్షలమంది వీళ్లని అనుసరిస్తుంటారు. టీనాకి ఇన్‌స్టాలో 16 లక్షలు, ట్విట్టర్‌లో నాలుగు లక్షలమంది అనుసరిస్తున్నారు. చెల్లెలు రియాకి ఇన్‌స్టాలో ఐదున్నరలక్షల మందికి పైగా అభిమానులున్నారు. అందుకే వీళ్లని అభిమానంగా సెలబ్రిటీ కలెక్టరమ్మలంటారంతా! వీళ్లిద్దరినీ తీర్చిదిద్దిన గొప్పతనం తల్లి హిమానీ కాంబ్లేదే. ఇందుకోసం ఆమె తన కెరియర్‌నే వదులుకున్నారు.



**తన కలని త్యాగం చేసి..** టీనా, రియాలు చదువుల్లో చురుగ్గా ఉండటం చూసి తన కెరియర్‌నే త్యాగం చేశారు హిమానీ కాంబ్లే. భూపాల్‌లోని మౌలానా అజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ టాపర్ ఆమె. యూపిఎస్సీ రాసి ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ (ఐఈఎస్) ఆఫీసర్ అయ్యారు. ఎన్నో కలలు, ఆశయాలతో ఐఈఎస్ అయిన ఆమె పిల్లల లక్ష్యాలకు ప్రాధాన్యమిచ్చారు. ఉద్యోగం చేస్తూ కూడా పిల్లలను చదివించొచ్చు. కానీ వాళ్ల కోసం తన పూర్తి సమయాన్ని కేటాయించాలనుకున్నారు. యూపిఎస్‌సి కొట్టడం ఎంత కష్టమో నా కంటే ఎక్కువగా ఎవరికి తెలుసు? అందుకే పిల్లల కలలని నిజం చేయడం కోసం నా ఉద్యోగం వదలుకున్నా అంటారామె. నాన్న బిఎస్ఎన్ఎల్‌లో జనరల్ మేనేజర్. అమ్మ మా చదువుల కోసం వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుంది. ఆడపిల్లలు మగ పిల్లలకన్నా తీసిపోరని పదేపదే చెప్పింది. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి, ఆ దిశగా అడుగులేయడానికి పూర్తి స్వేచ్ఛనిచ్చింది. ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవడమెలాగో మాకు అమ్మే నేర్పింది. తనను తాను త్యాగం చేసుకొని మమ్మల్ని ఉన్నతంగా తీర్చిదిద్దన అమ్మకంటే మాకెవరూ ఎక్కువకాద'ని చెబుతుంది టీనా.



**టాపర్‌గానే కాదు..** గూగుల్‌లో అత్యధికంగా వెతికే సెలబ్రిటీల జాబితాలో టీనా కూడా ఒకరు సివిల్స్ టాపర్‌గా నిలిచే నాటికి ఆమెకు 22 ఏళ్లే. మొదటి సారి ఓ దళిత అమ్మాయి టాపర్ అయ్యిందంటూ ప్రశంసలు వెల్లువెత్తాయి. అది మొదలు ఐఎఎస్ కావాలని కలలు కనే లక్షలాదింది ఆమెని అనుసరించడం మొదలుపెట్టారు. ఆ తర్వాత ఆమె వివాహం. రెండో పెళ్లి కూడా పెద్ద సంచలనమే. అయినా ఆమెని అనుసరించేవారి సంఖ్య ఏ మాత్రం తగ్గలేదు. కలెక్టర్‌గా ఆమె నిర్ణయాలనినే కాదు తన స్టైల్‌ని అభిమానించే వాళ్లూ ఎక్కువే . ఆమె పెట్టే ఒక్కో వీడియోకి లక్షల వీక్షణలుంటాయి.

**చెల్లితో కలిసి...** పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం ప్రధానాంశాలుగా సాగే అమృతసేన్ రచనలంటే టీనాకి చాలా ఇష్టం. ఆ పుస్తకాల ప్రభావంతోనే ప్రజాసేవలో అడుగుపెట్టానంటుంది టీనా. పుస్తకాలు చదివే సైఆమాజికపరమైన ఎన్నో అంశాలపై అవగాహన, స్ఫూర్తి పొందా. విధుల్లో పారదర్శకంగా ఉండటానికి అవే కారణం. మనల్నిచూసి మరికొందరు స్ఫూర్తి పొదాలనుకుంటా' అని చెప్పే టీనా సమయం ఉన్నప్పుడల్లా మధుబని చిత్రాలని వేసి ఒత్తిడిని దూరం చేసుకుంటుందట. ఇక అక్క ప్రభావంతో ఐఎస్ అయిన రియా రాజస్థాన్ గ్రామాల్లో ఎంతోమది మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. పిల్లల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నందుకు ఆ అధికారులని సస్పెండ్ చేసి సామాజిక మాధ్యమాల్లో లక్షలమంది అభిమానులని సంపాదించుకుంది. ❑

చెలి చిట్కా

గోడలపై పెన్సిల్, పెన్ను మరకలు పోవాలంటే శుభ్రమైన వస్త్రాన్ని పాలలో ముంచి తుడిస్తే సరి. ❑



# అందమైన కళ్ల కోసం క్రీమ్



**అందంలో కళ్లదీ ప్రధాన పాత్రే. అందుకే స్కిన్ కేర్ రొటీన్‌లో ఐ క్రీమ్ కూడా తప్పనిసరి అయ్యింది. మరి అది మీ అవసరాలకు తగినదేనా? సరిచూసుకోండి.**

- కళ్ల కింద నల్లని వలయాలు.. మనలో చాలామంది సమస్యే. లేత రంగు చర్మం ఉన్నవారికి ఇది మరీ ఎక్కువగా కనిపిస్తుంటుంది. నిద్రలేమి, కొన్ని రకాల అలర్జీలు ఇందుకు ప్రధాన కారణాలు. దీనికి కెఫిన్, విటమిన్ సి గుణాలున్న వాటిని ఎంచుకోవాలి. కెఫిన్ కళ్లకింది రక్తనాళాల వాపును తగ్గిస్తే.. విటమిన్ సి మెరుపును అందిస్తుంది.
- అలసిపోవడం, గంటల తరబడి నీరు తాగకపోవడం వంటివి కళ్ల ఉబ్బినట్లుగా చేస్తాయి. ఇలాంటివాళ్ల యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వాటిని ఎంచుకోవడం మంచిది. గట్టి క్రీమ్ తరహావి కాకుండా జెల్ లేదా నీటి ఆధారిత మైన వాటిని ఎంచు కోవాలి. మసాజర్‌ను వాడితే ఇంకా మంచిది.
- కళ్లకింద ఎర్రబడటం, చిన్న దద్దుర్లు వంటివి అక్కడి చర్మం పొడిబారడం కారణంగా వస్తాయి. నూనె గ్రంథులు కుచించుకుపోవడం వల్ల ఇలా అవుతుంది. గ్లిజరిన్, హ్యాలురోనిక్ ఆసిడ్ ఉన్నవాటిని ఎంచుకోవాలి. ఇవి ఆ సున్నిత చర్మానికి కావాల్సి న తేమను అందిస్తాయి.
- ముఖంపై ముడతలు ముందు కనిపించేది కళ్ల దగ్గరే! మన ముఖకవళికలు, ఎండ ప్రభావం, కొల్లాజెన్ తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలున్నాయి. పరిష్కారంగా రెటినాల్ ఉన్నవి ఎంచుకుంటే సరి. ఇది కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్స హిస్తుంది. ❑

# నాన్‌వెజ్ పచ్చళ్లు

## చికెన్ పచ్చడి..

**కావలసినవి :** బోన్‌లెస్ చికెన్: కిలో, కారం: కప్పు, ఉప్పు: ముప్పావు కప్పు, గసగసాలు: 3 టేబుల్‌స్పూన్లు, అల్లం:50 గ్రా, వెల్లుల్లి: పావుకిలో, నిమ్మరసం, అరకప్పు, జీలకర్ర పొడి- టీస్పూను, మెంతిపొడి, టీస్పూను, జీలకర్ర:2 టీస్పూన్లు, ఆవాలు:2 టీస్పూన్లు, పసుపు: టీస్పూను, నూనె:సరిపడా, మసాలా కోసం: ధనియాలు: 3 టేబుల్‌స్పూన్లు, లవంగాలు: ఆరు, దాల్చినచెక్క, రెండు అంగుళాలముక్క, యాలకులు: టీస్పూను, అనాసపువ్వు: ఒకటి 'ఇవన్నీ బాణలిలో ఓ రెండు నిమిషాలు వేయించి చల్లారాక పొడి చేయాలి), నూనె అరకిలో



**తయారుచేసే విధానం :** • గసగసాలు వేయించాలి. మిక్సీలో వేసి మెత్తగా అయ్యాక అల్లంవెల్లుల్లి కూడా వేసి తిప్పాలి. •. చికెన్ ముక్కల్ని ఉప్పు, పసుపు వేసికడిగి పక్కన ఉంచాలి. బాణలిలో నూనె వేసి ముక్కల్ని కొంచెంకొంచెంగా వేసి మీడియం మంటమీద బాగా వేయించాలి. తరువాత బాణలిలో నాలుగైదు టేబుల్‌స్పూన్ల నూనె మాత్రమే ఉంచి ఆవాలు, జీలకర్ర వేసి వేయించాలి. తరవాత అల్లంవెల్లుల్లిముద్ద, పసుపు, గరంమసాలా వేసి బాగా వేయించి చల్లారనివ్వాలి. • ఇప్పుడు వెడల్పాటి గిన్నెలో కారం, ఉప్పు, జీలకర్రపొడి, మెంతిపొడి వేసి కలపాలి. ఆరిన తరవాత వేయించిన పోపు, వేయించి పక్కన ఉంచిన చికెన్ ముక్కలు వేసి బాగా కలపాలి. చివరగా నిమ్మరసం సరిపోలేదనుకుంటే మరికాస్త నిమ్మరసం పిండుకుంటే సరి.

## మటన్ పచ్చడి



**కావలసినవి :** మటన్‌ముక్కలు : పావుకిలో, ఉప్పు:తగినంత, మంచినీళ్లు: అరకప్పు, అల్లం తురుము: టేబుల్‌స్పూను, వెల్లుల్లి రెబ్బలు: 50 గ్రా.. గసగసాలు: టేబుల్‌స్పూను, జీలకర్రపొడి: అరటీస్పూను, మెంతిపొడి, అరటీస్పూను, కారం: పావుకప్పు, నూనె: సుమారుగా కప్పు, మసాలాకోసం: ధనియాలు: టేబుల్‌స్పూను, యాలకులు: రెండు, లవంగాలు: రెండు, అనాసపువ్వు: కద్దిగా, దాల్చినచెక్క, అంగుళం ముక్క.

**తయారు చేసే విధానం :...** • మసాలాకోసం తీసుకున్నవన్నీ వేయించి పొడిచేసి ఉంచాలి. • మటన్‌ముక్కల్ని కడిగి ఉప్పు, పసుపు జోడించి కుక్కర్‌లో వేసి నీళ్ల పోసి ఉడికించాలి. • తరవాత బాణలిలో నూనె వేసి మటన్ ముక్కలు బాగా వేయించి తీయాలి. అందులోనే అల్లం వెల్లుల్లి, గసగసాల ముద్ద వేసి వేగనివ్వాలి. తరవాత మసాలాపొడి, పసుపు వేసి వేగాక వేయించి దించి చల్లారనివ్వాలి. • ఓ గిన్నెలో ఉప్పు, కారం, మెంతిపొడి, జీలకర్రపొడి వేసి కలపాలి. తరవాత వేయించిన మటన్ ముక్కలు వేసి కలపాలి. ఇప్పుడు వేయించిన అల్లంవెల్లుల్లి గసాలముద్ద, మసాలా మిశ్రమం వేసికలపాలి. చివరగా నిమ్మరసం పిండితే సరి.

## చేప పచ్చడి



**కావలసినవి :** చేపముక్కలు:అరకిలో, పసుపు: టీస్పూను, కారం : 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు :తగినంత, నూనె: అరకప్పు, ఆవాలు : అరటీస్పూను, మెంతులు : అరటీస్పూను, అల్లంవెల్లుల్లి : 2 టేబుల్‌స్పూన్లు, మిరియాలపొడి : టేబుల్‌స్పూను, పచ్చిమిర్చి : ఐదు, కరివేపాకు రెబ్బలు : ఎనిమిది.

**తయారుచేసే విధానం ....** • చేపముక్కలకు టీస్పూను కారం, అరటీస్పూను మిరియాలపొడి, పావుటీస్పూను పసుపు, కొద్దిగా ఉప్పు పట్టించి సుమారు అరగంటసేపు నాననివ్వాలి. •. బాణలిలో నూనె వేసి చేపముక్కల్ని వేయించి తీయాలి. అడుగున కాస్త నూనె ఉంచి అందులో ఆవాలు, మెంతులు, కరివేపాకు వేసి వేయించాలి. మిగిలిన కారం, మిరియాలపొడి, పసుపు ఉప్పు వేసి కలపాలి. తరవాత అందులో వేయించిన ఏపముక్కలు వేసికలపాలి.

## రొయ్యల పచ్చడి

**కావలసినవి :** పొట్టు తీసిన రొయ్యలు : పావుకిలో, ఉప్పు: తగినంత, కారం : 2 టేబుల్‌స్పూన్లు, పసుపు : అరటీస్పూను, నూనె: సరిపడా, అల్లంవెల్లుల్లి: టేబుల్‌స్పూను, పచ్చిమిర్చి : రెండు కరివేపాకు : 2 రెబ్బలు, ఆవాలు : టీస్పూను, మెంతులు: టీస్పూను, గరంమసాలా : టీస్పూను.




**తయారు చేసే విధానం :** • రొయ్యల్ని శుభ్రంగా కడిగి, కొద్దిగా ఉప్పు, టేబుల్‌స్పూను కారం, చిటికడు పసుపు పట్టించి ఓ గంటసేపు నాననివ్వాలి. • నాన్‌స్టిక్‌పాన్‌లో ఆవాలు, మెంతులు వేసి వేయించాలి. చల్లారాక మిక్సీలో వేసి పొడి చేసి పక్కన ఉంచాలి. • బాణలిలో నూనె వేసి కాగాక రొయ్యలు వేసి అందులోని నీరంతా ఆవిరైపోయేవరకే వేయించాలి. తరవాత వాటిని పక్కకు తీసి పూర్తిగా చల్లారనివ్వాలి. • మరో బాణలిలో కప్పు నూనె వేసి చిటపటన్నాక అల్లంవెల్లుల్లి వేసి వేయించాలి. తరవాత పచ్చిమర్చి, కరివేపాకు కూడా వేసి వేగాక మిగిలిన పసుపు, కారం, గరంమసాలా వేసి ఓ నిమిషం వేయించి చల్లారనివ్వాలి. తరవాత అందులో వేయించి తీసిన రొయ్యలు వేసి బాగా కలిపి నిమ్మరసం పిండి నిల్వ చేసుకోవాలి. ❑

# కీడుకు ప్రతికీడు చేయకు..

అంతర్వాణి

'బాధపడువారికి చేయబడిన బలాత్కారమును బట్టియు దరిద్రుల నిట్టూర్పులను బట్టియు నేనిప్పుడే లేచెదను రక్షణను కోరుకొనువారికి నేను రక్షణ కలుగజేసెదను అని యెహోవా సెలవిచ్చుచున్నాడు' (కీర్తన 12:5). విశ్వాసులకు అనేక శ్రమలు, హింసలు, బాధలు కలుగుతుంటాయి. అయితే ప్రతీకారానికి మనం పూనుకోకూడదు. 'కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు, మనుష్యులందరి దృష్టికి యోగ్యమైనవాటిని గూర్చి ఆలోచన కలిగి యుండుడి. శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి. ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి-పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది. కాబట్టి, నీ శత్రువు ఆకలిగొనియుంటే అతనికి భోజనము పెట్టుము, దప్పిగొనియుంటే దాహమిమ్ము..కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము' (రోమా 12:17-21). మన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో, మన సహపనివారితో, తోటివిశ్వాసులతో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. మనల్ని ఆత్మీయంగా బల పరిచేందుకు దేవుడే వారిని మనకు వ్యతిరేకంగా మార్చవచ్చు. అవును సమస్యలు, ఇబ్బందులు ఎదురైనప్పుడే మనం దేవుడి శక్తిని ఆశ్రయించగలం. ఆయన సన్నిధిలో భారంగా ప్రార్థించగలం. అయితే మనలోని భావోద్వేగాలు కొన్నిసార్లు దేవుడి నిర్ణయానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసేలా ప్రేరేపిస్తుంటాయి. తద్వారా తోటివారితో వాదోపవాదాలకు దిగడమేకాకుండా కోపాన్ని ప్రదర్శించవచ్చు. లేదా వారిపై ప్రతీకారచర్యలకు పూనుకోవచ్చు. కాబట్టి తొందరపడి మనం ఎలాంటి కీడుకు ప్రతికీడుకు పూనుకోకుండా, సమస్తం చేయగల సమర్థవంతుడైన దేవుడికే వదిలివేయాలి. కొన్నిసార్లు మనం నిందల్ని, అవమానాలను సైతం భరించాల్సి రావచ్చు. అయినా పర్వాలేదు. సహనంతో దేవుడిపై విశ్వాసంతో మౌనంగా ఉండడమే అన్నింటికంటే ఉత్తమమైనది. విదేశాల్లోని కొన్ని దేశాల్లో ఎవరికైనా కోపం వస్తే వెంటనే బెడ్‌రూమ్‌లోకి వెళ్లి కొద్దిసేపు మౌనంగా, ఒంటరిగా గడిపేపి రావాలి. ఈ అలవాటును తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పుడే నేర్పిస్తుంటారు. ఇది మంచిది కూడా. ఇదే విధానాన్ని మనం అన్ని స్థలాల్లో పాటిస్తే ఇంకా మంచిది. అయితే మనల్ని ద్వేషించేవారి రక్షణ గురించి తప్పనిసరిగా మనం ప్రార్థించాలి. మనం కూడా ఒకప్పుడు దేవుడికి వ్యతిరేకంగా ఎన్నో పొరపాట్లను చేశాం. మనల్ని క్షమించిన దేవుడు కూడా క్షమించబడాలనే ఆశయం మనకుండాలి. అప్పుడే మనల్ని దేవుడు దీవిస్తాడు.



-పి.వాణిపుష్ప

# బుజ్జాయికి దెబ్బతగలకుండా..

పిల్లలు పాకుతున్నప్పుడు వాళ్లని ఎంతని ఆపుతాం. ఇల్లంతా తిరిగేస్తుంటారు. అలా ఏ మూలకో వెళ్లినప్పుడు కబోర్డ్, తలుపులు, కిటికీల కొనలు తగిలే ప్రాదం ఉంది. వెనక్కి పడినా తలకి బలమైన గాయమవుతుంది. అలాకాకండుడా చిన్నారుల తలకు ఈ హెడ్ ప్రొటెక్టర్‌ని పెడితే ఏ మూలకు వెళ్లినా దెబ్బ తగలకుండా కాపాడుతుంది. నచ్చిందా మీ బుజ్జాయికీ పెట్టేయండి మరి. ❑



# లక్నోసూపర్ జెయింట్స్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం



## ఏడుపరుగుల తేడాతో లక్నో జట్టు ఓటమి

**లక్నో:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ ఊహించని రీతిలో విజయం సాధించింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో కేవలం 136 పరుగుల లక్ష్యాన్ని అద్భుతరీతిలో కాపాడుకోగలిగింది. ఏడు పరుగుల తేడాతో గుజరాత్‌జట్టు గెలిచింది. చివరి ఓవర్‌లో లక్నో విజయానికి 12 పరుగులు అవసరం కాగా మోహిత్‌శర్మ వేసిన లాస్ట్ ఓవర్‌లో రెండో బంతికి కెఎల్‌రాహుల్, మూడో బంతికి స్టొయినిస్‌లు ఔట్ అయిపోగా నాలుగో బంతికి బదౌని,ఐదో బంతికి దీపక్‌హుడాలు రనౌట్‌గా వెనుదిరిగారు. దాంతో ఓవరాల్‌గా చివరి ఓవర్‌లో లక్నో నాలుగుపరుగులే చేయగలిగింది.

సీజన్‌లో ఆరోమ్యాచ్ ఆడిన గుజరాత్‌కు ఇది నాలుగో గెలుపు కాగా ఏడో మ్యాచ్ ఆడిన లక్నో జట్టుకు ఇది వరుసగా మూడో ఓటమి కావడం గమనార్హం. 136 పరుగుల లక్ష్యఛేదనలో లక్నో సూపర్‌జెయింట్స్ కెప్టెన్ కెఎల్‌రాహుల్ 68 పరుగులుచేసాడు. ఆతనికి ఓపెనర్ కెయిల్ మేయర్స్ 24పరుగులతో తోడుగా నిలిచాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకువచ్చిన కృనాల్ పాండ్య 23 పరుగులు చేసాడు. దాంతో 14.3 ఓవర్లు ముగిసే సమయానికి లక్నోటీమ్ రెండు వికెట్లనష్టానికి 106 పరుగులుచేసింది. కానీ అక్కడినుంచే గుజరాత్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేస్తూ వచ్చారు. దాంతో కెఎల్‌రాహుల్ కనీసం స్ట్రైక్ కూడా రొటేట్ చేయలేకపోయాడు. అలాగే నికొలస్ పూరన్ ఏడు బంతుల్లో ఒకే ఒక్కపరుగుచేసాడు. సిక్స్‌కోసం వెళ్లి మళ్లీ మూల్యం చెల్లించాడు.

చివరి ఓవర్‌లో బదోని ఎనిమిది, స్టొయినిస్,దీపక్ హుడాలు నిరాశపరిచారు. కెప్టెన్ రాహుల్‌కూడా ఒత్తిడికి గురయి తొందరపడ్డాడు. దాంతో గెలిచే మ్యాచ్‌ని చేజేతులా లక్నో టీమ్ చేజార్చుకుంది. అంతకుముందు హార్ధిక్ పాండ్య 66 పరుగులు చేసాడు. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన టైటాన్స్‌టీమ్ ఆరువికెట్ల నష్టానికి 135 పరుగులుచేసింది. కెప్టెన్ హార్ధిక్‌తోపాటు వికెట్‌కీపర్ వృద్ధిమాన్‌సాహా 47 పరుగులుచేసి చెప్పుకోదగిన స్కోర్లుచేసారు. లక్నో సూపర్‌జెయింట్స్ బౌలర్లలో స్టొయినిస్, కృనాల్ రెండేసి వికెట్లు తీస్తే మిశ్రా, నవీన్ ఉల్ హక్ చెరొ వికెట్‌తీసారు.



# వన్డేలపైనే ఫోకస్‌పెంచాలి


## మాస్టర్‌బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్

**ముంబయి:** వన్డే క్రికెట్‌లో బ్యాటర్ల పెత్తనమే నడుస్తోందని, బ్యాట్, బంతికిమధ్య సమతూకంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతో ఉందని క్రికెట్ దిగ్గజం సచిన్‌టెండూల్కర్ పేర్కొన్నాడు. సోమవారం నాటికి 50వ సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంగా మాస్టర్ బ్లాస్టర్ విలేకరులతో మాట్లాడారు. టి20 మ్యాచ్ వేగంగా ముగుస్తోందని,మూడురకాల ఫార్మాట్లు భిన్నమైనవేనని కానీ ఇపుడు వన్డేలపై దృష్టిసారించాలని అన్నాడు. ఇందులో బ్యాట్ బంతికి మధ్య సమతూకం లేదని, ప్రస్తుత నిబంధనలు బ్యాటర్లకే మేలు చేసేలా ఉన్నాయని, రెండు కొత్త బంతులవల్ల రివర్స్ స్వింగ్ అనేదే లేకుండాపోయిందని బంతిరంగు మారడం, మృదువుగా మారడం లాంటిదీ లేదని, గతంలో బంతి రంగుమారడం వల్ల బౌలర్లకు లాభించేదని, మరోవైపు వలయం లోపల ఐదుగురు ఫీల్డర్లను మొహరించడంవల్ల స్పిన్నర్లు లైన్‌మార్చలేకపోతున్నారని ఓ ఆఫ్‌స్పిన్నర్ మిడిల్ స్టంప్‌లైన్‌లోనే బంతి వేయాల్సి వస్తోందన్నాడు. బౌలర్లు రక్షణాత్మకంగా మారిపోతున్నారని, కొన్ని సర్దుబాట్లు జరగాల్సి ఉందని సచిన్ అనానడు.

ఓ వన్డే మ్యాచ్‌ను 25 ఓవర్ల చొప్పున నాలుగు ఇన్నింగ్స్‌గా విభజించాలనే సూచనను ఆతడు మరోసారి ప్రస్తావించాడు. వన్డేను నాలుగు ఇన్నింగ్స్‌గా విభించాలని గతంలో పరిష్కారంసూచించానని, 50 ఓవర్ల ఈమ్యాచ్‌లో మొదట ఓ జట్టు 25 ఓవర్లు బ్యాటింగ్ చేయాలని, అనంతరం మరోజట్టు 25 ఓవర్లు బ్యాటింగ్ చేయాలని, ఆ తర్వాత ఎక్కడయితే మొదటిజట్టు బ్యాటింగ్ ఆగిందో అక్కడినుంచి తర్వాత 25 ఓవర్లను ఆటను కొనసాగించాలన్నాడు. చివరిగా రెండోజట్టు మళ్లీ బ్యాటింగ్‌చేయాలని ఇలా అయితే టాస్‌కు పెద్దగా ప్రాధాన్యం ఉండదని, మంచు ప్రభావం కూడా పెద్దగా ఉండదని సచిన్ చెప్పాడు. టెస్టు క్రికెట్‌పై అభిమానులకు మరింతగా ఉత్కంఠ పెంచాలంటే అన్నిరకాల పిచ్‌లపై మ్యాచ్‌లు ఆడాలని సచిన్‌సూచనలుచేసాడు.

# ఆర్సీబీని కలవరపెడుతున్న గోగ్రీన్ జెర్సీ

## నేడు చిన్నస్వామి స్టేడియంలో రాజస్థాన్‌తో పోటీ



**బెంగళూరు:** ఐపిఎల్ సీజన్‌లో పడుతూ లేస్తూ ముందుకుపోతున్న రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు మరో రసవత్తరపోరుకుసిద్ధం అవుతోంది. రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివారం సొంతమైదానంలో మ్యాచ్‌కు సిద్ధం అవుతోంది. పంజాబ్‌కింగ్స్‌పై అద్భుత విజయం అందుకున్న ఆర్సీబీ అదేజోరులో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించాలనుకుంటోంది. గోగ్రీన్ కార్యక్రమంలో భాగంగా ఆర్సీబీ ఈమ్యాచ్‌లోగ్రీన్ జెర్సీలతో బరిలోకి దిగుతోంది. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం, చెట్లపెంపకంపై అవగాహన కల్పించేందుకు ఆర్సీబీ గడచిన దశాబ్దాకాలంగా కృషిచేస్తోంది. 2011 సీజన్‌నుంచి ప్రతి ఏడాది ఒకమ్యాచ్‌ను గ్రోగ్రీన్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ జెర్సీలతో ఆడుతుంది. టాస్‌సందర్భంగా ప్రత్యర్థి జట్టుకు ఒక మొక్కను బహుమతిగా ఇస్తుంది. మూడు సీజన్ల తర్వాత ఆర్సీబీ సొంత మైదానంలో గ్రీన్‌జెర్సీతో దిగుతోంది. 100శాతం రీసైక్లింగ్ చేసిన జెర్సీలనే ఆర్సీబీ ఈమ్యాచ్‌లో ధరిస్తోంది. ఈ గ్రీన్‌జెర్సీలతో ఆడిన మ్యాచ్‌ల్లో ఆర్సీబికి మంచి రికార్డులేదు. ఇప్పటివరకూ 12 మ్యాచ్‌లు ఆడిన ఆర్సీబీ కేవలం మూడు మ్యాచ్‌ల్లోనే గెలిచింది. 2015లో ఢిల్లీకేపిటల్స్‌తో జరిగిన ఒకమ్యాచ్ వర్షంతో రద్దయింది. 2011లో కొచ్చి టస్కర్స్‌తోజరిగిన తొలిగ్రీన్‌జెర్సీ మ్యాచ్‌లో ఆర్సీబి తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచింది. 2012లో ముంబయి ఇండియన్స్‌తో ఐదువికెట్ల తేడాతో ఓడింది. 2013లో పంజాబ్‌తోను, 2014లో చెన్నైతోను ఓటమి పాలయింది. 2016 సీజన్‌లో గుజరాత్ లయన్స్‌పై 144పరుగులతేడాతో గెలిచింది. 2017లో కెకెఆర్‌చేతిలోఓడిన ఆర్సీబీ 2018లో రాజస్థాన్, 2019లో ఢిల్లీకేపిటల్స్, 2020లో సిఎస్కే, 2021లో కెకెఆర్‌చేతిలో ఓటమి పాలయింది. గత ఏడాది సన్‌రైజర్స్‌తో జెరిగిన మ్యాచ్‌లో 67 పరుగుల తేడాతో గెలిచింది. రాజస్థాన్‌రాయల్స్‌తో ఆదివారం జరిగే మ్యాచ్‌లో గెలుస్తుందా లేక ఓటమి పాలవుతుందా అని ఫ్యాన్స్ కంగారుపడుతున్నారు.

# అరుదైన రికార్డు రాహుల్ సొంతం



**లక్నో:** ఐపిఎల్ 2023లో గుజరాత్ టైటాన్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో 14 పరుగుల వ్యక్తిగతస్కోర్‌వద్ద లక్నో సూపర్‌జెయింట్స్ కెఎల్‌రాహుల్ ఒక అరుదైన క్లబ్‌లోచేరాడు. రాహుల్ తన టీ20 కెరీర్‌లో ఏడువేల పరుగుల మార్కును అందుకున్నాడు. తన 210 మ్యాచ్‌ల కెరీర్‌లో రాహుల్ 42.42 సగటున ఆరుసెంచరీలు, 66 అర్ధసెంచరీలసాయంతో ఈమార్కు సాధించాడు. ప్రపంచ క్రికెట్‌చరిత్రలో రాహుల్‌కు ముందు 40 మంది మాత్రమే టి20ల్లో ఏడువేల పరుగుల మైలురాయి అధిగమిం చారు. వీరిలో పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ 44.14 సగటుతో ఒక్కడే రాహుల్‌కంటే మెరుగైన సగటుతో ఉన్నాడు. ప్రస్తుతం లక్నో సూపర్‌జెయింట్స్‌తో జరుగు తున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్ జట్టు నిర్ణీత ఓవర్లలో ఆరువికెట్లుకోల్పోయి 135 పరుగుల నామమాత్రపు స్కోరుచేసింది. ఈమ్యాచ్ లోనే రాహుల్ అరుదైన రికార్డును సొంతంచేసుకున్నాడు. అలాగే ఐపిఎల్ 16వ సీజన్‌లో లక్నో కెప్టెన్ అరుదైన ఫీట్‌నుకూడా సాధించాడు. ఓపెనర్‌గా 50 ప్లస్‌స్కోరును ఎక్కువసార్లు నమోదుచేసిన మూడో ఆటగాడిగా రాహుల్ నిలిచాడు. రాహుల్ ఓపెనరుగా 34 సార్లు 50కిపైగా స్కోరు నమోదుచేసాడు. ఈ క్రమంలో గౌతమ్ గంభీర్ 34 సార్లు నమోదుచేస్తే ఆయన ప్లేస్‌ను బ్రేక్‌చేసి మూడోస్థానంలోకి వచ్చాడు. కాగా గంభీర్ ఇపుడు ఎల్ఎస్‌జికి మెంటార్‌గా ఉన్నాడు. మొదటిస్థానంలో ఢిల్లీక్యాపిటల్స్ డేవిడ్ వార్నర్ 57 సార్లు ఫిఫ్టీప్లస్‌స్కోరుచేసాడు. వార్నర్ తర్వాత 48సార్లు 50కిపైగా స్కోర్లుసాధించి రెండోస్థానంలో శిఖర్‌ధావన్ నిలిచాడు.

# రిటైర్మెంట్ దిశగా ధోనీ సంకేతాలు



**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహీంద్రసింగ్ దోనీకి ఆటగాడిగా ఇదే చివరి ఐపిఎల్‌సీజన్ కావచ్చని చాలామంది ఫ్యాన్స్, క్రికెట్ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఈసీజన్ ముగిసిన తర్వాత ధోనీకి బిసిసిఐ పెద్ద బాద్యతలు అప్పగించే ఛాన్స్ ఉందనికూడా ప్రచారంఉంది. ఈనేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై సిఎస్కే గెలిచిన తర్వాత ధోనీ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. కెరీర్ చివరిదశలో తానుఉన్నానని అన్నాడు. ఆటను ఆస్వాదిస్తున్నానన్నాడు. ఈ సీజనే తనకు చివరిది అనేదిశగా ధోనీ సంకేతాలిచ్చాడు. ఈమధ్యనే రిటైర్మెంట్‌పై ధోనీ స్పందిస్తూ నిర్ణయం తీసుకోడానికి చాలా సమయం ఉందని, సిఎస్కే ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాల్సి ఉందన్నాడు. నేను ఏదైనా చెబితే కోచ్‌ఒత్తిడికి లోనవుతాడని మహీ చెప్పాడు. సన్‌రైజర్స్‌తో మ్యాచ్ అనంతరం వ్యాఖ్యాత హర్షాభోగ్లేతోమాట్లాడిన ధోనీ తన వయసు గురించి ఆసక్తికరంగా మాట్లాడాడు. తనకు వయసు మీదపడిందన్నాడు. సన్‌రైజర్స్ కెప్టెన్ ఐడెన్‌మార్క్రమ్ క్యాచ్ అందుకున్నందుకుగాను తనకు బెస్ట్ క్యాచ్ అవార్డు ఇవ్వకపోవడంపై మహీ నిరాశచెందాడు.

# వాణిజ్య రంగంలో భారత్ భేష్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ప్రపంచ దేశాల్లో భారత్ సత్సంబంధాలు పెరుగుతున్న వేళ వ్యాపార లావాదేవీలు కూడా భారీగానే జరుగుతున్నాయి. ఈ కారణాంగానే ప్రపంచ బ్యాంకు లాజిస్టిక్ పెర్ఫామెన్స్ ఇండెక్స్ 2023 జాబితాలో భారత్ తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంది. 139 దేశాల ఈ సూచికలో 2018లో 48వ ర్యాంకులో ఉన్న భారత్, ఆరు స్థానాలు ఎగబాకి తాజా సూచికలో 38వ ర్యాంకుని సొంతం చేసుకుంది. సాఫ్ట్ అండ్ హార్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు టెక్నాలజీలోనూ గణనీయమైన పెట్టుబడులు పెట్టడం వల్ల భారత్ ర్యాంకులు మెరుగుపడేందుకు దారితీసింది. అంతర్జాతీయ షిప్‌మెంట్ 2013లో కూడా భారత్ ర్యాంకింగ్ గణనీయంగా మెరుగుపడింది. 2018లో 44వ స్థానంలోని భారత్, ఇప్పుడు 22కి చేరుకుంది. అలాగే లాజిస్టిక్స్ సామర్థ్యం, సమానత్వంలో కూడా 4 స్థానాలు ఎగబాకి 48వ ర్యాంక్‌కు చేరింది. ఇంకా టైమ్‌లైన్ల ర్యాంకింగ్స్ పరంగా కూడా భారత్ 17 స్థానాలు ఎగబాకి గణనీయమైన మెరుగుదలని సాధించింది. అదనంగా ట్రాకింగ్ అండ్ ట్రేసింగ్‌లో కూడా 3 స్థానాలను మెరుగుపరుచుకుని 38వ స్థానంలో నిలిచింది. దేశంలో ఒక దాని



తర్వాత మరొకదాని డిజిటలైజేషన్, ముఖ్యంగా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో 70శాతం కంటే వేగంగా పోర్టులు అందుబాటులోకి వస్తుంటాయి. అలాగే భారత్‌లో గ్రీన్ లాజిస్టిక్స్ కోసం డిమాండ్ పెరుగుతోంది. వీటితో పాటు 75 శాతం షిప్పర్లు వెతుకుతున్న పర్యావరణ అనుకూలమైన పరిస్థితులు ఇండియాలో ఉన్నాయని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది.

# కొత్త వ్యాపారంలోకి రిలయన్స్!

**ముంబై, ఏప్రిల్ 22:** కొన్ని నెలలుగా ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ అనేక కొత్త వ్యాపారాల్లోకి వేగంగా విస్తరిస్తోంది. గతంలో ఎన్నడూ చూడని వేగంతో కొత్త వ్యాపారాలను కొనుగోలు చేస్తోంది. అయితే ఇప్పుడు అంబానీ తీసుకున్న నిర్ణయం టాటాలకు పెద్ద పోటీగా నిలవనుంది. బిలియనీర్ అంబానీ దేశంలో టాటాలు నిర్వహిస్తున్న స్టార్‌బక్స్‌తో పోటీ పడటానికి సిద్ధమవుతోంది. వివరాల్లోకి వెళితే బ్రిటిష్ శాండ్‌విచ్ అండ్ కాఫీ చైన్ 'ప్రెట్ ఎ మాంగర్' తాజాగా భారత మార్కెట్లోకి అడుగు పెట్టింది. టీ ఎక్కువగా తాగే దేశంలో కాఫీ వ్యాపారానికి చెందిన మొదటి స్టోర్‌ను ముంబైలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లోని మేకర్ మ్యాక్సిటీలో ప్రారంభించింది. అయితే రిలయన్స్ రిటైల్ అనుబంధ సంస్థ రిలయన్స్ బ్రాండ్స్ లిమిటెడ్ ఫ్రాంఛైజీ భాగస్వామ్యం కోసం గత యేడాది బ్రిటిష్ యజమానితో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా తొలి యేడాది దేశంలో 10 'ప్రెట్ ఎ మ్యాంగర్' స్టోర్‌లను ప్రారంభించనున్నారు. తాజా ముడిపదార్థాలు, ప్రత్యేక రుచులను అందించాలని నిర్ణయించినట్లు రిలయన్స్ ప్రతినిధి వెల్లడించారు. ఈ బ్రాండ్ భారతదేశంలోని విమానాశ్రయాలపై దృష్టిపెడుతుందని గత యేడాది చెప్పారు. ఒప్పందం ప్రకారం రానున్న ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా 100 ప్రెట్ ఎ మ్యాంగర్ స్టోర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అయితే పోటీదారుగా ఉన్న టాటా స్టార్‌బక్స్ 30 నగరాల్లో 275 స్టోర్‌లను కలిగి ఉంది. 50శాతం వాటాతో అమెరికన్ కాఫీ చైన్ స్టార్‌బక్స్‌ను దేశంలో టాటాలు నడుపుతున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో టాటాలు కొత్తగా రికార్డుస్థాయిలో 50 స్టోర్లను ప్రారంభించారు. రిలయన్స్ తాజా నిర్ణయం దీర్ఘకాలంలో టాటాలకు పెద్ద పోటీని ఇవ్వనుంది.



# వాణిజ్యం

## 45% క్షీణించిన ఎస్ బ్యాంకు లాభం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ప్రైవేట్ రంగ ఎస్ బ్యాంకు శనివారం తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. 2023 జనవరి-మార్చి త్రైమాసికంలో నికరలాభం యేడాది ప్రాతిపదికన దాదాపు 45శాతం తగ్గిందని ఎస్ బ్యాంకు తెలిపింది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో లాభం రూ.367.46 కోట్ల నుంచి రూ.202.43 కోట్లకు పడిపోయింది. ఇది యేడాది ప్రాతిపదికన 45శాతం క్షీణతను సూచిస్తుంది. ప్రస్తుత కాలంలో మొండి బకాయిలకు కేటాయింపులు పెరగడంతో లాభం తగ్గినట్లు బ్యాంకు పేర్కొంది. అయితే త్రైమాసికానికి నికర లాభం డిసెంబర్ 31, 2022తో ముగిసే మూడు నెలల కాలానికి రూ.51.52 కోట్లతో 293 శాతం పెరిగింది. నికర వడ్డీ ఆదాయం కూడా రూ.2,105 కోట్లకు పెరిగింది. ఇది క్రితం యేడాదితో పోలిస్తే 15.7 శాతం ఎక్కువ. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బ్యాంకు మొత్తంఆస్తులు రూ.3,54,786.13 కోట్లుగా ఉన్నాయి. ఇది 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.3,18,220.23 కోట్ల నుంచి దాదాపు 11.49 శాతం పెరిగింది. బ్యాంకు ఆపరేటింగ్ కార్యకలాపాల ద్వారా నికర నగదు రూ.25,626.01 కోట్లుగా ఉంది. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 8.47 శాతం ఎక్కువ. ఈ మార్చి త్రైమాసికంలో వడ్డీయేతర ఆదాయం 1,082 కోట్ల రూపాయలుగా ఉంది.

# బ్లూ టిక్ చందా నేను కడతా: మస్క్

**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** బ్లూ టిక్ కావాలంటే చందా కట్టాలనే విధానాన్ని ట్విట్టర్ అమల్లో పెట్టడంతో మన దేశంలో ఎంతో మంది సెలబ్రిటీలు బ్లూ టిక్ కోల్పోయారు. వీరంతా బ్లూ టిక్ కోసం ట్విట్టర్ నిర్దేశించిన మేర చందా చెల్లించలేదు. మన దేశంలోనే అని కాదు, ప్రపంచవ్యాప్తంగా పెద్ద సంఖ్యలోనే యూజర్లు ట్విట్టర్ బ్లూ టిక్ చందాపై స్పందించలేదు. బిల్‌గేట్స్ కూడా బ్లూ టిక్ కోల్పోయారు. మన దేశంలో అయితే షారూక్ ఖాన్, విరాట్ కోహ్లీ ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద జాబితాయే ఉంది. అయితే కొందరు వ్యక్తులకు మాత్రం బ్లూ టిక్‌ను ట్విట్టర్ తొలగించలేదు. సరి కదా వారి తరపున చందాని ట్విట్టర్ యజమాని అయిన ఎలాన్‌మస్క్ స్వయంగా చెల్లిస్తానని ప్రకటించారు. అమెరికా రచయితలు అయిన స్టీఫెన్ కింగ్, లెబ్రాన్ జేమ్స్ ఈ జాబితాలో ఉన్నారు. తాను ట్విట్టర్ బ్లూ టిక్ చందా కట్టబోనని జేమ్స్ లోగడే ప్రకటించారు. దీంతో కొందరు ప్రముఖులు ట్విట్టర్‌లోనే ఉండాలని కోరుకుంటున్న మస్క్ తాను వారి తరపున చందా చెల్లించాలని నిర్ణయించారు. నా ట్విట్టర్ అకౌంట్ బ్లూ టిక్‌కు సబ్‌స్క్రైబ్ అయినట్లు సూచిస్తోంది. కానీ నేను ఎలాంటి చందా చెల్లించలేదు. నేను ఫోన్ నంబర్ ఇచ్చినట్లు ట్విట్టర్ అకౌంట్ చెబుతోంది. కానీ నేను ఇవ్వలేదు అంటూ స్టీఫెన్ కింగ్ పోస్ట్ చేశారు. దానికి మీకు ఆహ్వానం, నమస్తే అని మస్క్ రిప్లయ్ ఇచ్చారు.





# సుందర్ పిచాయ్‌కి రూ.1850 కోట్ల పారితోషికం

**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ 2022 సంవత్సరానికి గానూ 226 మిలియన్ డాలర్లు అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.1850 కోట్లకు పైమాటే పారితోషికం అందుకున్నారు. ఈ మేరకు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. కంపెనీలో సగటు ఉద్యోగి వేతనంతో పోలిస్తే ఇది 800 రెట్లు ఎక్కువగా ఉండడం విశేషం. ఇక గత మూడేళ్లుగా పిచాయ్ స్థిరంగా 2 మిలియన్ డాలర్ల వార్షిక వేతనం అందుకుంటున్నట్లు కంపెనీ తెలిసింది. అయితే ఆర్థిక మాంద్యం భయాలతో గూగుల్‌లో పెద్ద సంఖ్యలో లేఆఫ్‌లు చేపడుతున్న వేళ, పిచాయ్ ఈ స్థాయిలో పారితోషికం అందుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఖర్చు నియంత్రణలో భాగంగా 12వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ఆల్ఫాబెట్ ఈ యేడాది జనవరిలో ప్రకటించిన విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగా సంస్థలో ఉన్న మొత్తం ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ఆల్ఫాబెట్ ఈ యేడాది జనవరిలో ప్రకటించిన విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగా సంస్థలో ఉన్న మొత్తం ఉద్యోగుల్లో ఇది 6 శాతం కావడం విశేషం. దీంతో ఉద్యోగులు నిరసన బాటపట్టారు. ఈ నెల ఆరంభంలో లండన్ కార్యాలయం నుంచి గూగుల్ ఉద్యోగులు వాకౌట్ చేశారు.



# దేశంలోనే మొట్టమొదటి లిథియం ఇయాన్ ప్లాంట్ ప్రారంభం..

**బెంగళూరు, ఏప్రిల్ 22:** లాగ్ 9 మెటీరియల్స్, బెంగళూరుకు చెందిన నానోటెక్నాలజీ కంపెనీ జక్కూర్‌లో వారి మొట్టమొదటి స్వదేశీ లిథియం-ఇయాన్ బ్యాటరీ సెల్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ సదుపాయం ఎలక్ట్రిక్ వాహనాల కోసం అలాగే యుపిఎస్, బ్యాకప్ పవర్ సిస్టమ్స్ వంటి స్టాటిక్ అప్లికేషన్‌ల కోసం సెల్‌లను ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ వారి సెల్‌లు మెరుగైన శక్తి సాంద్రతలు, తగ్గిన సామర్థ్య నష్టాలు, తక్కువ ప్రాసెసింగ్ సమయాలను కలిగి ఉంటాయని పేర్కొంది. సెల్‌లు ఇతర పోల్చదగిన కణాల కంటే 52శాతం చిన్నవిగా ఉంటాయని, ప్యాకేజింగ్ సామర్థ్యాలను కూడా మెరుగుపరుస్తాయని వివరించింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో లాగ్ 9 వారి సెల్ పోర్ట్‌ఫోలియోలో రెండు రకాల సెల్‌లను వివిధ కెమిస్ట్రీలతో కలిగి ఉంది. ఎల్‌టిఓ (లిథియం టైటానెట్ ఆక్సైడ్), ఎల్ఎఫ్‌పి (లిథియం ఫెర్రో ఫాస్ఫేట్) ప్రదర్శించారు.

# క్యాంపస్ నిర్మాణం నిలిపివేసిన గూగుల్

**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** ఆదాయాలు తగ్గుతున్న తరుణంలో ఖర్చుల కట్టడికి గూగుల్ విశ్వప్రయత్నాలే చేస్తోంది. గూగుల్ తాజాగా శాన్ హోసే నగరంలో తలపెట్టిన ఓ భారీ క్యాంపస్ నిర్మాణాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. ఈ కాంట్రాక్ట్ చేజిక్కించుకున్న సంస్థకు గూగుల్ నుంచి ఎటువంటి సమాచారం అందకపోవడంతో నిర్మాణం ప్రస్తుతానికి అటకెక్కినట్లే అని ఈ వ్యవహారంతో గూగుల్ భారీ క్యాంపస్ నిర్మాణం నిలిపివేత సంబంధం ఉన్న వర్గాలు వ్యాఖ్యానించాయి. డౌన్ టౌన్ వెస్ట్ పేరిట గూగుల్ భారీ క్యాంపస్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం 82 ఎకరాల్లో నేలను చదును చేసి నిర్మాణానికి తగిన ఏర్పాట్లు చేసింది. ఈయేడాది చివర్లో పనులు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ భవంతి నిర్మాణపనులను చేజిక్కించుకున్న నిర్మాణసంస్థకు తదుపరి చర్యలపై గూగుల్ నుంచి ఇప్పటివరకూ ఎటువంటి సమాచారం అందలేదు. కాగా గతేడాది చివరి త్రైమాసికంలో గూగుల్ ఆదాయం, రాబడులు సంస్థ అంచనాల కంటే తక్కువగానే నమోదయ్యాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితులతో గూగుల్‌కు ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయంలో కోత పడింది. ఈ క్రమంలోనే ఖర్చులు తగ్గించుకునేందుకు గూగుల్ నానా యాతనా పడుతోంది. ఉద్యోగులను తొలగించడంతో పాటూ మిగిలిన వారికిఆఫీసుల్లో ఇచ్చే అనేక సౌకర్యాలకు కత్తెరవేసింది. ఈ యేడాది నియామకాల్లోనూ ఆచితూచి వ్యవహరిస్తామని కూడా ప్రకటించింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.